జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 18 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 194 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:21 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృధా ప్రయాణములు చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## పంట వ్యర్థాలను తగులబెడుతూ పర్యావరణ విధ్వంసమా

కొందరినైనా జైలుకు తరలిస్తే బుద్ధి వచ్చేలా లేదు

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి): పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై తాజాగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

మిగతా1 2లో..

## ఓటర్ల జాబితా ప్రక్షాళనను స్వాగతిస్తున్నాం

చొరబాటుదారులను కాపాడే యత్నంలో రాహుల్

మండిపడ్డ కేంద్రహోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి): ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం 'ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు భాజపా మద్దతిస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని

మిగతా 2లో..

# నగరంలో మరోమారు భారీ వర్షం

- వర్షానికి రహదారులు జలమయం
- పలు చోట్ల నీళ్లు నిలిచి ట్రాఫిక్‌కు కష్టం
- మియాపూర్‌లో 9.7 సెం.మీ. వర్షపాతం
- బంగాళాఖాతంలో అల్పపీడనమే కారణం
- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరిక

హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురుస్తోంది. పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, టోలీచౌకీ, గచ్చిబౌలిలో వర్షం దంచికొడుతోంది. మియాపూర్, మల్లాపూర్, సరూర్‌నగర్, కార్వాన్, చాంద్రాయణగుట్ట, కూకట్‌పల్లి, మియాపూర్, శేరిలింగంపల్లిలో కూడా వర్షం పడుతోంది. దీంతో రోడ్లపై భారీగా వర్షపునీరు నిలవడంతో ట్రాఫిక్‌కి తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రధాన కూడళ్లలో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ఆఫీసుల నుంచి ఇంటికి వెళ్లే సమయం కావడంతో రోడ్లన్నీ వాహనాలతో నిండిపోయాయి.



హైదరాబాద్,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, సనత్‌నగర్, కృష్ణానగర్, మియాపూర్, చందనాగర్, మాదాపూర్, రాయదుర్గం, కేపీహెచ్‌బీ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. యూసుఫ్‌గూడా కృష్ణానగర్ బి బ్లాక్‌లో వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో వాహనదారులు, వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మాదాపూర్‌లో భారీ వర్షంతో ట్రాఫిక్ జామ్ అయింది. అమీర్‌పేట, బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. ఉద్యోగులు ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే సమయంలో ఒక్కసారిగా వర్షం దంచికొట్టడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగరంలోని జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట్, పంజాగుట్ట, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో

మిగతా 12లో..

# ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం



## దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం

నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్

భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

తెలంగాణ విమోచన దినోత్సవంలో రాజ్‌నాథ్ సింగ్

హైదరాబాద్,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి): నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలు గన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం.

మిగతా 2లో..

# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

"గంజాయి, డ్రగ్స్ అరికట్టడంలో తెలంగాణ పోలీసులు సత్తా చాటారు, మన పోలీసులు ప్రథమ స్థానం సాధించారు. పిల్లలు డ్రగ్స్‌కు బానిసలు కాకుండా అందరూ చొరవ చూపించాలి. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి ఆనవాళ్లే ఉండకూడదు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. భావితరాలకు విజన్ డాక్యుమెంట్ ఇవ్వాలనేదే మా ప్రయత్నం. విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబరు 9న రాష్ట్ర ప్రజలకు అందిస్తాం. ఈ విజన్ డాక్యుమెంట్ రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చబోతోంది. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. గొప్ప నగరం నిర్మించుకునే అవకాశం మనకు దక్కింది. ఫ్యూచర్ సిటీతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజనల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. బుల్లెట్ రైలు కావాలని ప్రధాని మోదీని అడిగాం" - రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

దాని స్ఫూర్తి ఆధారంగానే తెలంగాణ పోరాటం

సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది

బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా పాలన

విద్యారంగంలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నాం

- విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యానికి పెద్దపీట వేస్తున్నాం
- సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్న రైతు సంక్షేమ పథకాలు
- డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు
- పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహణ.. ఫలితాల వెల్లడి
- సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం
- కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి
- అమరుల స్థూపం వద్ద సీఎం ఘనంగా నివాళి



హైదరాబాద్,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి): ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కన పెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు–

మిగతా 2లో..

## విద్యావిధానంలో సమూల మార్పులు

అధికారులకు సీఎం రేవంత్ సూచన

హైదరాబాద్,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి): విద్యావిధానంలో సమూల మార్పులు, ప్రక్షాళనకు నిర్ణయం తీసుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యా విధానంలో మార్పులతో పాటు పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. అంతేగాకుండా తెలంగాణ విద్యావిధానం దేశానికి రోల్ మోడల్ కావాలని అన్నారు. తెలంగాణ నూతన విద్యా విధానంపై

# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

పాక్ అణు బెదిరింపులకు లొంగేదిలేదు

ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తాచాటాం

మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ



భోపాల్,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి): నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు

మిగతా 2లో..

## ఈవీఎంలపై ఇక అభ్యర్థుల ఫోటోలు

వెల్లడించిన కేంద్ర ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి): ఈవీఎం మిషిన్ పై గుర్తులే కాకుండా అభ్యరథుల ఫోటోలు కూడా ఉండేలా చర్యలు చేపడతామని ఇసి తెలిపింది. ఓటర్లు కన్ఫ్యూజ్ అవుతూ కొన్ని సార్లు ఒకరికి వేయాల్సిన ఓటు– మరొక అభ్యర్థికి వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇకనుంచి ఆ కన్ఫ్యూజన్ కు తావు లేకుండా మరింత క్లారిటీగా

మిగతా 12లో..

## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

తెలంగాణ రాజ్యసాధన పార్టీగా నామకరణం

హైదరాబాద్, సెప్టెంబర్17(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కొత్త రాజకీయ

మిగతా 12లో..

# గ్రూప్ 1పై టీజీపీఎస్సీ పిటీషన్!

## హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించిన టీజీపీఎస్సీ

హైదరాబాద్,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రూప్ 1 నియామక ప్రక్రియ రోజుకో మలుపు తిరుగుతుంది. గ్రూప్ 1 అంశంపై హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌ను టీజీపీఎస్సీ ఆశ్రయించింది. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించి మార్చి 10న విడుదల చేసిన ఫలితాలను, మార్చి 30న ప్రకటించిన జనరల్ ర్యాంకులను హైకోర్టు సింగిల్ బెంచ్ రద్దు చేస్తూ సెప్టెంబర్ 9న సంచలన తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. తీర్పు సందర్భంగా టీజీపీఎస్సీకి కోర్టు 2 ఆప్షన్లను ఇచ్చింది. మెయిన్స్ జవాబు పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలి. ఆ ఫలితాల ఆధారంగా 563 పోస్టులను భర్తీ చేయాల్సి ఉంటుంది. లేదంటే

మిగతా 12లో..





# 1000 డ్రైవర్, 743 శ్రామిక్ పోస్టులు ..

## ఆర్టీసీలో డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి): ఆర్టీసీలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీసు నియామక మండలి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆర్టీసీలో 1000 డ్రైవర్, 743 శ్రామిక్ పోస్టులు భర్తీ చేయనున్నట్టు– నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అక్టోబరు 8 నుంచి 28 వరకు దరఖాస్తు గడువు తేదీగా నిర్ణయించారు. డ్రైవర్ పోస్టులకు 22 నుంచి 35ఏళ్లు, శ్రామిక్ పోస్టులకు 18నుంచి 30ఏళ్ల వయసు వారు అర్హులని తెలిపింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరి వారికి 5 ఏళ్లు, ఎక్స్ సర్వీస్ మెన్ అయితే 3ఏళ్లు వయో పరిమితి సడలింపు ఉంటు–ందని బోర్డు తెలిపింది. స్కిల్ –టె–స్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు– పేర్కొంది.

# సంపాదకీయం

## గవర్నర్ వ్యవస్థ రద్దు చేయడం మేలు !

ఇటీవల సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో గవర్నర్ల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. వారు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని పలు రాష్ట్రాల సిఎంలు కూడా అభ్యంతరాలు తెలిపారు. అలాంటి ఉదాహరణలు మన కళ్లముందు అనేకం ఉన్నాయి. ఇవన్నీకూడా కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువగా జరిగాయి. కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వం రద్దుతో మొదలైన రగడ వివిధ రూపాల్లో సాగుతోంది. మొన్నటికి మొన్న తమిళనాడు గవర్నర్ రవి వ్యవహారంతో పరాకాష్టకు చేరి సుప్రీం మందలించే వరకు వెళ్లింది. ఈ క్రమంలో దేశానికి భారంగా మారిన ఈ వ్యవస్థనురద్దు చేసుకోవడం మంచిదే. మారుతున్న కాలం, అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగ సవరణలు చేసుకుంటున్న మనం ఇప్పుడు గవర్నర్ వ్యవస్థను రద్దు చేసుకోవడం ఉత్తమం. దీంతో ఖాజానాలపై భారం కూడా తగ్గుతుంది. అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా రాజకీయాలు చేస్తున్న తీరు వ్యవస్థను నిర్వీర్య పరిచేలా ఉన్నాయి. బెంగాల్లో తీవ్ర వివాదానికి గురైన ధన్‌కడ్ ఉపరాష్ట్రపతి అయ్యారు. ఇప్పుడాయన రాజీనామా కూడా చేశారు. గతంలో తెలంగాణ గవర్నర్ తమిళ సై కూడా రాజకీయాలతో కాలక్షేపం చేస్తున్నారు. కేరళ గవర్నర్‌గా అరీఫ్ మహ్మద్ పరిస్థితి కూడా ఇంచుమించుగా ఇలాగే ఉండేది. కేరళలో నంబూద్రిపాద్ సిఎంగా ఉన్న సమయం నుంచి అనేక రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవస్థను కాంగ్రెస్ భ్రష్టుపట్టించింది. యూపిలో గతంలో జగదాంబికాపాల్‌ను సీట్లో కూర్చుండబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే. ఉమ్మడి ఎపిలో గవర్నర్ రామ్‌లాల్ ఆనాటి సిఎం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి ఛీత్కారానికి గురయ్యారు. ఉమ్మడి ఎపిలో నాదెండ్ల భాస్కర్ రావును సిఎం చేయడం కోసం గవర్నర్ రామ్‌లాల్ ఎలా వ్యవహరించారో చెప్పాలి.అన్యాయంగా ఎన్టీఆర్‌ను పదవీచ్యు తుడిని చేస్తే వందిమాగధుల్లా కమ్యూనిస్టులు వ్యవహరించారు. బాబును భుజాని కెత్తుకున్నారు. ఆనాటి గవర్నర్ కృష్ణకాంత్ తీరును ఎందుకు తప్పుపట్టలేక పోయారో చెప్పలేదు. కనీసం పశ్చాత్తాపం కూడా ప్రకటించలేదు. ఎందుకు ఎన్టీఆర్‌ను ఆనాడు పదవీచ్యుతిడిని చేశారో చెప్పాలి. అలాగే ఎన్టీఆర్‌ను బర్తరఫ్ చేసి చంద్రబాబును ఎందుకు సిఎం చేశారో, అందుకు కమ్యూనిస్టులు ఎందుకు వత్తాసు పలికారో చెప్పాలి. ఆనాడు విలువలు మరచిపోయిన నేతలు విలువల గురించి మాట్లాడుతున్నారు. ప్రధానంగా బిజెపి కేంద్రంలో అధికారంలో ఉ ండడం, రాజకీయ నేపథ్యం కలిగిన వారు గవర్నర్లుగా ఉండడం వివాదాలకు కారణం అవుతోంది. అయితే ఇది కాంగ్రెస్ హయాంలోనే పురుడు పోసుకుంది. గవర్నర్ వ్యవస్థను భ్రష్టు పట్టించిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు దానిని బిజెపి కూడా కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా పలువురు నేతలు గవర్నర్ వ్యవస్థపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దానిని తొలగించాలన్న డిమాండ్ చేస్తున్నారు. సుప్రీం కోర్టు కూడా బిల్లుల ఆమోదంలో గవర్నర్ల పాత్రను తప్పుపట్టింది. వారు బిల్లులను తొక్కిపెట్టి ఇష్టానుసారంగా వ్యవహరించడం పై ఆగ్రహం వ్యక్తం చేసింది. నిజానికి దివంగత సిఎం ఎన్టీఆర్ ఆనాడే గవర్నర్ వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నేటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ క్రమంలో మోడీ రాజకీయ సంస్కరణలపైనా దృష్టి సారించాల్సి ఉంది. ప్రధానంగా గవర్నర్ వ్యవస్థపై దృష్టి సారించాలి. ఎందుకంటే ఇది దేశానికి ఆర్థిక భారంగా మారింది. ప్రజల సొమ్ముతో ఈ వ్యవస్థ వల్ల ఏటా వందల కోట్ల రూపాయలు వృథా అవుతు న్నాయి. జీతభత్యాలు, పర్యటనలు తదితర ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. దీనికితోడు రాజకీయాలకు రాజ్‌భవన్‌లు వేదికగా మారుతున్నాయి. అలాగే రాజకీయ పునరావాస కేంద్రాలకు కారణమవుతున్నాయి. పదవులు దక్కని వారంతగా గవర్నర్లుగా మారుతు న్నారు. అందువల్ల తక్షణం దీనిని రద్దు చేస్తే దేశానికి, ఆర్థిక రంగానికి మేలు చేసిన వారు అవుతారు. ఏ విధంగా గవర్నర్ వ్యస్థను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచారో చూశాం. గవర్నర్ల వ్యవస్థ అనవసరమని అనుకుంటున్న తరుణంలో వారంతా రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాల్సిన అవసరం ఉ ందని ఇటీవలి వరుస ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఇన్నాళ్లూ కాంగ్రెస్ పార్టీ గవర్నర్ల వ్యవస్థను అపహాస్యం చేసింది. ఇష్టారాజ్యంగా వాడుకుంది. రాజ్‌భవన్లను ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయాలుగా వాడుకుంది. అలాంటి కాంగ్రెస్ పార్టీ ఇవాళ విలువలు, రాజ్యాంగం గురించి మాట్లాడడం విడ్డూరం కాక మరోటి కాదు. వ్యవస్థలను నిర్వీర్యం చేసి, రాజ్యాంగాన్ని అపహస్యం చేసిన పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోయింది. అది చేసిన పాపాలకు దానిని ఎన్నిసార్లు పాతరేసినా పరిహారం తీరదు. మోడీ నేతృత్వం లోని బిజెపి కూడా కాంగ్రెస్ బాటలోనే నడవదన్న సంకేతాలు ఇచ్చినా, రాష్ట్రాల్లో పట్టుకోసం గవర్నర్లను వాడుకుంటోంది. అలాంటప్పుడు ఓ పక్కా వ్యవస్థను నిర్మించుకోవాల్సి ఉంది. రాజ్యాంగంలో మార్పులు చేసుకుని సక్రమంగా నడుచుకుని కోర్టుల ప్రమేయం లేకుండా సాగాలి. అధికార సాధనే తప్ప, ప్రజల బాగోగులు ఏమాత్రం పట్టని నేతలు, పార్టీలు అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం పరిహాసమయ్యే తీరుకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య సంధానకర్తలుగా నిలిచి సమాఖ్య వ్యవస్థ బలపడేలా చూడాల్సిన గవర్నర్ల వ్యవస్థను స్వార్థ ప్రయోజనాల కోసం పాలక పార్టీలు బలి చేసిన తీరును దేశ ప్రజానీకం అసహ్యించుకుంటోంది. గతంలో మణిపూర్, గోవా, మేఘాలయల్లోఅత్యధిక సీట్లను పొందిన పార్టీలను కాదని అడ్డదోవన బిజెపి అధికారాన్ని చేజిక్కించుకుంది. ఇప్పుడదే విధానం అమలు చేయాలని అంటున్న వారు గతంలో ఎలా నడిచారన్నది చూసుకోవడం లేదు. నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్ గతంలో అనుసరించిన విధానాలనే పాటిస్తున్నారు. ఎప్పటికి ఏది అవసరమో దానిని ఆచరిస్తున్నారు. కాంగ్రెస్ లాగానే తన అస్మదీయులను, తాబేదార్లను అనేక రాష్ట్రాలకు గవర్నర్లుగా నియమించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు గవర్నర్లుగా నియమితులై ఆ పార్టీకి అనుకూలంగా రాజకీయాలు నెరిపారు. అవన్నీ మరచిపోయి ఇప్పుడు విమర్శలు చేసే వారు గతాన్ని తవ్వితీయాలి. గతమంతా కరెక్టా కాదా అన్న వివేచన లేకుండా ఇప్పుడు జరిగిందే తప్పు అని అనడానికి లేదు. నిజానికి ఇదంతా వ్యవస్థీ కృతంగా ఉ న్న లోపం. దీనిపై చర్చించాలి. రాజ్యాంగంలో మార్పులు చేసుకోవాలి. మొత్తంగా ఆరోవేలుగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ఒక్కటే పరిష్కారం కాగలదు. అందుకు ఇదే తగిన సమయం. ప్రజలకు కూడా అక్కర్లేని గవర్నర్ వ్యవస్థ ఉన్నా ఒక్కటే..లేకున్నా ఒక్కటే అని గుర్తించాలి.

# ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం



మొదటిపేజీ తరువాయి..

పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే.



ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్ముకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు పల్లెలపై పడి దోచుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలపై పడి హత్యలు, అత్యాచారాలు చేశారన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో ముక్తి దివస్ చేసుకుంటే.. ఇక్కడెందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. పేర్లు మార్చి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు వేడుకలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మజ్లిస్‌కు భయపడి చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఆపరేషన్ పోలోతో సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌కు విముక్తి కల్పించారని వివరించారు. నిజాం నిరంకుశ పాలన తలచుకుంటే ప్రజల రక్తం మరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉర్దూను ప్రజలపై రుద్దేందుకు నిజాం ప్రయత్నించారన్నారు. బలవంతపు మతమార్పిడులు చేశారని.. మతం మారని వారికి ఎక్కువ పన్నులు వేసి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఓటు- బ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర పాలకులు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు-లో రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు.అంతకుముందు అసెంబ్లీ ముందున్న పటేల్ విగ్రహానికి కేంద్రమంత్రులు నివాళి అర్పించారు.

# పంట వ్యర్థాలను తగులబెడుతూ పర్యావరణ విధ్వంసమా

మొదటిపేజీ తరువాయి..

ఇందుకు పాల్పడుతున్న కొంతమందినైనా జైలుకు పంపితేనే మిగితా వారికి గట్టి సందేశం ఇచ్చినట్లవుతుందని వ్యాఖ్యానించింది. రైతులు మనకు అన్నం పెడుతున్నారని, అయితే దాని అర్థం పర్యావరణాన్ని పాడు చేస్తుంటే సైలెంట్‌గా చూస్తూ ఉ ండమని కాదని సీజేఐ బీఆర్ గవాయ్ అన్నారు. పంట వ్యర్థాలను తగులబెట్టకుండా రైతులకు సబ్సిడీలు, వివిధ పరికరాలు అందిస్తున్నట్లు కోర్టుకు అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ తెలిపారు. అయితే ఉపగ్రహాలు ఆయా ప్రాంతాల్లో వెళ్తున్నప్పుడు కాకుండా మిగిలిన సమయాల్లో పంట వ్యర్థాలను కాల్చుకోవచ్చని అధికారులు తమకు చెప్పినట్టు- రైతులు పదేపదే చెబుతున్నారని, దీనిపై ఎన్నిసార్లు ఉత్తర్వులు ఇచ్చినా ప్రయోజనం ఉండటం లేదని విన్నవించారు. దీంతో ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. కొందరినైనా జైలుకు పంపితేనే తక్కినవారికి సరైన సందేశం వెళ్తుందన్నారు. రైతులపై జరిమానా విధించే ఆలోచన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. పర్యావరణాన్ని పరరిక్షించాలనే నిజమైన ఉ ద్దేశమే ఉంటే మీరెందుకు ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని నిలదీశారు. వ్యర్థ పదార్థాలను తగులబెట్టేందుకు బయోఫ్యూయెల్స్ వాడుతున్నట్టు- కూడా వార్తలు వస్తున్నాయని సీజేఐ అన్నారు. రైతులు ప్రత్యేకమైన వారే, వాళ్ల వల్లే మనకు అన్నం దొరుకుతుంది. అలాగని పర్యావరణాన్ని పాడుచేస్తుంటే చూస్తూ ఊరుకోలేం కదా? అని ప్రశ్నించారు. కొన్ని రాష్ట్రాల్లోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల్లో ఖాళీలు ఉ ండటంపైనా సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. మూడు నెలల్లోగా అన్ని ఖాళీలను భర్తీ చేయాలని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ- మేనేజిమెంట్‌కు అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ప్రతి ఏడాది శీతాకాలంలో ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుంటోంది. పొల్యూషన్‌కు పంట వ్యర్థాలను తగులబెట్టడం ప్రధాన కారణంగా గుర్తించారు.

# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది



మొదటిపేజీ తరువాయి..

క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ పరిధిలో ఉ న్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం.. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం.. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది.. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి.. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం.. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం అని అన్నారు. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉ ద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం.. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు.. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం.. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం.. తప్పులుంటే దిద్దుకుంటు-న్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం అని సిఎం రేవంత్ వివరించారు. అలాగే అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ-పడాలన్న తపనతో పని చేస్తున్నాం.. ప్రతి పేదవాడి మొఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగ రాస్తున్నాం..



ఏడు దశాబ్దాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రథామిక ఎజెండా.. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉంటు-ంది.. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం.. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం.. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి.. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, తెలంగాణ రైజింగ్ 2047 రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

# ఓటర్ల జాబితా ప్రక్షాళనను స్వాగతిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో స్థానిక ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇటీవల 'ఓటర్ అధికార్ యాత్ర' నిర్వహించింది. వారి ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. దేశ ఓటర్లను విశ్వసించడం లేదు. హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు భాజపా మద్దతిస్తోందని అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అమిత్ షా తెలిపారు. గత 11 ఏళ్లలో 60 కోట్లమంది పేదలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించినట్లు- చెప్పారు. సర్జికల్ స్ట్రయిక్స్ వైమానిక దాడుల ద్వారా ప్రధాని మోదీ దేశ సరిహద్దుల్లో భద్రతను కాపాడుతున్నారని ప్రశంసించారు. 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారన్నారు.

# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

మొదటిపేజీ తరువాయి..

చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

# విద్యావిధానంలో సమూల మార్పులు

మొదటిపేజీ తరువాయి..



సిఎం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అని అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదని తెలియజేశారు. ఏటా లక్షా 10 వేల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు వస్తున్నారని, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లతో 15 శాతం మందికే ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. విద్యాశాఖ కు రూ. 21 వేల కోట్లు-కేటాయిస్తే.. 98 శాతం జీతాలకే పోతోందని, విద్యా విధానంలో మార్పులు తీసుకురావడమే తన ధ్యేయం అని పేర్కొన్నారు. 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే తన లక్ష్యం అని దేశ విద్యా విధానాన్ని మార్చేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలని అధికారులకు సూచించారు. పాఠశాల విద్యలో లోపాలున్నాయని, విద్యా అంశంలో రాజకీయ ఇబ్బందులు ఎదుర్కోవడానికి సిద్ధం అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. సమీక్షలో కె. కేశవరావు, ఆకునూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

# సరైన సమయంలో కేసీఆర్ జనంలోకి వస్తారు

హైదరాబాద్,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి): జనంలోకి ఎప్పుడు రావాలో కేసీఆర్‌కు తెలుసని, సరైన సమయంలో ప్రజల్లోకి వస్తారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజలు కూడా కెసిఆర్ రాకకోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం ఏడు సర్వేలు చేయించాం. ఆ సర్వేలన్నింటిల్లోనూ భారత రాష్ట్ర సమితి గెలుస్తుందని తేలింది. కాంగ్రెస్ చేపట్టిన మూడు సర్వేల్లోనూ మేమే గెలుస్తామని వచ్చింది. ట్రిపుల్ ఆర్ విషయంలో భారీ కుంభకోణం జరుగుతోంది. సీఎం బంధువుల కోసం దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారుస్తున్నారు. ఈ కుంభకోణంపై త్వరలో అన్ని వివరాలు బయటపెడతా అని కేటీఆర్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గ్రూప్ 1 అభ్యర్థులు సమావేశం కూడా పెట్టుకోలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని మండిపడ్డారు. నాపై కోపంతో సిరిసిల్ల నేతన్నల పొట్ట కొట్టారు. చేనేత పరిశ్రమను అతలకుతలం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకల్లా ఉంది. పాలన అద్భుతంగా ఉ ందనుకుంటే వెంటనే ఉప ఎన్నికలు పెట్టండి. ఉప ఎన్నికలు పెడితే పాలన ఎలా ఉందో తేలిపోతుంది. గ్రూప్ 1 నియామక ప్రక్రియపై హైకోర్టు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పాలి. ఉద్యోగాల కోసం మంత్రి డబ్బులడిగారని అభ్యర్థులే చెబుతున్నారు. సమాధానం చెప్పాల్సింది పోయి మాపై ఉసిగొల్పితే ఎలా? అన్నారు. మంత్రులకు తెలియకుండా కాళేశ్వరం కేసును సీఎం సీబీఐకి ఇచ్చారు. కాంగ్రెస్, భాజపా మధ్య ఎంత మంచి అవగాహన ఉందో తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంలో బంధుప్రీతి లేదని అంటున్నారు.. సుజన్ రెడ్డి, అమిత్ రెడ్డికి వందల కోట్ల కాంట్రాక్టులు ఎలా వచ్చాయని అన్నారు. కోర్టు తుది తీర్పువచ్చేదాక అజారుద్దీన్ ఎమ్మెల్సీ కాలేరు. అజారుద్దీన్ క్రికెట్‌లో బాగా కట్‌లు కొట్టేవారు. ఇప్పుడు అజారుద్దీన్‌కే పెద్ద కట్ కొట్టారు. ప్రస్తుతం ఆయన త్రిశంకు స్వర్గంలో మిగిలిపోయారు. తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళు లర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉ ద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాల్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉ ద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీలో విఫలమైంది. ఈ క్రమంలో దిక్కుతోచక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టు-కుంటే నియంతృత్వ పోకడలతో విద్యార్థులతో అరెస్టు చేస్తున్న దుర్మార్గమైన వ్యవస్థ మన కళ్ల ముందున్నది. రైతులు ఇవాళ అల్లాడిపోతుంటే వారిని పట్టించుకోకుండా ఒలింపిక్స్ గురించి మాట్లాడుకుంటున్న ఒక నీతిమాలిన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్నది. ఇలాంటి నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం.

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుక

నిర్మల్, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):
నిర్మల్ జిల్లా కేంద్రం లో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఈ రోజు నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల జాతీయ



జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.పోలీసు అధికారులకు, సిబ్బందికి మరియు జిల్లా ప్రజలందరికి "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ" శుభాకాంక్షలు తెలియజేస్తూ,1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలోనే కొనసాగిందని, అనంతరం కేంద్ర హోమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి నేతృత్వంలో విజయవంతమైన ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబర్ 17న నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ రేడియో ప్రసంగంలో హైదరాబాద్ భారత యూనియన్‌లో విలీనం అయినట్లు ప్రకటించారని గుర్తు చేశారు. అందుకే ఈ రోజును "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం"గా జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రజా పాలన యొక్క ప్రాముఖ్యత, పారదర్శక పరిపాలన ద్వారా ప్రజలకు అందే లాభాలను వివరించారు. అలాగే ప్రజల భద్రత, శాంతి భద్రతా పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బంది మరింత కృషి చేయాలని సూచించారు.
ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, ఏవో యూనస్ అలీ, ఇన్స్పెక్టర్లు, ఆర్‌ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఎస్‌లు, పోలీసు సిబ్బంది, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన కలెక్టర్



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 17 ,( ప్రజాజ్యోతి ):
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఉద్యోగులకు, సిబ్బందికి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ వేడుకలలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జెడ్పి సీఈవో గోవింద్, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 17 ,( ప్రజాజ్యోతి ).
ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఈ రోజు నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ





సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతు పోలీసు అధికారులకు, సిబ్బందికి మరియు జిల్లా ప్రజలందరికి "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ" శుభాకాంక్షలు తెలియజేస్తూ,1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలోనే కొనసాగిందని, అనంతరం కేంద్ర హోమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి నేతృత్వంలో విజయవంతమైన ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబర్ 17న నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ రేడియో ప్రసంగంలో హైదరాబాద్ భారత యూనియన్‌లో విలీనం అయినట్లు ప్రకటించారని గుర్తు చేశారు. అందుకే ఈ రోజును "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం"గా జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రజా పాలన యొక్క ప్రాముఖ్యత, పారదర్శక పరిపాలన ద్వారా ప్రజలకు అందే లాభాలను వివరించారు. అలాగే ప్రజల భద్రత, శాంతి భద్రతా పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బంది మరింత కృషి చేయాలని సూచించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన, ఏవో యూనస్ అలీ, ఇన్స్పెక్టర్లు, ఆర్‌ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఎస్‌లు, పోలీసు సిబ్బంది, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.



## పచ్చదానంతో పులకరిస్తున్న ఆదిలాబాద్ జిల్లా

మావాలా సెప్టెంబర్ 17 (ప్రజ్యాజ్యోతి ) :
ఆదిలాబాద్ జిల్లాలోని మావాలా గ్రామపంచాయతి పరిధిలో ఎక్కడ చూసినా పచ్చని చెట్లు దట్టమైన అడవి గత కొద్ది రోజులుగా కురుస్తున్నటువంటి భారీ వర్షాల కారణంగా ఎటు చుసిన మరో ఊటీనీ తలపిస్తుంది, ప్రకృతి అందాలను చూడటానికి రెండు కళ్ళు చాలడం లేదు పర్యాటకులు సైతం ఆ అభయరణ్యం విక్షించడానికి ఊరుతలుగుతు ప్రకృతి అందాలను అశ్వదిస్తున్నారు.

## కలెక్టరేట్లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

### జిల్లా అభివృద్ధికి అధికారులు మరింత కృషి చేయాలి
### పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య
### భారీ వర్షాల కారణంగా పశువులను కోల్పోయిన బాధితులకు ఆర్థిక సహాయ పత్రాల పంపిణీ
### 'స్వచ్ఛోత్సవ్ - పక్షోత్సవ్' కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతుల ఆవిష్కరణ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 17 ,( ప్రజాజ్యోతి ):**
జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.





రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ముందుగా చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతం, తెలంగాణ గేయాలను ఆలపించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసంగిస్తూ, జిల్లాలో అమలవుతున్న పలు సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు లబ్ధి చేకూరిందని తెలిపారు. జిల్లా అభివృద్ధికి అధికారులు మరింత కృషి చేయాలని సూచించారు. అనంతరం భారీ వర్షాల కారణంగా పశువులను కోల్పోయిన బాధితులకు ఆర్థిక సహాయ పత్రాలను అందజేశారు. స్వచ్ఛతాహి సేవ 2025లో భాగంగా నిర్వహిస్తున్న 'స్వచ్ఛోత్సవ్ - పక్షోత్సవ్' కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల తో కలిసి చైర్మన్ ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేశారు. వేడుకల అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్న చైర్మన్, ఇటీవల కురిసిన భారీ వర్షాల సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమర్థంగా వ్యవహరించిన జిల్లా అధికారులను



అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ రాజేష్ మీనా, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సహజ సంపద ను కొల్లగొడుతున్న దోపిడీదారులు

### ఉపాధి అవకాశాలకు నోచుకోని ఉద్యమ నేల
### దోచుకోవడం దోచుపెట్టడమే ప్రభుత్వ ల లక్ష్యం ?
### జిల్లా సహజ సంపదను దోచుకుంటున్న దోపిడీదారుల పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు

కొమరం భీం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి:
కొమరం భీమ్ జిల్లా పోరాటాలకు పురిటి గడ్డ ఆనాడు జల్ జంగల్ జమీన్ మావే నాటే మావే రాజ్ మా ప్రాంతంలో మా రాజ్యం మా ఊర్లో మా పాలన మా నీళ్ళు మా అడవి మా భూమీ మాది అని తిరగబడ్డ నేల ఆనాటి నుండి నేటి వరకు మనపై దోపిడీ నిరంతరం కొనసాగుతూనే ఉంది ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు లేకపాయే ప్రభుత్వాలు మారిన ఈ ప్రాంతపు ఆకలి కేకలు మారకపోయే ప్రాంత పల్లెలకు నేటికీ కూడా సరైన రోడ్డు మార్గాలు లేకపాయే పల్లె ప్రజలు అభివృద్ధి చెందాలంటే వారికి సరైన రోడ్డు మార్గాలు ముఖ్యం ఇక్కడి ప్రాంత ప్రజలకు నాణ్యమైన విద్య వైద్యం ఉపాధి అవకాశాలు లేక అల్లాడిపోతుంటే ప్రభుత్వాలు మాత్రం ఇక్కడి ప్రాంత ప్రజలను పట్టించుకోకుండా గుట్టుచప్పుడు కాకుండా జిల్లా సహజ సంపదను దోచుకుంటూ దోచుపెడుతున్న వైనం ఈ ప్రాంత ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని దొరికిన కాడికి దోచుకోవడమే లక్ష్యంగా ప్రాంత ప్రజలను చైతన్య పరచకుండా జాగ్రత్తగా వ్యవహరిస్తూ దోచుకుంటున్న దోపిడీదారులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు ఈ ప్రాంత అభివృద్ధి మాత్రం ప్రభుత్వాల కాగితాలపైనే కనపడడమేన అభివృద్ధి అంటే ఎలా ఇక్కడ నివసిస్తున్న స్థానిక ప్రజలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక అల్లాడిపోతుంటే ఈ ప్రాంత ప్రజల కోసం ఏ ఒక్క ఉద్యోగ ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేయకుండా అన్యాయం చేస్తున్నా ప్రభుత్వాలపై అసహనం వ్యక్తం చేస్తున్న స్థానికులు ఇప్పటికైనా నూతన ప్రభుత్వం జిల్లా ఉపాధి అవకాశాలపై పునర్ ఆలోచించి కొమురం భీం జిల్లాలో యువతకు ఉద్యోగ ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది పల్లె ప్రజలకు రవాణా నిమిత్తం ప్రతి పల్లెకు సరైన రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేసి జిల్లా అభివృద్ధికి పాటు పడాల్సిన అవసరమైన ఎంతైనా ఉందంటున్న స్థానిక ప్రజలు

## ఘనంగా విశ్వకర్మ జయంతి

జన్నారం,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి)
విశ్వకర్మ జయంతిని మండల విశ్వా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రం లో ఘనం గా నిర్వహించారు. ముందుగా విశ్వకర్మ చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం జెండా ను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు కడార్ల నర్సయ్యచారి మాట్లాడుతూ విశ్వకర్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సంఘం మండల ప్రధాన కార్యదర్శి నర్సింగోజి శ్రీనివాస్ చారి,కోశాధికారి కొత్త శ్రీనివాస్ చారి,ప్రచార కార్యదర్శి వేమనూరి శేఖర్ చారి, సభ్యులు దానోజ్ శ్రీనివాస్ చారి, కొత్తపల్లి అశోక్ చారి, శ్రీపాద శ్రీధర్ చారి, వేణు చారి, హరికృష్ణ చారి, శంకరయ్య చారి, వెంకటపతిచారి, మొగిలి చారి, దక్షిణామూర్తి చారి తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలి

మంచిర్యాల ,17,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )
ఎందరో తెలంగాణ పోరాటయోధుల కష్టాన్ని పరంగా పెట్టిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు . మంచిర్యాల పట్టణం లో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం స్వతంత్ర దినోత్సవ వేడుకలని తాకట్టు పెట్టిన గొప్ప పార్టీలు కాంగ్రెస్, టీఆర్ఎస్ లని విమర్శించారు .బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాతే తెలంగాణ విమోచన దినోత్సవంను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని, పక్క రాష్ట్రాలు కొన్ని సంస్థానాల విలీన దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలకు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు వంగపెల్లి వెంకటేశ్వర్ రావు,ఎనగందుల కృష్ణమూర్తి,దుర్గం అశోక్,జిల్లా ఉపాధ్యక్షులు జోగుల శ్రీదేవి,కమలాకర్ రావ్, పట్టి వెంకటకృష్ణ,జిల్లా మరియు పట్టణ,సీనియర్ నాయకులు మహిళా మోర్చ నాయకురాల్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన మండల ఎమ్మార్వో కే శ్యాంసుందర్

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 17 సెప్టెంబర్ :
ప్రజాపాలన దినోత్సవ వేడుకలు బజార్ హత్నూర్ కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.



ఈ వేడుకల్లో ఎమ్మార్వో కే శ్యాంసుందర్ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యాలయ సిబ్బందికి మండల నాయకులకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఉద్యోగులకు, సిబ్బందికి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో డిప్యూటీ తహసీల్దార్ హీరాలాల్. ఆర్ఐ నుర్ సింగ్. అసిస్టెంట్ కరుణాకర్ కార్యాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసిన మండల అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 17 సెప్టెంబర్ :
బజార్ హత్నూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి జాతీయ



జెండాను ఆవిష్కరించారు తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా మండల అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్, మరియు సుకుదేవ్ మాట్లాడుతూ. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిరంకుశ నిబంధన పాలన నుండి విముక్తి పొందిన రోజు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, గజానంద్,శంకర్, ఈశ్వర్,నాగోరావ్, లక్సమన్,రమణ,రాజు, నందు,కళ్యాణ్, వినాయక్, బలిరామ్, శేఖర్, లింగన్న పవన్, మహేష్ ప్రసన్న రావు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆదిమ గిరిజన కోలాం పివిటిజిలకు పివిటిజి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### కోలాం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జలపతి రావు

ఆసిఫాబాద్,సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):
కొలాం పివిటిజిలకు పివిటిజి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోలాం



సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆత్రం జలపతి రావు మీడియా సమావేశంలో బుధవారం మాట్లాడారు.. ఆదివాసీ తొమ్మిది తెగలల్లో వివిధ తెగలకు గతంలో ప్రభుత్వం కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. విద్య వైద్య ఆర్థిక పరంగా చాలా వెనపడి అంతరించి పోతున్న దశలో ఉన్న తమ కొలం తెగకు ప్రత్యేక పివిటిజి కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం అబివృద్ధి పరిచి ఆదుకోవాలని ఆయన కోరారు. అదే విధంగా అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ పరంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీగా ఉన్నటువంటి జనాభా ప్రాతిపదికన ప్రకారం రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లలో ఎంపిటిసి, జెడ్పిటిసిలుగా పార్టీ బిపాఫుములు ఇచ్చి రాజకీయ పరంగా తమను అన్ని విధాలుగా ప్రోత్సహించాలని, ముందుకు తీసుకు వచ్చే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.అదేవిధంగా చదువుకుని నిరుద్యోగులకు ఎన్నో ఏండ్లుగా ఉపాధి లేక మిగిలిపోయిన కొలం నిరుద్యోగులకు తక్షణమే ఇకనైనా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి, ఉపాధి పొందే విదంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా పివిటిజి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వ లక్ష్యం

### – అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలతో లబ్ధి – శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి









**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల లబ్ధిని చేకూరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం వనపర్తి జిల్లాలోని ఐ.డి.ఓ.సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కి పోలీస్ శాఖ ద్వారా ఇచ్చిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన లక్ష్యాల పై ప్రగతి నివేదికను చదివి వినిపించారు. వేదికపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ రావుల, వనపర్తి శాసనసభ్యులు తూడి డి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డీఎస్పీ వెంకటేశ్వర రావు ఉపస్థితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఇట్టి వేడుకలకు హాజరైన పార్లమెంట్ సభ్యులకు శాసన మండలి సభ్యులకు, శాసన సభ్యులకు, కలెక్టర్, అదనపు కలెక్టర్లకు, జిల్లా న్యాయమూర్తులకు, జిల్లా ఎస్పీ, ఇతర ప్రజాప్రతినిధులకు, వివిద శాఖల జిల్లా అధికారులకు, విద్యార్థులకు, ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, పుర ప్రముఖులకు ప్రజాపాలన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. చరిత్రలో 1948 సెప్టెంబర్ 17వ తేదీకి ఒక విశిష్టత ఉంది. 78 సంవత్సరాల క్రితం ఇదే రోజున మన తెలంగాణ ప్రాంతం భారతదేశంలో అంతర్భాగమయిందన్నారు. రాచరిక పరిపాలన నుండి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిందని, అందుకే ఈ రోజున తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 555 సంస్థానాలు ఇండియన్ యునియన్ లో కలిశాయి, హైదరాబాద్ సంస్థానం మాత్రం స్వతంత్ర రాజ్యాంగ ఉండేందుకు నిర్ణయించుకుందన్నారు. ఈ ప్రాంత ప్రజల మేరకు భారత ప్రభుత్వం "ఆపరేషన్ పోలో" చర్య ద్వారా సెప్టెంబర్ 17, 1948న తెలంగాణ ప్రాంతాన్ని ఇండియన్ యునియన్ లో భాగం చేసిందన్నారు. ఈ నేపద్యంలో తెలంగాణలో ప్రజా పాలన దినోత్సవ వేడుకను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంది. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నదన్నారు. మహాలక్ష్మి పథకం మహిళలకు వరమని మహిళలను మహాలక్ష్మిగా చేయాలనే సంకల్పంతో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి 2 కోట్ల 38 లక్షల 68 వేల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారనీ మొత్తం ప్రయాణికులలో 64.28 శాతం మహిళలు ప్రయాణించటం జరిగిందనీ ఇందుకు గాను రూ.97.54 కోట్లను ప్రభుత్వం భరించిందనీ తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద కేవలం రూ.500 కే వంటగ్యాస్ సరఫరా చేస్తూ జిల్లాలో 85 వేల మందికి 2 లక్షల 34 వేల 879 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగింది. దీనికి గాను ప్రభుత్వం 6 కోట్ల 56 లక్షల సబ్సిడీ అందించిందన్నారు. మహిళల శక్తిగా మహిళా శక్తి పథకం ద్వారా జిల్లాలోని మహిళా సంఘాలను బలోపేతం చేయుటకు ఇందులో భాగంగా 10 మండల మహిళా సమాఖ్యలకు 10 ఆర్టీసీ బస్సులను అందించడం జరిగిందన్నారు. వీటి ద్వారా ప్రతి మండల మహిళా సమాఖ్యకు నెలకు దాదాపుగా రూ.69 వేల ఆదాయం వస్తుందన్నారు. కొత్త రేషన్ కార్డుల మంజూరుతో జిల్లాలో ఇప్పటివరకు 17,490 కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయటం జరిగిందన్నారు. దీని ద్వారా 45,576 మంది లబ్ధిపొందారు. అలాగే ప్రస్తుత కార్డులలో కొత్తగా 29,858 మందిని చేర్చటం జరిగిందన్నారు. పేదలకు ఆరోగ్యదాయనిగా మారిన రాజీవ్ ఆరోగ్యశ్రీ తో "అందరికీ ఆరోగ్యం" సాధించాలనే లక్ష్యంతో, రేషన్ కార్డు కలిగిన ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన వైద్య సేవలను ఈ పథకంలో భాగంగా 1835 రకాల జబ్బులకు వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. గతంలో ఉన్న వైద్య చికిత్సల ఖర్చు పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచి ఈ ప్రభుత్వం చెల్లించటం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లాలో ఏప్రిల్ 1, 2024 నుండి ఇప్పటివరకు 15,540 మంది రూ.39.77 కోట్ల విలువైన వైద్య సేవలను వినియోగించుకున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు పథకంతో నిరుపేదల సొంత ఇంటి కల నిజం చేయాలని అర్హులైన ప్రతి కుటుంబానికి స్వంత స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ ఇప్పటివరకు జిల్లాలో 6,173 ఇండ్లను మంజూరు చేయగా, 3,731 ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. బేస్మెంట్ లెవెల్ పూర్తిచేసుకున్న 1369 ఇండ్లకు లక్ష రూపాయలు, రూఫ్ లెవెల్ పూర్తిచేసుకున్న 227 ఇండ్లకు 2 లక్షల రూపాయలు, శ్లాబ్ వరకు పూర్తిచేసుకున్న 210 ఇండ్లకు 4 లక్షల రూపాయలు, నిర్మాణం పూర్తయిన 4 ఇండ్లకు 5 లక్షల రూపాయల చొప్పున లబ్దిదారులకు మొత్తంగా రూ.26 కోట్ల 73 లక్షలను వారి ఖాతాలలో జమచేయడం జరిగిందని చెప్పారు. గృహ జ్యోతి పథకంతో రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించుకొనుటకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తోంది. జిల్లాలో ఇప్పటి వరకు 82, 708 కుటుంబాలు రూ.30.48 కోట్ల లబ్ధిపొందారన్నారు. అదేవిధంగా జిల్లాలో కొత్తగా 33/11 %ఖ.ఎ% సామర్థ్యం కలిగిన 29 ఉప కేంద్రాలను, రూ.45.43 కోట్ల వ్యయంతో ప్రారంభించబడి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. విద్యుత్ సరఫరా మెరుగు పరుచుటకై గత ఆర్థిక సంవత్సరం 2024 నుండి సెప్టెంబర్ 2025 వరకు 79 కోట్ల 12 లక్షల రూపాయల వ్యయంతో మౌలిక వసతులు కల్పించటం జరిగిందన్నారు. రైతు భరోసాతో రైతుల జీవితాలకు భరోసాతో రైతును రాజుగా చేసేందుకు రైతు భరోసా, రైతు రుణమాఫీ పథకాలను విజయవంతంగా అమలుచేయటం జరుగుతుందన్నారు. రైతు భరోసా పథకం క్రింద జిల్లాలో వానాకాలం 2025-26 సీజన్ కు ఇప్పటివరకు లక్ష 75 వేల 869 మంది రైతులకు ఎకరాకు 6 వేల రూపాయలు చొప్పున 205 కోట్ల 93 లక్షల 79 వేల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందనారు. రైతు భీమా పథకంలో భాగంగా జిల్లాలో 2024-25 సంవత్సరానికి గాను 681 మంది రైతు కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున రూ. 34 కోట్ల 5 లక్షలు అందించటం జరిగిందన్నారు. రైతన్నలకు 2 లక్షల వరకు రుణ మాఫీతో దేశంలో ఎన్నడూ జరగని రీతిలో ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల వరకూ రైతుల రుణమాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. జిల్లాలో ఈ పథకం క్రింద ఇప్పటివరకు 4 విడతలలో 60 వేల 545 మంది రైతులకు ఉన్న 480 కోట్ల 91 లక్షల రూపాయల రుణాన్ని మాఫీ చేయడం జరిగిందని చెప్పారు. భూ భారతి చట్టంతో రైతుల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే దృఢ సంకల్పంతో ఈ ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 1943 దరఖాస్తులను స్వీకరించగా 1207 దరఖాస్తులను పరిష్కరించడం జరిగింది మిగిలిన దరఖాస్తులు పురోగతిలో ఉన్నాయన్నారు. విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులతో ప్రాథమిక పాఠశాలలు మొదలు విశ్వవిద్యాలయాల వరకూ నాణ్యమైన విద్యాబోధన, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనలను యుద్ధ ప్రతిపదికన అందించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఎస్సీ ఎస్టీ, బిసి మైనారిటీ విద్యార్థుల కోసం వనపర్తి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనానికి మార్చి 2న ముఖ్యమంత్రిచే శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మెరుగైన శాంతిభద్రతల కల్పనలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి జిల్లాలోని అన్ని మండలాలలో సీసీటీవీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేసి, నేరాలను నియంత్రించటం జరుగుతున్నదన్నారు. షీ టీం భరోసా కేంద్రాల ద్వారా మహిళల రక్షణకు భరోసా కల్పించటం జరుగుతుంది. సైబర్ క్రైమ్ విభాగాన్ని ఏర్పాటు చేసి జిల్లాలో సైబర్ నేరాలను నియంత్రించటం జరుగుతుంది. అలాగే జిల్లా ప్రజలు, యువత సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం జరుతుందన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకంపై జిల్లాలో ప్రత్యేక పోలీస్ నిఘా టీమ్స్ ఏర్పాటు చేసి, ప్రత్యేక నార్కోటిక్ డాగ్స్ ద్వారా బ్లాక్ స్పాట్స్, బస్టాండ్, కళాశాలలు ఇతర రద్దీ గల ప్రాంతాలలో తనిఖీలు నిర్వహిస్తూ, జిల్లాలో యువతకు పోలీస్ శాఖ అధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుతున్నందుకు జిల్లా పోలీస్ శాఖను అభినందిస్తున్నానన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలకు, జిల్లా ఇన్ చార్జ్ మంత్రి, పార్లమెంట్ సభ్యులకు, శాసన మండలి సభ్యులకు, శాసన సభ్యులకు, ఇతర ప్రజా ప్రతినిధులకు, జిల్లా న్యాయమూర్తులకు, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు వివిధ శాఖల జిల్లా అధికారులకు, శాంతిభద్రతల నిర్వహణలో అహర్నిశలు కృషిచేస్తున్న జిల్లా ఎస్పీ పోలీస్ యంత్రాంగానికి, పాత్రికేయులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం" సందర్భంగా శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలపర్తిగా మారనున్న విద్యాపర్తి "వనపర్తి"

- జిల్లా కేంద్రంలో క్రీడా పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిలకు కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** విద్యాపర్తిగా పేరెన్నికగన్న వనపర్తి జిల్లా కేంద్రానికి రానున్న కాలంలో క్రీడలపర్తిగా గుర్తింపు పొందనుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. స్టేట్ సాట్ చైర్మన్ శివసేన రెడ్డి, వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి సంయుక్త అభ్యర్థనకు స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లా కేంద్రంలో స్పోర్ట్స్ స్కూల్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు జారీ చేశారు. పట్టణంలోని శ్రీనివాసపురం శివారు 55వ సర్వేనెంబర్ లోని 25 ఎకరాలలో మొదటి విడత రూ. 57కోట్లతో నిర్మించే క్రీడ పాఠశాల వనపర్తి కీర్తి కిరీటంలో కలికితురాయిగా నిలిచిపోతుందన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలను తాత్కాలికంగా నర్సింగాయపల్లి పీజీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ క్రీడా పాఠశాల మంజూరికి సహకరించిన ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి లకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చేతివృత్తులకు ఆద్యుడు భగవాన్ విరాట్ విశ్వకర్మ

- శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడని శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడని చెప్పారు. హిందూ పురాణాల ప్రకారం ఋగ్వేదంలో, కృష్ణ యజుర్వేదంలో సృష్టి కర్తగా విశ్వకర్మను పరిగణిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా అధికారులు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మచారి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల శాంతి భద్రతా పరిరక్షణలో

## ప్రతి పోలీసు సిబ్బంది మరింత కృషి చేయాలి

- ఎస్పీ టి శ్రీనివాసరావు







**గద్వాల సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయం లో జాతీయ జెండాను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఆవిష్కరించారు.తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ%శీ% ను పురస్కరించుకొని బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,పోలీసు అధికారులకు,సిబ్బందికి మరియు జిల్లా ప్రజలందరికీ "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ" శుభాకాంక్షలు తెలియజేస్తూ,1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలోనే కొనసాగిందని,అనంతరం కేంద్ర హోమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి నేతృత్వంలో విజయవంతమైన ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబర్ 17న నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ రేడియో ప్రసంగంలో హైదరాబాద్ భారత యూనియన్‌లో విలీనం అయినట్లు ప్రకటించారని గుర్తు చేశారు.అందుకే ఈ రోజును "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం"గా జరుపుకుంటున్నామని తెలిపారు.ప్రజా పాలన యొక్క ప్రాముఖ్యత,పారదర్శక పరిపాలన ద్వారా ప్రజలకు అందే లాభాలను వివరించారు. అలాగే ప్రజల భద్రత,శాంతి భద్రతా పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బంది మరింత కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్పీ వై. మొగిలయ్య,సాయుధ దళ డి. ఎస్పీ నరేందర్ రావు,ఎస్పీ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి,గద్వాల్, అలంపూర్,శాంతినగర్ సీఐ లు శ్రీను,రవి బాబు,టాటా బాబు,ఆర్.ఐ లు వెంకటేష్,హరీఫ్,జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ఎస్బి,డీసీఆర్బీ,ఐటీ,అడ్మినిస్ట్రేటివ్ అధికారులు,సిబ్బంది మరియు కార్యాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

- ప్రతిరోజును ఆనందకరమైన దినంగా జరుపుకోవాలి - ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించాలి
- పోలీసులకు, జిల్లా ప్రజలందరికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ







**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బుధవారం రోజు ఉదయం 9:15 గంటలకు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలపన చేశారు. అనంతరం పోలీసు అధికారులకు, సిబ్బందికి, జిల్లా ప్రజలందరికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అనాది కాలం నుండి తెలంగాణకు అత్యంత వైభవమైన చరిత్ర ఉంది. అఖండమైన వారసత్వం ఉంది. దేశంలోనే పేరు పొందిన శాతవాహన చక్రవర్తుల పాలనకు తొలి మూలాలు తెలంగాణలోనే ఉన్నాయి. తెలుగు తత్వానికి తెలంగాణ అస్తిత్వానికి ఆకృతి ఇచ్చిన కాకతీయ నిర్మాణాత్మక ప్రజారంజక పాలనకు పునాదులు తెలంగాణలోనే ఉన్నాయి. ఇలా గొప్ప చారిత్రాత్మక వారసత్వం, మహోన్నత పాలన విధానాలకు కొలువైన తెలంగాణ, సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి పట్టుదలతో 1948వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీన సువిశాల భారతదేశంలో అంతర్భాగంగా మారి రాచరిక పరిపాలన నుండి ప్రజలచే పాలించబడే ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందింది. ఈ రోజును మనం "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం" గా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం అనగా ప్రజలచేత, ప్రజలకొరకు ఎన్నుకోబడిన ప్రభుత్వం అని, ప్రజల సంక్షేమం కొరకు అనేక పథకాలు అమలు చేస్తూ ప్రతి పల్లె, ప్రతి వాడ, ప్రతి ఇంటి వరకు ప్రభుత్వ సేవలను చేరవేయడం ప్రజాపాలన ప్రధాన ధ్యేయమని ఇది "ప్రజల పాలన" అనే లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది అని అన్నారు. ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బంది మరింత సమన్వయంతో నీతిగా నిజాయితీగా విధులు నిర్వహించి వనపర్తి జిల్లా పోలీసుకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ సునందన, కొత్తకోట సీఐ రాంబాబు, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, సిసిఎస్ సీఐ రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, జిల్లాలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

హన్మకొండ 17 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి).





వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం -2025 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కమిషనరేట్ పరిపాలన భవనం ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీలు రవి,ప్రభాకర్ రావు, సురేష్ కుమార్ తో పాటు, ఏసీపీలు ఆర్. ఐలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐలు ఇతర పోలీస్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హన్మకొండ, 17 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండకు విచ్చేసిన



రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య ఎన్ఐటి వద్ద మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. మొదట అదాలత్ సర్కిల్ లోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా ఐడిఓసి ప్రాంగణంలో జరిగిన వేడుల్లో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గ కలసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , జిడబ్ల్యుఎంసి కమీషనర్ చాహత్ బాజ్‌పాయ్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మెగా హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

హన్మకొండ, 17 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):
హన్మకొండ లోని లష్కర్ సింగారం లోని యు పి హెచ్ సి లో స్వస్త్ నారీ సశక్త్






పరివార్ అభియాన్ లో భాగంగా మెగా హెల్త్ క్యాంప్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ...మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. ఈ నెల 17 నుంచి అక్టోబరు 2 వరకు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తారని చెప్పారు. మహిళలకు వివిధ రకాల స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి తగిన వైద్య సేవలను అందించాలని వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఎంపీ డా.కడియం కావ్య ఆదేశించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం టి.బి పేషంట్లకు ఎంపీ న్యూట్రిషన్ కిట్ల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ఇతర వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట స్ఫూర్తితోనే ప్రజాపాలన సాధించుకున్నాం

**శాయంపేట సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి :** నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి తోనే నేడు ప్రజాపాలన సాధించుకున్నామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు



దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుచ్చిరెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిదని అభిప్రాయపడ్డారు. సాయుధ పోరాటంతో సాధించుకున్న విజయం ఈరోజు మనం అనుభవిస్తున్న ప్రజాస్వామ్యం అని తెలిపారు. మండల ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారపల్లి రవీందర్, వైనా కుమారస్వామి , చిందం రవి, చింతల రవి పాల్, రాజేందర్, వరదరాజు, కట్టయ్య, సాదు నాగరాజు, రఫీ, మార్కండేయ, చిరంజీవి, మార్కండేయ, వీరన్న, పత్తి శీను, రవి తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ కలెక్టర్ కార్యాలయం లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి**

**పాల్గొన్న ఎంపీ కావ్య, ఎమ్మెల్సీ సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు**

**హన్మకొండ, 17 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):**
హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణాల పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ శ్రీమతి కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్, వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ కలిసి పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. తొలుత ప్రజాపాలన దినోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కండువా కప్పి స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



నాగరాజు మాట్లాడుతూ..తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17వ తేదీకి ఒక ప్రత్యేకత ఉంది. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనమైన సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజాపాలనా దినోత్సవం'గా నిర్వహించాలని మా ప్రభుత్వం నిర్ణయించిదని తెలియజేయడానికి సంతోషిస్తున్నా. ఈ ఉత్సవాన్ని ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా, అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నాం. ఎందరో త్యాగధనుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా ఈ విజయం సాధించుకున్నాం. ఆ త్యాగధనులందరికీ ఘన నివాళులర్పిస్తున్నాను. స్వాతంత్ర్యం పొందిన సమయంలో దేశం రెండు రకాల పరిపాలన ప్రాంతాలుగా ఉండేది. బ్రిటీష్ ప్రత్యక్షంగా పరిపాలించిన బ్రిటీష్ ఇండియా ఒక భాగం కాగా, స్వదేశీ రాజుల పరిపాలనలో ఉన్న సంస్థానాలు మరో భాగం. మన స్వాతంత్ర సమరయోధుల, మేధావుల దూర దృష్టి మరియు ప్రభావవంతమైన చర్యల వల్ల భారత దేశం ఒక శక్తి వంతమైన గణతంత్రంగా అవతరించింది. భారతదేశ నిర్మాణంలో తెలంగాణ ప్రజలు భాగం పంచుకుని ఈ నాటికి 77 సంవత్సరాలు పూర్తయినా, తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛ పొందడం కోసం ఆనాటి యావత్ సమాజం ఉద్యమించింది. ఆనాటి అపూర్వ ఘట్టాలు జాతి జీవనంలో నిరంతరం సజీవంగా నిలిచిపోయాయి. నేటి సందర్భంలో ఆ ఉజ్వల ఘట్టాలను, ఆనాటి యోధుల వెలకట్టలేని త్యాగాలను తలుచుకోవడం మనందరి బాధ్యత అని



తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెరుమండ్ల రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రముఖుల తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యార్థుల బలిదానాల మీద ఏర్పడిన పింక్ గొర్రెలు ఇప్పుడు మాట్లాడటం హాస్యాస్పదం

హన్మకొండ 17 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి).
హన్మకొండ జిల్లా డిసిసి భవన్ డిసిసి అధ్యక్షుడు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ ఎంపీ శ్రీమతి కడియం కావ్య,





ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..అగ్గిపెట్ట మచ్చ,టిల్లు గాళ్లకు సిగ్గు చరం ఉందా. మీకు దమ్ము ఉంటే మీ పార్టీ నాయకురాలు కవిత అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పాలి. తెలంగాణ విద్యార్థుల బలిదానాల మీద ఏర్పడిన పింక్ గొర్రెలు ఇప్పుడు మాట్లాడటం హాస్యాస్పదం. ప్రజలు పక్కన పెట్టిన కూడా సిగ్గులేకుండా ఇంకా అధికార మొహం కోసం పాటుపడుతున్నారు. మూతి మీద మీసం లేని మీరు ముఖ్యమంత్రి మొగతనం గురించి మాట్లాడడం సిగ్గుచేటు. ప్రజలారా గమనించండి సొంత పార్టీలో సమవుజ్జి లేని వీళ్ళు మన ప్రభుత్వ పాలనపై విమర్శలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నాయి. నాడు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడిన మాటలు ప్రజలు ఇంకా మరిచిపోలేదు. బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు పాలించిన కాలంలో ఒక్క రూపాయి కూడా దోచుకోలేదు అని నిరూపించగలరా. పింక్ గొర్రెల విష ప్రచారాలను నాయకులు కార్యకర్తలు తిప్పికొట్టాలి..
ఖరాబ్ ఐనా పింకు గొర్రెలు ఇంకా కలలు గంటున్నారు. అరేయ్ నువ్వు ఏం చదువుకున్నావ్ అమెరికా లో సిగ్గు శరం ఉందా నీకోసం అసలు ఇంకొకడేమో పోయిన ఎన్నికలో పెళ్ళాం పిల్లలతో బిచ్చగాళ్ళ గెలిపియకుంటే చచ్చిపోతామని ప్రజలను బెదిరించిన ఎదవ కూడా మాట్లాడుతున్నాడు. ముక్కు నెలకు రాయలి బిఆర్ఎస్ వాళ్ళ తెలంగాణ కు చేసిన మోసలకు, ఐ టి రైడ్స్ చేయాలి వీళ్ళందరి మీద. ప్రజలు అంతా గమనించాలి ఈ పింకు గొర్రలని నమ్మకండి..
గ్రామాలకు ఓట్ల కోసం వస్తే తరామి కొట్టాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే నాగరాజు గారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, హన్మకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెరుమండ్ల రామకృష్ణ, రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు మహిళలు, యూత్ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

ఆత్మకూరు, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):
బీజేపీ ఆత్మకూరు మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న భారతదేశంలో స్వాతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానంగా ఉన్నటువంటి తెలంగాణ ప్రాంతాన్ని నిజాం రజాకార్లు వదిలి వెళ్ళలేదు నిజాం రజాకారుల దోపిడీ అరాచకాల నుండి తెలంగాణ ప్రజలను సర్దార్ వల్లభభాయ్ పటేల్ నిర్వహించినటు వంటి ఆపరేషన్ ఫోలో ద్వారా నిజాం రజాకార్లు తలొగ్గి హైదరాబాద్ సంస్థానంగా ఉన్నటువంటి తెలంగాణ ప్రాంతాన్ని 1948 సెప్టెంబర్17 నాడు విముక్తి చేయడం జరిగిందన్నారు. అప్పటి పోరాటంలో అమరులైనటువంటి వేలాదిమంది తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరులను స్మరించుకుంటూ నివాళులు అర్పించడం జరిగింది.
కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంను అధికారికంగా నిర్వహిస్తుంది.
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గతంలో అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వం సమైక్యత దినోత్సవం పేరిట ఇప్పుడు ఉన్న అధికార ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం గా నిర్వహిస్తున్నది. అలా కాకుండా తెలంగాణ విమోచన దినోత్సవం గా అధికారికంగా నిర్వహించి చరిత్రను భావి తరాలకు తెలిసే విదంగా చేయాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను మండలంలోని గూడెప్పాడ్, కొత్తగట్టు తదితర గ్రామాలలో నిర్వహించడం జరిగింది. అనంతరం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో గూడెప్పాడ్ సెంటర్లో భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు సందర్భంగా మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు, ఆర్టిఐ జిల్లా కన్వీనర్ ఏదులాపురం శ్రవణ్ కుమార్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, కిసాన్ మోర్చా నియోజక వర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి భయ్యా పైడి ఆచార్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత, బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, సీనియర్ నాయకులు వెలిదే సదానందం, బొల్లెపల్లి రాజు, బయ్య రాజు, పీసాల సాంబయ్య, జక్కుల మహేందర్, రాచర్ల నరేష్, భూత్ అధ్యక్షులు మాచర్ల స్వామి, బయ్య శ్రీనివాస్, కుక్కల కుమారస్వామి, పిట్టల స్వామి, పోగుల యాదగిరి, కోరుకొప్పుల ప్రశాంత్, బత్తిని వీరస్వామి, బూర దశరథం, కాడబోయిన సునీల్, కొన్నే రాజేందర్, బూర రామనాథం, కొన్ని రాజు, గోనె రాజు, నకాతి యుగంధర్, బలబద్ర దినేష్, ఊకంటి శ్రీనివాస రెడ్డి, కందికొండ ప్రవీణ్, కందకట్ల దిలీప్, కుక్కల సదయ్య, గుండెబోయిన రఘుపతి, టెంకురాల రామారావు, బలబద్ర సాయిరాం, వరికెల రామకృష్ణ, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

పలిమెల సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)
పలిమెల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు. తెలంగాణ



ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాల యంలో ప్రజాపాలన దినో త్సవ వేడుకలలో భాగంగా ఎంపీడీవో చల్లా ప్రకాష్ ఆధ్వర్యంలో జాతీయ పతా కాన్ని ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం కస్తూరిబా బాలి కల పాఠశాలను సందర్శిం చి ఉపాధ్యాయుల యొక్క హాజరు పట్టికను మరియు వంట సరుకుల వివరాలను తనికి చేసి వంటశాలలోని అల్పాహార తయారీ విధానాన్ని దగ్గరుండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాల సిబ్బంది మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమం

పర్వతగిరి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్వతగిరి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు చీమల బిక్షపతి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జ్జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మోడీ చిత్ర పటానికి పాళాభిషేకం చేసి పండ్లు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చీమల బిక్షపతి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సెప్టెంబర్ 17 పురస్కరించుకొని జాతీయ జెండా ఎగరవేయడం జరుగుతుందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో భారత సైన్యం ఆపరేషన్ పోలో నిర్వహించి, తెలంగాణ ప్రాంతాన్ని నిజాం, రజాకారుల నుంచి విముక్తి కల్పించి భారత యూనియన్ లో విలీనం చేయడం జరిగిందన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం



గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత విమోచనం కోసం సామాన్య ప్రజలనుంచి రైతులు మహిళలు అనేక సామాజిక సంస్థలు ప్రజలలో చైతన్యం నింపుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా చైతన్యం కలిగించే ప్రయత్నం చేశారు. ఏ దేశ చరిత్రలో కని విని ఎరగని హత్యాచారాలు ఈ తెలంగాణ ప్రజల పైన నిజాం ప్రభుత్వం, రజాకార్ సైన్యం, రాక్షసులు లాగా దోపిడీలు అత్యాచారాలు చేశాన్నారు. కానీ నేటికి 77 సంవత్సరాలు పూర్తవుతున్నా కూడా తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరుపకపోవడం తెలంగాణ ప్రజల త్యాగాలను విస్మరించడమే అవుతుందన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ కానీ నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు కానీ తెలంగాణ విమోచన దినం అధికారికంగా జరపకపోవడం లో ఉన్న మతలాబు ఏంటనీ ప్రశ్నించారు. కేవలము ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఒక మతానికి కొమ్ముకాస్తూ మెజారిటీ ప్రజల యొక్క మనోభావాలను దెబ్బతీస్తున్నాయి. అనడానికి నిదర్శనం ఇది. ఇప్పటికైనా అధికారం లో ప్రభుత్వాలు తప్పనిసరిగా తెలంగాణ విమోచన ఉత్సవాలని అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువమోర్చ మండల అధ్యక్షులు గొల్లపెల్లి సంతోష్ కుమార్,మండల వివిధ మోర్చా అధ్యక్షులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట ఫలితమే భారత్ లో తెలంగాణ విలీనం

తుంగతుర్తి, సెప్టెంబర్ 17,(ప్రజా జ్యోతి): నిజాం కు వ్యతిరేకంగా భీమిరెడ్డి నర్సింహా రెడ్డి లాంటి ఎందరో వీరులు



ప్రజా పోరాటం నిర్వహించడంతో సెప్టెంబర్ 17 న హైదరాబాద్ సంస్థానం స్వాతంత్ర భారత్ లో విలీనం అయ్యిందని తుంగతుర్తి మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట యోధుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. 1947ఆగస్టు 15న బ్రిటిష్ పాలకుల నుండి భారత ప్రజలకు విముక్తి లభించినప్పటికి నిజాం అధీనం లో ఉండబడిన తెలంగాణ హైదరాబాద్ సంస్థనానికి స్వాతంత్ర్యం రాలేదన్నారు.భీమి రెడ్డి, రావి నారాయణ రెడ్డి, మొగ్దుం మొయినుద్దీన్,మల్లు స్వరాజ్యం లాంటి ఎందరో వీరులు అందించిన పోరాట ఫలితాల పునాదుల మీదనే కెసిఆర్ తెలంగాణ సాధించి పది సంహాత్సరాలు ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలను అందించడం జరిగిందన్నారు.

# నాగారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా వంగూరి అంజ యాదవ్ ఎన్నిక

నాగారం సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి: నాగారం నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా వంగూరి అంజి యాదవ్, ఉపాధ్యక్షుడిగా నీరుడు జోసెఫ్,ప్రధాన కార్యదర్శిగా పొర్ల మహేందర్



యాదవ్,కోశాధికారిగా యలమకంటి నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి,జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రమేష్,లక్ష్మణ్,మహేష్, నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జి పి ఓ లు నిజాయితీగా సమర్థవంతంగా పనిచేయాలి

## రెవిన్యూ, సంక్షేమ పథకాల లక్ష్యాలు నెరవేర్చాలి శిక్షణా కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 17,( ప్రజాజ్యోతి ): గ్రామ పాలనా అధికారులు(జి పి ఓ)లు నిజాయితీగా, సమర్థవంతంగా




విధులు నిర్వర్తించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ డివిజన్ పరిధిలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిపిఓలకు ఏర్పాటుచేసిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో మొదటి రోజు కార్యక్రమాన్ని ప్రారంభించిన సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, రెవిన్యూ శాఖ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా జిపిఓలు పనిచేయాలన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించేలా అంకితభావంతో నిజాయితీతో పని చేయాలని ఆదేశించారు. క్లస్టర్ పరిధిలోని సమస్యలను తహసిల్దార్ దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఎలాంటి విధుల దుర్వినియోగానికి పాల్పడినా, సొంత నిర్ణయాలతో విషయాన్ని పక్కదారి పట్టించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో వీఆర్వో వ్యవస్థ ఉన్నప్పుడు జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరు నిజాయితీతో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ శ్రీనివాస్ శర్మ, తహసిల్దార్లు సురేష్, కృష్ణయ్య, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వప్రాణకోటి హితంగా సాగాలి !

తిరుమల,సెప్టెంబర్16): సమస్తమూ శుభంగా సుఖంగా ఉండాలన్న అభిలాషను మన సనాతన ధర్మం ప్రస్ఫుటం చేస్తుంది. నలుదిశలా జ్ఞానకాంతులు ప్రసరించినప్పుడు, మనిషిలో ఆ తేజం ప్రతిఫలిస్తుంది. అటువంటి వికాసాన్నే అతడు ఆహ్వానించాలి. సానుకూల దృక్పథాన్ని అలవరచుకుంటే- మనసులో స్వార్థానికి, ద్వేషానికి తావు ఉండదు. కాలం ఇచ్చే అవకాశాల్ని అందిపుచ్చుకోవాలే తప్ప, సాటివారివి దోచుకోకూడదు. అదే విశ్వహిత కాంక్ష. సర్వ ప్రాణికోటికీ నేను మిత్రుణ్ని అని తెలిసినవాడు శాంతి పొందుతాడు' అని శ్రీకృష్ణ ఉవాచ. 'నాకు వారంతా తెలుసు' అనే అహంభావం కాదు,

# నిజాం కబంధ హస్తాల నుండి విముక్తి పొందిన రోజు

## తెలంగాణ విముక్తి కోసం అమరవీరుల త్యాగం మరువలేనిది

## తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు

## తుంగతుర్తి మండల వ్యాప్తంగా ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

తుంగతుర్తి, సెప్టెంబర్ 17,(ప్రజా జ్యోతి): నిజాం కబంధ హస్తాల నుండి హైదరాబాద్






సంస్థానం విముక్తి పొందిన రోజును తెలంగాణ విమోచన దినోత్సవం గా జరుపుకుంటున్నామని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండా ఆవిష్కరించగా,తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ గిరిధర్ రెడ్డి, సింగిల్ విండో కార్యాలయంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు జాతీయ జెండా ఆవిష్కరించారు. తెలంగాణ స్వేచ్ఛ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిజాంలా రాచరిక పాలన నుంచి విముక్తి పొంది భారతావనిలో హైదరాబాద్ సంస్థానం విలీనమైన రోజును రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవం గా నిర్వహిస్తుందని తెలియజేస్తూ మండల ప్రజలకు విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా ఎంతోమంది పోరాడి తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. వారి త్యాగాల తోనే తెలంగాణకు విముక్తి కలిగిందని గుర్తు చేశారు. తెలంగాణ అమరవీరుల స్ఫూర్తితోనే నేడు రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆశీస్సులతో దేశ ప్రగతిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సింగిల్ విండో వైస్ చైర్మన్ మోదం శ్రీలత ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,దేవాలయ చైర్మన్ ఎనగందుల సంజీవ, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండెం రామ్మూర్తి, పెద్ద బోయిన అజయ్, కొమ్ము జోహార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

## – హాజరైన సిజిఅర్ సంస్థ ప్రతినిధులు

గుండాల, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి): పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి



బాధ్యత అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.చంద్రకళ అన్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేశారు. బుధవారం పర్యావరణం పనులను సంస్థ ప్రతినిధి అసిస్టెంట్ డైరెక్టర్ అన్నమయ్య మరియు ఆదిత్య ఇన్ఫోసిస్ వారు హాజరై పనులను పరిశీలించి, విద్యార్థుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.చంద్రకళ సమావేశంలో మాట్లాడుతూ సంస్థ చేసిన వాటర్ హార్వెస్టింగ్ ఫిట్, మెడిసినల్ ప్లాంటేషన్, కంపోస్ట్ పిట్, కిచెన్ గార్డెన్ పనుల ఉపయోగం, విధానం విద్యార్థులకి తెలియజేశారు. రానున్న కాలంలో మొక్కలు పెంచని యెడల ఎంతో ప్రమాదం పొంచి ఉన్నదని, ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాల ప్రాంగణం, ఇంటి వద్ద, కుటుంబం చేత మిత్రులు, బంధువులకు తెలియజేసి వెల సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని అలా చేసినప్పుడే ప్రమాదం నుండి బయట పడవచ్చని అన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులు వలన పర్యావరణం కలుషితం అయి ఎన్నో రోగాల పాలు అవుతున్నమని,



దాని నుండి బయటపడాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఇంఛార్జి పి.నాగేష్, కో- ఆర్డినేటర్ బత్తుల గణేష్, ఫిజికల్ డైరెక్టర్ వి.కృష్ణవేణి, అధ్యాపకులు బాలరాజు, రామకృష్ణ, కె.రవి, అర్.భాగ్యలక్ష్మి, ఎం.కృష్ణయ్య, పి.ఝాన్సిరాణి, పి.రాణి, ఎండీ. నిజాం జి.శిరీష, ఎం.గంగాభవానీ, సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

## ప్రతి పంచాయతీల్లో జెండా ఆవిష్కరణ

చింతపల్లి సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమం చింతపల్లి మండలంలోని





ఘనంగా నిర్వహించారు.చింతపల్లి మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయలతో పాటు ప్రతి గ్రామపంచాయతీలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామపంచాయతీల్లో మాజీ సర్పంచిలతో కలిసి పంచాయతీ కార్యదర్శులు ఈ కార్యక్రమం నిర్వహించారు.పలువురు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత కిలకమైందని బానిస పాలన నుంచి విముక్తి జరిగిందన్నారు.ఎంతోమంది త్యాగల ఫలితంగా నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కలిగిందన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరులకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా పై ఆగ్రహించిన సబ్ కలెక్టర్

## ఆకస్మిక తనిఖీలో ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 17,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మండలంలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఆగ్రహించారు. మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామ శివారులో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను అడ్డుకున్నారు. అధికారిక పర్మిషన్,వేబిల్లు అడగటం తో డ్రైవర్ తెల్ల మొఖం వేయడంతో అక్రమంగా తరలిస్తున్నారని గుర్తించి తదుపరి





చర్యల కోసం పోలీసులకు అప్పగించారు. ప్రజల అవసరాల కోసం తక్కువ ధరకే నిరంతరం ఇసుక అందించేందుకు మిర్యాలగూడలో సాండ్ బజార్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇసుక అక్రమ రవాణాకు ఎవరు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ హెచ్చరించారు. సహజ వనరులను సంరక్షించడం లో ప్రజలు కూడా సహకరించాలని, అక్రమ కార్యకలాపాలపై అధికారులకు బాధ్యతగా సమాచారం అందజేయాలని కోరారు. ఆయన వెంట మిర్యాలగూడ డి.ఎస్.పి. కె రాజశేఖర్ రాజు, తహసిల్దార్ సురేష్ కుమార్, రూరల్ సీఐ పిఎన్ డి ప్రసాద్, ఎస్ఐ ఎం లక్ష్మయ్య ఉన్నారు.

# తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో స్పెషలిస్ట్ డాక్టర్లు

తుంగతుర్తి, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి): తుంగతుర్తి ప్రభుత్వాసుపత్రిలో వివిధ రకాల రోగాలకు సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉండడం హర్షించదగ్గ విషయమని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్



గుడిపాటి సైదులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దేశవ్యాప్త వైద్య ఆరోగ్య క్యాంపు ల నిర్వహణలో భాగంగా ఆసుపత్రి సూపర్డెంట్ నిర్మల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన 8 వ జాతీయ పోషణ మాస ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు తుంగతుర్తి ఏరియా హాస్పిటల్ నందు ప్రతిరోజు ఇక్కడికి వచ్చే వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన రోగులకు వ్యాధుల స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉండి వారికి వైద్య సదుపాయం అందిస్తారని తెలియజేశారు. ఇట్టి అవకాశాన్ని తుంగతుర్తి ఏరియా హాస్పిటల్ పరిధి నందు ఉన్న వివిధ మండలాల గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉపేందర్, డాక్టర్ మణిదీప్ డాక్టర్ వీణ,నర్సింగ్ సూపరిండెంట్ అరుణ,హెడ్ నర్స్ సువర్ణ,నర్సింగ్ ఆఫీసర్స్,పారా మెడికల్, స్టాఫ్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

## మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి పండ్లు కూరగాయల పంపిణీ

చిట్యాల సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి): భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75 వ జన్మదినం పురస్కరించుకొని చిట్యాల కనకదుర్గమ్మ కూడలిలో నల్గొండ జిల్లా కౌన్సిల్ మెంబర్ కూరేళ్ల శ్రీనివాస్



ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు సేవా కార్యక్రమాల్లో భాగంగా మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి పండ్లు కూరగాయలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన సేవా కార్యక్రమాలను అభివృద్ధి కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు పాల రవి వర్మ, పిల్లి రవి, ఉండ్రాటీ రాజు, చెరుకు జాని, పెరుమాండ్ల ప్రతిప్, గురిజ రాజు, అనుముల సందీప్, తంగళ్ళపల్లి భువనేశ్వర్, దాసరి శరత్, దాసరి సన్నీ, బర్రె శివ, అనిల్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

నిడమానూరు,సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి): నిడమనూరు మండలంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా



నిర్వహించారు. ఈసందర్భంగా నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ అంకతి సత్యం ,తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జంగాల కృష్ణయ్య, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో రమేష్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఉప్పు సురేష్ జాతీయ జెండాల ను ఆవిష్కరించారు.అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో,వివిధ కార్యాలయాల్లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,వంగాల అనిల్ కుమార్,పోలగాని పరుశురాం, గంగుల గురువయ్య, మన్నెం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# గౌండ్లగూడెంలో బోరు మోటార్ మంజూరు,ప్రారంభం

నిడమనూరు, సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి) :సోమవారిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గౌండ్లగూడెంలో 40 ఇండ్లకు త్రాగు నీరు సరఫరా కాకపోవడంతో త్రాగు నీటి కోసం గ్రామస్థులు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు పడుతుంటే స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు చెరక శ్రీను మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం కు సమాచారం అందించగానే వెంటనే నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి కు తెలియజేసి వెంటనే గౌండ్లగూడెంలో బోర్ బావిలో నూతన మోటార్ ముంజూరు చేయించారు. బుధవారం మోటార్ బోరుబావిలో మోటారును అమర్చిన నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమనికి కొండా శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కుమార్,చెర్క శ్రీను, మెరుగు శ్రీనివాస్ ,గ్రామప్రజలు తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



మోర్తాడ్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భముగా ఘనంగా వేడుకలను పురస్కరించుకొని బుధవారం జాతీయ జెండాను మండల కాంగ్రెస్ అధ్యక్షులు సోమా దేవరెడ్డి ఆవిష్కరించారు.ఆనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రేండ్లరాజారెడ్డి తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూలమాల వేశారు. తెలంగాణా రాష్ట్ర సాధనకై అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడెం గంగా ప్రసాద్ కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొౖరుపల్లి లింగారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టౌన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన
# దినోత్సవం జరిపిన ఐకెపి సిబ్బంది





ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్,17 ఇందల్వాయి మండల కేంద్రంలోని ఐకెపి. ఆధ్వర్యంలో తెలంగాణ దినోత్సవం సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరు నవీన్ గౌడ్ బుధవారం జాతీయ జెండాను మండల అధ్యక్షులు ఆవిష్కరించి తెలంగాణ తల్లికి. పూలమాలలు వేశారు. అనంతరం నవీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాదును నిజాం చెరువు నుండి విడిపించి. తెలంగాణలో విలీనం చేసినందుకు ఈరోజు ను జరుపుకుంటున్నామని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడటం జరిగింది అని తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన జరుగుతుంది. అని ప్రజలకు ఎప్పుడు సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో. ఐకెపి మండల అధ్యక్షురాలు శ్యామల. ప్రధాన కార్యదర్శి పుష్ప. ఏపీఎం. సునీత. సీసీ ఉదయ్. సీసీ రుణేంద్ర. సిసి స్వప్న సి ఏ రాధిక అటెండర్ సుజాత పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ
# ప్రజాపాలన దినోత్సవం జరిపిన సెక్రటరీ సింగోటం



ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్, 17 ఇందల్వాయి మండలంలోని గంగారం తాండ గ్రామపంచాయతీ పరిధిలో. పంచాయతీసెక్రెటరీ ప్రజాపల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం సెక్రెటరీ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధనకై. అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఆయన అన్నారు. ఎందరో మహనీయులు ఎందరో మహాత్ములు త్యాగపరితమే ఈ తెలంగాణని ఆయన గుర్తు చేశారు అప్పటి నిజాం కాలం నుండి హైదరాబాదులో నిజాం చెరువు నుండి విడిపించి తెలంగాణలో విలీనం చేసినందుకు ఈరోజు ను జరుపుకుంటున్నామని ఆయన అన్నారు ఈ ప్రజా పాలనలో. ఏ స్కీమైనా లబ్ధి పొందిన వారిగాన్ని లబ్ధి పొందని వారుగాని ప్రభుత్వ నుండి వచ్చే ప్రతీది కూడా పొందుకోవాలని. సింగోటం అన్నారు ఈ కార్యక్రమంలో మజీద్ పెద్దమనిషి కాజా పాషా. గంగన్న కారబర్ శీను సాయిలు పాల్గొన్నారుఖు

# విలేకరులపై విడిసి దాడులను ఖండిస్తున్నాం

– ఆర్మూర్ నవనాథపురం ప్రెస్ క్లబ్ల అధ్యక్షులు

– వార్త సేకరణకు వెళ్తే దాడి చేయడం పిరికితనం





ఆర్మూర్, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి) ఆర్మూర్, తాళ్ల రాంపూర్ లో జర్నలిస్టుపై దాడిని ఆర్మూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చౌల్ సందీప్, నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంజీవ్ పార్దెంతో పాటు సీనియర్ జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. జర్నలిస్ట్ పై దాడిని ఖండిస్తూ ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాలవియా, ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి, లకు వినతి పత్రాలు అందజేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు సందీప్, సంజీవ్ లు మాట్లాడుతూ వార్త సేకరణ కోసం వెళ్లిన జర్నలిస్ట్ పై కొందరు వ్యక్తులు వీడిసి ముసుగులో దాడి చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. జర్నలిస్టులపై దాడులు చేస్తే ఇకపై సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులు సైతం దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పద్మయ్య, రాజేశ్వర్ గౌడ్,పుట్టి మురళి, సాత్పుతే శ్రీనివాస్, నరేందర్, జాన గౌడ్, జాన రమేష్,క్రాంతి, సుదర్శన్,రాజేష్, చరణ్ గౌడ్, మహేష్, గణేష్ గౌడ్, శ్రావణ్, రాజేందర్,చక్రధర్, దినేష్, శ్రావణ్, సాయి,కిరణ్, సాజీద్ తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండలో ప్రజాపాలన దినోత్సవం







నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 17 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించారు.ఎంపీడీఓ ఎమ్మార్వో కార్యాలయం పోలీస్ స్టేషన్, గ్రామపంచాయతీ,గ్రంథాలయం ఐకేపీ సెంటర్ లో జాతీయ గీతం తో పాటు తెలంగాణ గీతాన్ని పాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి, ఎమ్మార్వో ఆర్ రవీందర్ రావు, ఎస్సై జె రామకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ వినీల్, వి కిషన్, కాంగ్రెస్ నాయకులు మండల బీసీ సెల్ అధ్యక్షుడు గ్యామ శోభన్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అసిఫ్, గ్రామ శాఖ అధ్యక్షుడు దిగంబర్, విడిసి చైర్మన్ ఇందూరు స్వామి, వైస్ చైర్మన్ ఎదురు గట్ల రామస్వామి గౌడ్, కుమ్మరి లక్ష్మణ్, సభ్యులు చెరుకుపల్లి భూమిరెడ్డి, ఎంఎన్ ముషీర్, వంచ జీవన్ రెడ్డి, పెంట మీద రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి





నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 17( ప్రజా జ్యోతి) విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సిరికొండలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా సుంకం శ్రీనివాస్ జండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి జరుపుకుంటున్నామని అన్నారు. పంచభూతాలు ఏ దేవుడు లేకున్నప్పుడు విరాట్ విశ్వకర్మ ఉన్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు సుంకం శ్రీనివాస్, కమ్మరి బ్రహ్మయ్య, కమ్మరి రమేష్, వడ్ల రవి, వడ్ల రాజేశ్వర్, కమ్మరి భాస్కర్, కమ్మరి రాజేందర్, కమ్మరి భాను, కమ్మరి ప్రవీణ్, కమ్మరి రవి, కమ్మరి మహేష్ తదితరులున్నారు.

## జాతీయ సమైక్యత దినోత్సవం
# సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం

– బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశానుసారం





కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 17. (ప్రజాజ్యోతి) కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ మరియు బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్ ఆదేశానుసారం బుధవారం ఉదయం 10 గంటలకు కామారెడ్డి నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఇట్టి జాతీయ జెండా ఆవిష్కరణ ను బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జాతీయ జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం





బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17 ంబీబీపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్ర ఉదయ్ కుమార్ జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి పూర్ణచంద్ర కుమార్ మాట్లాడుతూ మండల ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా మండలంలో ఆయా గ్రామ పంచాయతీల ఆవరణలో మండల రెవెన్యూ కార్యాలయంలో, మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో మరియు వివిధ శాఖల కార్యాలయాలలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్, ఎంపీ ఓ అబ్బా గౌడ్, మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్, బిబిపేట్ గ్రామ సెక్రెటరీ రమేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి రాఘవేంద్ర, వివిధ శాఖల అధికారులు, మరియు వివిధ పార్టీల అధ్యక్షులు మరియు పుర ప్రముఖులు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం తెలంగాణ
# రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డోంగ్లీ శ్రీనివాస్ నియామకం



బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డోంగ్లీ శ్రీనివాస్ ని నియమిస్తూ నియామక పత్రాన్ని మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్ అందజేశారు ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ పటేల్ , మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్ ,మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంత శివకుమార్ పటేల్ , మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్రం సంజీవ్ పటేల్ , మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఇమ్మిడిశెట్టి మోహన్ పటేల్ , మున్నూరు కాపు యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాద క్రాంతి పటేల్ ,మున్నూరు కాపు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామల లవ కుమార్ పటేల్ , మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యదర్శి ఆశనేని తిరుపతి పటేల్ పాల్గొన్నారు.

# రాజంపేటలో బస్సులు బస్టాండ్ వద్దే ఆగాలని డిమాండ్

రాజంపేట సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ఆర్టీసీ బస్సులు ఆగక, ప్రధాన చౌరస్తా వద్ద ఆపడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్టాండ్ వద్దనే బస్సులు ఆగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన కుంబాజి నరేష్ చారి, మాట్లాడుతూ, ప్రధాన చౌరస్తాలోని డైలీ మార్కెట్, వారం సంతల కారణంగా రద్దీ అధికంగా ఉంటుందని, ఇరుకైన ప్రదేశంలో బస్సులు ఆగడం వల్ల ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే కొన్ని చిన్న చిన్న ప్రమాదాలు జరిగినట్టు గుర్తు చేశారు. అదనంగా, బస్సులు బస్టాండ్ వద్ద ఆగక ప్రధాన చౌరస్తాలో ఆగిపోవడం వల్ల ప్రజలకు తలదాచుకోవడానికి చోటు లేక వర్షంలో తడుస్తూ ప్రయాణించాల్సి వస్తోందని, వర్షాకాలంలో మరింతగా ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్టాండ్ వద్దనే ఆర్టీసీ బస్సులు ఆగేలా చూడాలని, కామారెడ్డి డిపో మేనేజర్ తక్షణమే స్పందించి ప్రయాణికులకు సరైన సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఖ



## కమ్మర్‌పల్లిలో ఆరోగ్య మహిళ
# శక్తివంతమైన కుటుంబము



కమ్మర్ పల్లి సెప్టెంబర్ 17,ప్రజా జ్యోతి. కమ్మర్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లో ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబము కార్యక్రమము ను నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ నర్సింహా స్వామి తెలిపారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నటువంటి మహిళల రోగులకు , వైద్య పరీక్ష లు చేశారు. పరీక్షలుచేసి తగిన సూచనలు చేశారు రక్త పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ రమేష్, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ గీత సిబ్బంది రమణ, మారుతి,పద్మ లత మహేందర్, శరత్, పాల్గొన్నారు.


## గోప్య తాండ
# గ్రామపంచాయతీ పనులు వేగవంతం



నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 17 (ప్రజా జ్యోతి) సిరికొండ మండలం గోప్య తాండ గ్రామపంచాయతీ బిల్డింగ్ పనులు ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి సహకారాలతో బిల్డింగ్ పనులను మొదలుపెట్టారు. గ్రామపంచాయతీ బిల్డింగ్ త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించడంతో గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రశాంత్ పర్యవేక్షించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు సంతోష్ నాయక్ మైనార్టీ అధ్యక్షుడు కరీం కారప్ప రామచంద్ర తదితరులు ఉన్నారు.

## జాతీయ జెండా
# ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ ఎం రాజేష్ చంద్ర





కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 17. (ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ఐపీఎస్ ఈ కార్యక్రమంలో ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి ఐపిఎస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి.శ్రీధర్, ఇన్స్పెక్టర్ లు రామన్, జార్జ్, శ్రీనివాస్,ఆర్.ఐ లు సంతోష్ కుమార్, నవీన్, క్రిష్ణ, ఎస్.ఐ లు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముధం స్వామి గ్రామస్థుల ఘన సన్మానం



రాజంపేట సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) రాజంపేట మండలంలోని పొందుర్తి గ్రామానికి చెందిన ముధం స్వామి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా బుధవారం గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజు, మాజీ సర్పంచ్ గంగ కిషన్, మాజీ ఎంపిటిసి బాలరాజ్ గౌడ్, గ్రామస్తులు రాములు, బాబు, సురేష్, గంగాధర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల కృషి వల్లే గ్రామ విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని గ్రామ పెద్దలు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

రాజంపేటలో జాతీయ పతాకావిష్కరణలు



రాజంపేట సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రాజంపేట మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో జాతీయ పతాకాన్ని ఘనంగా ఎగుర వేశారు. మండల కార్యాలయంలో తహశీల్దార్ జానకి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బాలకృష్ణ జెండా ఎగరేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ రాజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు ఈ కార్యక్రమాల్లో పాల్గొని దేశభక్తి గీతాలను ఆలపించారు.

## నాలా చెరువు రామా గౌడ్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

– లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం




**వెల్దుర్తి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17** సెప్టెంబర్ 8, 2025న జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా నర్సాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో "లయన్స్ క్లబ్ సభ్యులు రాఘవేంద్రరావు, డాక్టర్ రామకృష్ణారెడ్డి, బుచెష్ యాదవ్, అశోక్, జైపాల్, నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మంగల్ పర్తి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాలాచెరువు రామా గౌడ్ ను సన్మానించారు. అనంతరం అవార్డు గ్రహీత రామా గౌడ్ మాట్లాడుతూ సన్మానించిన లైన్స్ క్లబ్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవం తన తల్లిదండ్రులకు, గురువులకు, చెందిందని, ఇకపై విద్యార్థుల భవిష్యత్తు కోసం మోటివేషన్, కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ మిత్రులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం

– జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి

– ఘనంగా జాతీయ సమైక్యతాదినోత్సవ వేడుకలు



**మెదక్ (ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 17:** తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజలందరికీ తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం అని అన్నారు. రాచరిక వ్యవస్థలో నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి సమైక్యమైన రోజు కాబట్టి జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తున్నాం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. భారతదేశ బౌగోళిక నిర్మాణంలో తెలంగాణ భాగం పంచుకున్న ఈ రోజును జాతీయ సమైక్యతా దినంగా మనం ఘనంగా జరుపుకుంటున్నామని, తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడం కోసం ఆనాటి యావత్ సమాజం ఉద్యమించిందని, ఆనాటి అపూర్వ ఘట్టాలు జాతి జీవనంలో నిరంతరం సజీవంగా నిలిచిపోయాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, సుంకయ్య, సలాం, మయ మల్లేశం, మెదక్, హవెలిఘనపూర్, శంకరంపేట్ ఆర్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, పట్లోరి. రాజు, నాయకులు లింగ రెడ్డి, కిష్టయ్య, మార్గం. ఆంజనేయులు, మోచి. కిషన్, సాదిక్ అలీ, చంద్రశేఖర్ గౌడ్, మధు, పాపయ్య, మహమ్మద్ హుస్సేన్, పెరికే. కిషన్, నియోజకవర్గంలోని మండల నాయకులు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, బిఆర్ఎస్వి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని బొడ్మట్ పల్లిలో గ్రామ పంచాయతీ సెక్రటరీ కే.మౌనిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఎప్పుడు గుర్తుండిపోయే రోజు ఏళ్ల తరబడి నిజాం పాలనలో ఉన్న తెలంగాణ నిరంకుశత్వాన్ని తెంచుకొని ప్రజాస్వామ్యంలో కలిసిన రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ సంఘం అధ్యక్షులు కలాలి భూపాల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంకర భరత్ భూషణ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఘటంగారి ఈశ్వరప్ప, రిటైర్డ్ పోస్ట్ మెన్ అందోల్ కిష్టయ్య, గంగమొల్ల శంకరయ్య, కాసాల కృష్ణ ,అందోల్ నర్సింలు, చాకలి పాండు, కాసాల అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం





**వెల్దుర్తి ప్రజాజ్యోతి సెప్టెంబర్ 17** వెల్దుర్తి మండలంలో ప్రభుత్వ కార్యాలయంలో బుధవారం తెలంగాణ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉమాదేవి, తహసిల్దార్ కార్యాలయంలో బాలలక్ష్మి జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, ఆర్ఐ నర్సింగరావు, అధికారులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని

## జాతీయ జెండా ఆవిష్కరించిన ఎస్సై మధుసూదన్ రెడ్డి ఎస్



**కల్హేర్. 17. సెప్టెంబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేరులోని స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కల్హేర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై మధుసూదన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో కూడా ఆయా అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రతి ఒక్కరికి కబంధహస్తాలతో విముక్తి పొందిన దినం. నీటి సూదినాన్ని ప్రజాపాల దినంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, బుచ్చయ్య, కానిస్టేబుళ్లు ప్రవీణ్, తుకారాం, రవి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



**రేగోడ్ ప్రజా జ్యోతి( 17 సెప్టెంబర్2025)** మండల కేంద్రంలో అన్ని గ్రామాల్లో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు అన్ని ప్రభుత్వ, పంచాయతీ కార్యాలయలో పతాకావిష్కరణ నిర్వహించారు గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఇరిగేషన్ ఏఈ నందకిషోర్ చేతుల మీదగా పతాకావిష్కరణ నిర్వహించారు కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ అరుణ్ కుమార్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకరప్ప మండల కో ఆప్షన్ సభ్యులు చోటు మియా మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాల చెరువు రాధా కిషన్ మాజీ సర్పంచ్ బాదనపల్లి నర్సింహులు మాజీ ఎంపిటిసిలు రామ గౌడ్, గొల్ల నరసింహులు వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాచోటి సుభాష్ వార్డ్ మెంబర్ హరీష్ కుమార్ మండల యువ నాయకులు పూర్ణచందర్ పట్లోళ్ల శివకుమార్ సతీష్ గౌడ్ దత్తు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులు సృష్టికర్త విశ్వకర్మ

– విశ్వకర్మ విగ్రహంను భాగ్యనగర ట్యాంక్ పై నెలకొల్పాలి – మండల అధ్యక్షులు వడ్ల ప్రభాకర చారి



**కొల్చారం (ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 17 :** లోకంలో సృష్టి శక్తి, నిర్మాణ వైభవం, శిల్పకళ, వాస్తుశాస్త్రం %–% ఇవన్నీ ఆయన కృప ప్రసాదమేనని మండల అధ్యక్షులు ప్రభాకర్ చారి స్పష్టం చేశారు. మండల కేంద్రం అయిన కొల్చారం లో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం భాద్రపద మాస శుక్ల తృతీయన విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. శ్రీ విశ్వకర్మ మహర్షి దేవశిల్పి, విశ్వనిర్మాతగా ప్రసిద్ధి చెందారు. విశ్వకర్మ మహర్షి స్వర్గం, ద్వారక, హస్తినాపురం వంటి అనేక అద్భుత నగరాలను నిర్మించినవారని పురాణాలు చెబుతున్నాయి. ఆయన స్మరణతో ప్రతి కర్మలో నైపుణ్యం, సృజనాత్మకత, శ్రద్ధ కలుగుతుందని నమ్మకం. ఈ జయంతి సందర్భంగా కొల్చారం గ్రామం లో విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహించటం జరిగింది, మండల అధ్యక్షులు వడ్ల ప్రభాకర్ చారి మరియు గ్రామ అధ్యక్షులు కమ్మరి దుర్గపతి చారి మాట్లాడుతూ...మనమందరం శ్రమను గౌరవిస్తూ, పనిని పూజలాగా భావిస్తూ, నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని సంకల్పం చేసుకుందాం. విశ్వకర్మ ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో శ్రేయస్సు, సృజనాత్మకత, సమృద్ధి నిండాలని కోరుకుంటున్నాం అని చెప్పారు, అలాగే విశ్వకర్మ విగ్రహం ను భాగ్యనగర ట్యాంక్ పై నెలకొల్పాలని తెలిపారు, విశ్వకర్మ జయంతి అంటే కేవలం ఒక కులానికి కాకుండా యావత్ ప్రపంచాన్ని సంబంధించింది అని అందరూ జయంతి ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు, అలాగే జగతికి సృష్టికర్మ అయినటువంటి విశ్వకర్మ జయంతి రోజును సెలవు దినం గా ప్రకటించి ప్రభుత్వమే అధికారికంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలను జరపాలని కోరడం జరిగింది , ఈ కార్యక్రమంలో లో గ్రామ విశ్వకర్మ సభ్యులు కమ్మరి దశరథం చారి, వడ్ల నర్సింలు చారి, వడ్ల కృష్ణమూర్తి చారి,వడ్ల సిద్దయ్య చారి,వడ్ల వీరస్వామి చారి, వడ్ల బ్రహ్మం చారి, కమ్మరి హరీష్ చారి, వడ్ల ఎల్లయ్య చారి, కమ్మరి అశోక్ చారి, కమ్మరి శ్రీహరి చారి, కమ్మరి ఈశ్వర్ చారి, కమ్మరి లక్ష్మణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరా తనిఖీ

– జిల్లా వ్యవసాయ అధికారి కే శివప్రసాద్



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో గల కొండాపూర్ సొసైటీ కేంద్రంలో యూరియా పంపిణి ని జిల్లా వ్యవసాయ అధికారి బుధవారం కే.శివప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎరువులు, విక్రయించినప్పుడు రైతులకు కచ్చితంగా రసీదును ఇవ్వాలని అన్నారు. ఎరువులని ఎక్కువ ధరలకి అమ్మకూడదని. స్టాకు బోర్డుపై వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ పొందుప రచాలని తెలిపారు. అనంతరం బిల్ బుక్కులు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. అలాగే పత్తి,వరి పంటలను పరిశీలించారు. యూరియా ను మొతదుకు మించి వాడకూడదని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట లక్ష్మి, మండల వ్యవసాయ శాఖ అధికారి గణేష్ సొసైటీ సి ఈ ఓ సిరాజ్,ఏఈవో ప్రేమ్ రాజ్ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోదీ 75వ పుట్టినరోజు వేడుకలు

– భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**వెల్దుర్తి ప్రజాజ్యోతి సెప్టెంబర్ 17** దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మోడీ దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కోసం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవస్థానం లో స్వామివారికి అభిషేకం అర్చన, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నర్సాపూర్ నియోజకవర్గం హత్నూర మండలంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని పార్టీ నాయకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పడిగదాసు,సీనియర్ నాయకులు కర్రెవెంకటేశం, ప్రధాన కార్యదర్శి మల్లేశం గౌడ్, మాజీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు కుస్తి బాలకిషన్, బూత్ అధ్యక్షులు కొండి రమేష్, రంజిత్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, బాబు వినయ్ మరియు విక్రమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో చికిత్స కొరకై 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి

– టీజీఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని సైదాపూర్ గ్రామానికి చెందిన మాల అరుణ కు ఆరోగ్యం బాగాలేక ఆస్పత్రిలో చూయించుకోవడానికి డబ్బులు లెనందున ఈ విషయం తెలుసుకున్న టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందించి నిమ్స్ హాస్పత్రిలో చికిత్స చేయించుకోమని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలెవరు రోగాల బారిన పడద్దన్నారు. ఆరోగ్యం బాగాలేక ఆస్పత్రిలో చూయించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడే వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని నిర్మల జగ్గారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, కొండాపూర్ మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, గొల్లపల్లి మాజీ సర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షులు హాజీ పటేల్, పార్టీ నాయకులు ఉన్నారు.

## పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** ఈ ఏడాది తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడంలేదని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తన పెద్ద కుమారుడు దివంగత గూడెం విష్ణువర్ధన్ రెడ్డి మరణం అనంతరం పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవద్దని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 19న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, కార్యకర్తలు నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గం వ్యాప్తంగా ఎటువంటి వేడుకలు నిర్వహించవద్దని.. ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని కోరారు. కుల మతాలకు అతీతంగా.. నియోజకవర్గ అభివృద్ధి కోసం భగవంతుని ప్రార్థించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తన పుట్టినరోజున సన్నిహితులతో కలిసి తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోనున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ ప్రజల అభిమానం, ఆప్యాయత, ఆశీర్వాదాలు ఎల్లప్పుడు తనపై ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

### కొండముచ్చుల దాడిలో గాయపడ్డ బాధితులకు ప్రభుత్వం బాధ్యత వహిస్తూ నష్టపరిహారం అందించాలి

– జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలో ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోయింది వెంటనే పూర్తిగా చెత్తను తొలగించాలి

– ప్రజలు తమ ఇష్టారిథిగా ఎక్కడపడితే అక్కడ చెత్త వేయుచున్నారు ఇలా పాడవేయ కుండా ప్రజలను చైతన్య పరచాలి

– పి రాములు నేత జాగో తెలంగాణ వ్యవస్థాపకులు



**జహీరాబాద్, సెప్టెంబర్ 17( ప్రజా జ్యోతి న్యూస్ )**పట్టణంలో మురికి కాలువలలో నిండుగా మురికి పేరుకుపోవడంతోని విపరీత మైన దోమలు ఏర్పడి ప్రజలకు డెంగు మలేరియా లాంటి వ్యాధులు సోకుతున్నాయి వెంటనే వీటిని నిర్మూలించాలి మురికి కాలువలు నిండుకుండ లాగా తయారైనాయి మురికి కాలువలు పూర్తిగా పైకప్పులతో మూసి వేయబడ్డాయి వాటిని తొలగించి మురికి కాలువలు శుభ్రం చేయించాలి. పురపాలక సంఘం అధికారులు ప్రత్యేక పరిపాలన అధికారి జహీరాబాద్ పట్టణ పురవీధులను పరిశీలించాలి. పట్టణంలో గత నాలుగు రోజులుగా వేరువేరు స్థలాల వద్ద కొండముచ్చులు ప్రజల మీద దాడి చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. ఈ దాడిలో శాంతినగర్ హమాలీ కాలనీ రాంనగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీలలో దాదాపుగా పది మందిపై అనగా మారుతి రావు సిద్దు శాంతా బాయి శంకర్ లక్ష్మి శంకరమ్మ జీవరత్నం పై కొండముచ్చులు దాడి చేసి తీవ్రంగా గాయ పరిచాయి. గాయపడ్డ చాలామంది నిరుపేద లు ఉన్నారు. రోజువారి కూలీలు ఉన్నారు. వృద్ధులు ఉన్నారు. వీరందరినీ దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తగు నష్టపరిహారాన్ని చెల్లించాలని సవినయంగా బాధితుల పక్షాన పి.రాములు నేత జాగో తెలంగాణ వ్యవస్థా పకులు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ ఘటనపై జాగో తెలంగాణ వ్యవస్థాపకులు పి. రాములు నేత మాట్లాడుతూ మూగజీవాలు ఈ రకంగా పట్టణంలో చేరి దాడి చేయడానికి తగు కారణం చూస్తుంటే జహీరాబాద్ పట్టణం ఎక్కడ చూసినా మురికితో నిండిపోయి ఉండడం కనబడుతుంది. వాస్తవానికి జహీరాబాద్ పట్టణంలో పూర్తిస్థాయి చెత్త సేకరణ కార్యక్రమం జరగడం లేదు. పురపాలక సంఘం అధికారులు ప్రజలకు ఎక్కడపడితే అక్కడ చెత్తను తినుబండరాలను పార వేయ కుండా ఈ రకంగా పారవేసే వారి గురించి పురపాలక సంఘం అధికారులు ప్రత్యేకంగా చర్యలు చేపట్టకపోవడం ప్రధాన కారణంగా కనబడుతుంది పురపాలక సంఘం పరిధిలో ఎక్కడ చూసినా విపరీతమైన చెత్త పేరుకు పోయి ఉన్నది మురికి కాలువలు మురికితో నిండుకుండలాగా తయారై పోయాయి ఏ మూలమలుపులో చూసినా కూడా తిను బండారాలతో కూడిన చెత్త పేరుకుపోయి ఉంది దీనిని ఆసరా చేసుకొని వీధి పందులు వీధి కుక్కలు కొండముచ్చులు పశువులు ప్రజల నివాసాల మధ్య చేరిపోయి అనేక రకాలుగా ప్రజలకు ఇబ్బంది పెడుతున్నాయి ఇకనైనా పురపాలక సంఘం అధికారులు ప్రత్యేక పాలన అధికారి స్థానిక సంస్థల జిల్లా అధికారి జాయింట్ కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి రాబోయే దసరా దీపావళి పండుగల సందర్భంగా జహీరాబాద్ లో పేరుకుపోయిన చెత్తాను పూర్తిగా తొలగించి ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా ప్రజలను చైతన్య పరచాలని ఇలాంటి కార్యక్రమం పురపాలక శాఖ తీసుకుంటే మా వంతు సహకారంగా మేము కూడా కార్యక్రమంలో పాల్గొంటామని తెలియజేస్తున్నాం అదేవిధంగా అడవి శాఖ వారికి బాధితులను ఆదుకోవాలని తెలపగా అందుకు సానుకూలంగా స్పందించిన సంగారెడ్డి జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారి ఆదేశాల మేరకు జహీరాబాద్ అటవీశాఖ సిబ్బంది బాధితులను కలిసి వారి వివరాలను సేకరించారు మాశాఖ తరపు నుండి బాధితు లకు వారికి జరిగిన నష్టాన్ని పరిశీలించి ప్రభుత్వం చే పరిహారం ఇప్పించడం జరుగు తుందని జహీరాబాద్ అటవీ శాఖ అధికారు లు బాధితులతో వారి పక్షాన ఉండి పోరాడు తున్న జాగో తెలంగాణ నాయకులకు తెలిపారు. కార్యక్రమంలో జహీరాబాద్ అటవీ శాఖ అధికారులు పి. కృష్ణమ్మ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జి. కిరణ్ కుమార్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బీట్ ఆఫీసర్లు గంగాభవాని భాస్కర్ నిజాముద్దీన్ సంజీవ్ జాగో తెలంగాణ నాయకులు మహమ్మద్ ఇమ్రాన్ మాదినం శివప్రసాద్ గొల్లమల్లు కాలనీవాసులు సిహెచ్ సంతోష్ సిహెచ్ జగదీష్ జామ్ రాజ్ కుమార్ నారాయణపేట రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

తాండూర్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలు పట్టణంలోని విజయ విద్యాలయ ఉన్నత పాఠశాల యందు (వివి హెచ్ఎస్)లో పాఠశాల



ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో బుధవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష నెరవేరిందని తెలియజేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే ప్రజలకు నిజమైన స్వేచ్ఛయుతమైన పాలన వచ్చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగిస్తున్న ప్రజా పాలనతో తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిందన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం జరుపుకుంటున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ కళ, చెన్ వీరయ్య, మల్లారెడ్డి, స్థానిక ఉపాధ్యాయులు,విద్యార్థులు ప్రజా ప్రతినిధులు, పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి ఆద్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

పరిగి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) : తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా రూఫా న్ పెట్ గ్రామంలో స్థానిక



నాయకులతో కలిసి మండల అధ్యక్షురాలు నీరటి అనుసుయా శ్యామ్ సుందర్, అసెంబ్లీ కన్వీనర్ ఐ. నర్సింహ, బూత్ ఇంచార్జ్ యం నరేశ్, వెంకటేష్, అంజి, వెంకట్, జగన్, అనంత రాములు, నవీన్ బిజెపి కార్యకర్తలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర, రూఫా న్ పెట్ గ్రామంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఉభయ పాఠశాలల జాతీయ



జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ ఐ. నర్సింహ మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వానికి చరమగీతం పాడి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ, స్వతంత్యాలను సాధించి పెట్టిన అమరవీరులను స్మరించుకుంటూ ఆనాడు బ్రిటిష్ పాలన ముగిసిన తర్వాత దేశం 543 సంస్థానాలుగా విడిపోయిన క్లిష్ట సమయంలో, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వాటిని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేసి దేశాన్ని ఏకం చేశారు.నాటి దుష్ట నిజాం విలీనానికి నిరాకరించినప్పుడు, నెహ్రూ వెనకడుగు వేసినా, కానీ పటేల్ ధైర్యంగా ముందుకు వెళ్లి 1948 సెప్టెంబర్ 17న "ఆపరేషన్ పోలో" చేపట్టి తెలంగాణ ప్రజలకు నిరంకుశ నిజాం రజాకార్ల నుండి విముక్తి కల్పించారని,ఈ చారిత్రక రోజును, ఈ మహనీయుడిని మనం ఎల్లప్పుడూ గుర్తించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు బాలయ్య, రామ ఆంజనేయులు, గ్రామ్ పంచాయతీ కార్యదర్శి సంతోష, విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

కొడంగల్, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి, జాతిపిత మహాత్మా గాంధీ మరియు రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలను అర్పించి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, హైదరాబాద్ సంస్థానాన్ని భారత బిస్మార్క్ అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో ఆపరేషన్ పోలో అను సైనిక చర్య ద్వారా ఇండియన్ యూనియన్ లో విలీనం చేయబడడం సెప్టెంబర్ 17 ప్రత్యేకత అని, నిజాం నిరంకుశత్వానికి, జమీందారీ విధానానికి, రజాకార్ వ్యవస్థకు వ్యతిరేకంగా జల్, జమీన్, జంగల్ మాదే అంటూ సాయుధ పోరాటం నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు ప్రాణాలను అర్పించిన వేలకొలది తెలంగాణ అమర వీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ అని తెలిపారు. ప్రతి ఒక్కరూ తెలంగాణ అమర వీరుల స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# రెండు వందల కోట్లతో రోడ్ల అభివృద్ధి

### తాండూర్ వికారాబాద్ రోడ్డు నిర్మాణానికి రూ 101 కోట్ల నిధులు
### త్వరలోనే బైపాస్ రోడ్డు నిర్మాణం పనులు పూర్తిచేస్తాం
### రహదారుల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్

తాండూర్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి : తాండూర్ నియోజకవర్గంలోని రోడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ద్వారా రెండు వందల కోట్లకు పైగా నిధులు మంజూరు అయ్యాయని తాండూర్ సబ్ డివిజన్ రహదారుల శాఖ డిప్యూటీ ఎగ్జిటివ్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్ వెల్లడించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు నుంచి అనంతగిరి గుట్టల వరకు నాలుగు వరుసల రోడ్డు నిర్మాణానికి గాను రూ.101 కోట్ల నిధులు విడుదల అయ్యాయని చెప్పారు. అదేవిదంగా తాండూరు పట్టణం విలియం మూన్ పాఠశాల నుండి అంతారం బైపాస్ రోడ్డు వరకు రూ 15 కోట్ల నిధులతో సుమారు 3.5 కిలోమీటర్ల మేరకు రెండు వరసల రోడ్డు నిర్మాణంతోపాటు సెంటర్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. యాలాల మండలం అగ్గనూర్ గ్రామపంచాయతీ పరిధి (లక్ష్మీ నారాయణపూర్) చౌరస్తా నుండి బషీరాబాద్ మండల కేంద్రం, అలాగే మైల్వార్ గ్రామం వరకు రూ రూ.68 కోట్ల నిధులు మంజూరయ్యాయని చెప్పారు. బషీరాబాద్ నుంచి తాండూర్ మండలం కరన్ కోట్ గ్రామం వరకు డబుల్ లైన్ రోడ్డు నిర్మా ణానికి గాను రూ.30 కోట్లు మంజురైనట్లు చెప్పారు. తాండూరు పట్టణం కొడంగల్ రోడ్డు నుండి గౌతాపూర్ వరకు 4కి.మీ. బీటీ రోడ్డును నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం కోసం రూ.25 కోట్లు మంజూరు అయ్యాయని చెప్పారు.ఇట్టి పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం రూ.2 కోట్ల నిధుల మేరకు మాత్రమే పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. లి గౌతాపూర్ నుంచి కరన్ కోట్ వరకు 5 కి.మీ రోడ్డు కోసం రూ.8 కోట్లు మంజూరు కాగా అగ్రిమెంట్ గడువు పూర్తయినా పనులు పూర్తి కాలేదన్నారు. త్వరలోనే బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు కూడా పూర్తి చేయనున్నట్లు చెప్పారు.

## కమ్యూనిస్టులే తెలంగాణ సాయుధ పోరాట వారసులు

కొడంగల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి న్యూస్ : కమ్యూనిస్టులే తెలంగాణ సాయుధ పోరాటానికి వారసులు అని సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్ అన్నారు, బుధవారం కోడంగల్ లోని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ పార్టీ జెండా ను నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని అన్నారు, నిజం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించింది కమ్యూనిస్టులేనన్నారు,ఆ పోరాటాన్ని హిందూ ముస్లింల మధ్య జరిగిన గొడవగా బీజేపీ పార్టీ వక్రీకరిస్తుందని ఆరోపించారు, 4500 మంది కమ్యూనిస్టు అమరుల రక్తతర్పణంతో నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కలిగిందని, అయితే హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేసినప్పటికీ కమ్యూనిస్టులు బలోపేతం కాకుండా నాటి నెహ్రూ, పటేల్ సేనలు ఇక్కడి కమ్యూనిస్టులపై యుద్ధం ప్రకటించినట్లు చెప్పారన్నారు,
బ్రిటిష్ ముష్కరుల పాలన నుండి భారతదేశానికి ఆగస్టు 15, 1947 న స్వాతంత్ర్యం వచ్చినప్పటి హైదరాబాద్ సంస్థాన నిజాం నవాబు తమ ఆధీనంలో పెట్టుకుని హైదరాబాద్ ప్రత్యేక దేశంగా పాలన సాగిస్తూ దొరలు, దేశముఖ్ లు, జమిందార్ లు, జాగీర్దార్లు, రజాకార్లతో తెలంగాణ ప్రజలను పన్నుల రూపంలో చిత్రహింసలకు గురి చేస్తున్న రోజుల్లో పుచ్చలపల్లి సుందరయ్య,బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణ రెడ్డి, మాక్ధూమ్ మోహినోద్ధిన్, భీమ్ రెడ్డి నరసింహారెడ్డి తదితర కమ్యూనిస్టు నాయకులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు,దున్నేవాడికే భూమి ఇవ్వాలని 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనత కమిస్టులకు ఉ ందన్నారు,చరిత్ర చెరిపేస్తే పోయేది కాదని కమ్యూనిస్టుల నాయకత్వంలో 4500 మంది అమరుల ప్రాణత్యాగం తో నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు, ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ తోపాటు కొన్ని పార్టీలు ఈ చరిత్రను వక్రీకరిస్తున్నాయని, హిందూ, ముస్లింల గొడవగా, వల్లభాయ్ పటేల్ సైనిక చర్యతో భారతదేశంలో హైదరాబాద్ ను విలీనం చేశారని తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు మండిపడ్డారు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న అమరులను స్మరించుకుంటూ వారి పోరాట స్ఫూర్తితో పాలక ప్రభుత్వాల విధానాలపై పోరాటాలు నిర్వహించాలన్నారు, ముఖ్యంగా ప్రస్తుత రాజకీయాలు భ్రష్టు పట్టిపోగా, రాజకీయ కాంక్షతో బజారున పడి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు, ఈ కార్యక్రమంలో లాలయ్య. బాబ్యా నాయక్. శంకర్ నాయక్. అశోక్. హుస్సేన్. రాజు నాయక్. పాషా. ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా సాయుధ పోరాటాన్ని బీజేపీ చేస్తున్న అబ్బద్ధపు ప్రచారాన్ని అడ్డుకుందాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి)** తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవం సందర్భంగా నేడు జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయం వద్ద జాతీయ జండా ను



ఎగురవేసి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ 1947 ఆగష్టు 15న దేశానికి స్వతంత్రం వస్తే, హైదరాబాద్ సంస్థానాని పరిపాలిస్తున్న నిజామ్ రాజు భారత దేశంలో కలవకుండా స్వాతంత్ర దేశంగా ప్రకటించుకుంటే నాటి ప్రభుత్వం స్పందించలేదని, దాన్ని ఆసరా చేసుకొని ఇక్కడ రజాకార్ సంస్థను ఏర్పాటు చేసుకొని హైదరాబాద్ ప్రజలను పట్టి పిడించుకుంటూ,ప్రజల మాన ప్రాణాలను దోచుకుంటున్నారు పిడిస్తున్న సందర్భంలో నాటి కమ్యూనిస్టు నాయకులు రావి నారాయణ రెడ్డి,బద్దం ఎల్లారెడ్డి,మక్దుమ్ మోహినూద్దీన్ లు నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా ప్రజలను సాయుధ పోరాటాన్ని నిర్వహించని ప్రకటన చేసి ప్రజల చేత తుపాకులు పట్టించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ కి ఉందన్నారు.
కానీ నేడు బీజేపీ,ఆర్ ఎస్ ఎస్ లు సాయుధ పోరాట చరిత్రను చెప్పకుండా కేవలం వల్లభాయ్ పటేల్ సైన్యం వల్లే తెలంగాణా భారత దేశంలో కలిసిందని చెప్పడం బీజేపీ రాజకీయం పేరుతో ఒక గుజరాతి వ్యక్తిని పొగడటం,సాయుధ పోరాట వీరులను అవమానించడం,మన గ్రామలలో మరణించిన వారిని కించపర్చడం వారి నీచ సంస్కృతి తెలియచేస్తుందని అన్నారు.దీన్ని హిందూ ముస్లిం ఘర్షణగా చిత్రికరిస్తూ ప్రజలను విడగొట్టుతున్నారని నిజాం కు వ్యతిరేకంగా పిలుపునిచ్చిన మక్దుం ముస్లిమని,నిజాం కు వ్యతిరేకంగా భూమిని స్వాధీనం చేసుకుంటే విసనూర్ గుండాల చేత హత్య గావింపబడిన షేక్ బందగీ, షాయబల్లా ఖాన్ లు ముస్లిం లేనని అన్నారు కావున ఇది హిందూ ముస్లిం ఘర్షణ కాదని అన్నారు. వల్లభాయ్ పటేల్ నిజంగా నిజాం ను చంపడానికి వస్తే నిజాం ను ఎందుకు గవర్నర్ గా నియమించి 50 లక్షల రూపాయలు,అతని ఆస్తి ని అలాగే ఇవ్వడం వల్లభాయ్ పటేల్ నిజాం కు సహాయం చేసిన వ్యక్తి కావున వల్లభాయ్ పటేల్ తెలంగాణా కు ద్రోహం చేసిందని అన్నారు.ఆర్ ఎస్ ఎస్ ను వల్లభాయ్ పటేల్ నిషేదిస్తే అదే ఆర్ ఎస్ ఎస్ నేడు వారికీ ఒక స్వతంత్ర పోరాట నాయకుడు లేకపోవడం వల్ల నెహ్రు ను తగ్గించడానికి తమ రాజకీయ ప్రభావం పెంచుకోవడానికే కానీ నిజమైన ప్రేమ లేదని అన్నారు.
కావున రాబోవు రోజుల్లో బీజేపీ చేసే మోసం ను ప్రజలకు చెపుతూ చైతన్యం చెయ్యడానికి సిపిఐ కార్యకర్తలు సిద్ధం కావాలని అన్నారు.ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి స్వామి అధ్యక్షతన సహాయ కార్యదర్శులు హరినాథ్, రాములు,సీనియర్ నాయకులు వెంకటేష్,సహాదేవ్ రెడ్డి,దుర్గయ్య, ప్రజానాట్యమండలి అధ్యక్షులు. బాబు,వెంకటేష్,రాజు,కృష్ణ,సావెల్,ఇమావ్ మల్లేష్,యాగంటి, మారెప్ప,శ్రీనివాస్ చారీ,జంబూ, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## విరాట్ విశ్వకర్మ జయంతి యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

పరిగి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) : విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా పరిగి విశ్వకర్మ సంఘం సభ్యులు పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి మందిరంలో యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ ఎంపీపీ కరణం, అరవింద్ రావు, పరిగి మండల పార్టీ అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, శివనోళ్ల భాస్కర్, అశోక్ రెడ్డి, జాక్ రవికుమార్, ఆకారపు రాజు, వెంకట్రాం రెడ్డి, జాక శ్రీశైలం, రాకేష్ విశ్వకర్మ సంఘం సభ్యుల తోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కలిసిన నియోజకవర్గం ప్రజలు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన



శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద మరియు ఈరోజు పలువురు నియోజకవర్గం పార్టీ నాయకులు, యువకులు, ప్రజలతో కలిసి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ పలు ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.. ఈ కార్యక్రమం నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ మీడియా కమిటీని సన్మానించిన డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి

మేడ్చల్, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి): నూతనంగా నియామకం అయిన మేడ్చల్ మండల ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి



సన్మానించారు. బుధవారం మేడ్చల్ పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో నూతన కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానిధిగా ఉండే జర్నలిస్టుల బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయాలన్నా, ప్రజా సమస్యలు ప్రభుత్వ దృష్టికి రావాలన్నా జర్నలిస్ట్ వల్లే అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ వెంకట్, ఉపాధ్యాక్షులు ఖాజా, మాజీ అధ్యక్షుల మహేష్, సభ్యులు గోపాల్ విశ్వ, ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భారతదేశంలో డేటా సెంటర్ల కోసం ఆధునిక కూలింగ్ పరికరాల పరిచయం

శేరిలింగంపల్లి, 17 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): భారత రక్షణ రంగానికి సేవలందించే, కూలింగ్ పరిష్కారాల్లో ప్రముఖ సంస్థ అయిన శ్రీ రిఫ్రిజరేషన్స్ లిమిటెడ్ (ఎస్ఆర్ఎల్, బీఎస్ఈ ఎస్ఎంఈలో: స్మార్ట్ చిల్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. స్మార్ట్ చిల్లర్స్ డేటా సెంటర్లకు ఆయిల్-రహిత చిల్లర్ల ఏర్పాటులో ప్రపంచంలోనే అగ్రగామి. ఈ భాగస్వామ్యం ద్వారా, మిషన్-క్రిటికల్ డేటా సెంటర్ అప్లికేషన్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన అత్యాధునిక మాగ్నెటిక్ బేరింగ్ చిల్లర్ టెక్నాలజీని ఎస్ఆర్ఎల్ భారత్‌కు తీసుకురానుంది. ఈ ఒప్పందం ఎస్ఆర్ఎల్కి చెందిన అనుబంధ సంస్థ ట్రెజర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా అమలులోకి వచ్చింది. ప్రపంచ స్థాయి కంపెనీ అయిన స్మార్ట్తో భాగస్వామ్యం ఎస్ఆర్ఎల్ యొక్క విస్తరణ వ్యూహానికి అనుగుణంగా ఉంది. ఈ భాగస్వామ్యంపై శ్రీ రిఫ్రిజరేషన్స్ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ ఆర్.జి. షెండే మాట్లాడుతూ "డేటా సెంటర్లు అత్యంత సమర్థత మరియు అప్‌టైమ్‌ను కోరుకుంటాయి. స్మార్డ్తో మా భాగస్వామ్యం ద్వారా, మేము




భారత కస్టమర్లకు అత్యాధునిక మాగ్నెటిక్ బేరింగ్ చిల్లర్ టెక్నాలజీని అందించగలుగుతున్నాం.సముద్ర నౌకలు సబ్‌మెరిన్ల వంటి కీలక రక్షణ విభాగాల్లో మా అనుభవం ఉన్న నేపథ్యంలో, వేగంగా అభివృద్ధి చెందుతున్న డేటా సెంటర్ రంగంలో మేము గొప్ప విలువను అందించగలమనే నమ్మకం ఉంది. ఇది మా అభివృద్ధి ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి." అని అన్నారు.ఈ పోర్ట్‌ఫోలియో విస్తరణ వల్ల ఎస్ఆర్ఎల్ రక్షణ రంగానికే పరిమితమైన వ్యాపారాన్ని దాటి, కొత్త దిశగా ఎదగడానికి అవకాశం లభిస్తోంది.స్మార్ట్ చిల్లర్స్ ప్రపంచవ్యాప్తంగా 10,000కిపైగా ఆయిల్-ఫ్రీ చిల్లర్ ఇన్‌స్టాలేషన్లను కలిగి ఉన్న సంస్థ. ఈ చిల్లర్లు ఆయిల్‌కు బదులుగా మాగ్నెటిక్ బేరింగ్‌లపై ఆధారపడతాయి. ఇవి గణనీయమైన విద్యుత్ పొదుపు, తక్కువ నిర్వహణ ఖర్చులను కలిగి ఉ ంటాయి. దీని వల్ల ఇవి సంప్రదాయ ఆయిల్-లూబ్రికేటెడ్ చిల్లర్లతో పోల్చితే 20%-%50% అధిక శక్తి సామర్థ్యం కలిగి ఉంటాయి. ఇవి డేటా సెంటర్లకు అవసరమైన అత్యల్ప పవర యుటిలైజేషన్ ఎఫిషియెన్సీ (పీయూఈ)ని అందించగలవు.ఎస్ఆర్ఎల్ ఇప్పటికే భారతదేశంలో 40కిపైగా మాగ్నెటిక్ బేరింగ్ చిల్లర్‌లను తయారు చేసి, ఇన్‌స్టాల్ చేసి, ప్రారంభించింది. ఇది వారి సాంకేతిక నైపుణ్యాన్ని చాటుతోంది. డేటా సెంటర్ కూలింగ్ మార్కెట్‌లో ప్రవేశించడం ద్వారా ఎస్ఆర్ఎల్ మరింత కీలక రంగాల్లో సేవలందించడానికి సిద్ధమవుతోంది. ప్రపంచ స్థాయి స్మార్ట్ టెక్నాలజీకి తోడుగా, ఎస్ఆర్ఎల్ ఇప్పటికే ప్రూవన్ ఇంజినీరింగ్, సేవల అనుభవం కలిగిన సంస్థగా, భారతదేశ డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించగలదు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

జగిత్యాల, సెప్టెంబర్ 17,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలో ని ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల జగిత్యాల లో ఎన్సిసి లెఫ్టినెంట్ అధికారిగా జంతుశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ గా బోధన విధులు నిర్వహిస్తున్న పర్లపల్లి రాజుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి



చేతుల మీదుగా 2025 సెప్టెంబర్ 5వ తేదీన మాదాపూర్ శిల్పకళా వేదికలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన సందర్భంగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం రోజున కలవగా ఎమ్మెల్యే అవార్డు గ్రహీతను అభినందించారు .అదేవిధంగా కళాశాలలో వృక్షశాస్త్రం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆడెపు శ్రీనివాస్ శాతవాహన యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్గా,జువాలజీ విభాగంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్గా డాక్టర్ రాజు , కెమిస్ట్రీ విభాగంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్గా డాక్టర్ సాయి మధుకర్ శాతవాహన యూనివర్సిటీలో నియమించబడిన విరందరిని ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అశోక్ ,చెరుకూరి శ్రీనివాస్ ,సిరిసిల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం మరియు విమోచన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించిన భారత్ సురక్ష సమితి నాయకులు

జగిత్యాల,టౌన్, సెప్టెంబర్ 17,(ప్రజా జ్యోతి)
భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్ చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన%శీ% మరియు విమోచన దినోత్సవం వేడుకలు సందర్భంగా ఘనంగా స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు . మాజీ ఆర్ స్ స్ ప్రచరక్ జింక రామాంజనేయులు మాట్లాడుతూ మోడీజీ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా



సంతోషంగా ఉండాలని మీ అద్భుతమైన నాయకత్వంతో దేశప్రజలను ముందుకు తీసుకెళ్లాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు కోరారు. విమోచన దినోత్సవం వేడుకలు సందర్భంగా అప్పటి కేంద్ర హోం మంత్రివర్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం సర్కార్ మెడలు వంచిన రోజు%ఎ%అన్నారు. రజాకార్ రక్కసి మూకలను అణిచివేసిన రోజు నిరంకుశ,బానిసత్వ, రాచరిక , రాక్షస పాలన సంకేళ్ల నుండి తెలంగాణా విముక్తి పొంది భారతమాత ఒడిలో చేరిన రోజు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి అసువులు బాసిన అమరులను స్మరించుకుందాం అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏ సీ స్ రాజు, జింక రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, నరేందుల శ్రీనివాస్, వేముల పోచమల్లు, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, చిట్ల గంగాధర్, దొందపటి జనార్ధన్ రెడ్డి, ఎడమల వెంకట్ రెడ్డి, బండి సత్యనారాయన, రాజేందర్, %=ంం% వీరన్న, గొల్లపల్లి సత్యనారాయణ గౌడ్, బొందుకురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీబిగిఫ్ట్ పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

### చికోడు ప్రభుత్వ పదో తరగతి విద్యార్థులు

ప్రజా జ్యోతి 17 సెప్టెంబర్ ముస్తాబాద్ మండల్
కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ బడిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా 20000 సైకిళ్లు పంపిణీ చేస్తున్నారు అందులో భాగంగా ముస్తాబాద్ మండలం చికోడు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 16సైకిల్ లను మంగళవారం నాడు పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి బిజెపి ముస్తాబాద్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి బాద నరేష్ ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గున్నాల రమేష్ గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు గున్నాల వెంకటస్వామి గౌడ్ , మెతుకు మల్లయ్య కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి ముస్తాబాద్ మండల అధ్యక్షుడు సౌల క్రాంతి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారం సంతోష్ రెడ్డి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చిగురు వెంకన్న పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు...



## తెలంగాణలో ప్రజాపాలన కాదు రాచరిక పాలన నడుస్తుంది

### జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 17,ప్రజాజ్యోతి
జాతీయ సమైక్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశానుసారం బుధవారం రోజు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాచరిక పోకడల నుండి ప్రజాస్వామ్య పాలన వైపు కదిలి సువిశాలమైన భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు అని,ఆపరేషన్ పోలో పేరిట పోలీస్ యాక్షన్ చేపట్టి సర్దార్ వల్లభాయ్ పటేల్ ధైర్యసహసాలతో భారత సైన్యం సైన్యం చేతిలో నిజాం నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ 1948 సెప్టెంబర్ 17న లొంగిపోవడంతో తెలంగాణకు స్వతంత్రం వచ్చిందని అన్నారు. రాచరికపు నీడను అడ్డుపెట్టుకొని భూస్వాములు, పెత్తందారులు చేసిన అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలంతా పోరాటం చేశారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా 1942 లో సాయుధ రైతాంగ పోరాటం మొదలైంది.తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి రైతాంగ సాయుధ పోరాటం ఒక ఉదాహరణ.కేసీఆర్



నాయకత్వంలో తెలంగాణ అద్ద ఉద్యమాల గడ్డగా నిలిచింది కెసిఆర్ పాలనలో ప్రజలకు సుపరిపాలన అందిస్తే ఇప్పుడున్న రేవంత్ రెడ్డి పాలన ప్రజా వ్యతిరేకత పాలను అందిస్తున్నారు. త్వరలోనే కాంగ్రెస్ పాలనకు ప్రజలు చరమగీతం పాడుతారు అని అన్నారు.తెలంగాణ లో ప్రజా పాలన కాదు రాజరిక పాలన నడుస్తుంది అని అన్నారు.నిజం నిరంకుశత్వానికి చరమగీతం పాడి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ స్వతంత్రాలను సాధించిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆనంద్ రావు తుమ్మ గంగాధర్ బర్కం మల్లేష్,తెలు రాజు పట్టణ ఉపాధ్యక్షుడు వొళ్ళం మల్లేశం మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ నాయకులు వెంకటేశ్వర్ రావు,సాగి సత్యం రావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన-

### రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్ సాహెబ్

### అర్హు లందరికీ అభయహస్తం గ్యారెంటీ పథకాల అమలు

### పెద్దపల్లి జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి

### ఎస్సారెస్పీ ఆయకట్టు స్థిరీకరణ కోసం పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డిపిఆర్ తయారీకి కృషి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) , సెప్టెంబర్ -17:
పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్ సాహెబ్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. బుధవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి ,జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికి ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభయహస్తం గ్యారెంటీ పథకాలను ఒక్కోకటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.

పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డు లను అర్హులైన పేద కుటుంబాల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు. కాకతీయ కాలువ క్రింద ఉన్న 2 లక్షల 30 వేల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల కొత్త ఆయకట్టు సాగు నీరు అందించేందుకు శ్రీ లక్ష్మి నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను 3 నుంచి 5 టిఎంసీల సామర్థ్యంతో నిర్మాణానికి డిపిఆర్ తయారు కోసం కోటి 10 లక్షల రూపాయల మంజూరు చేసామని








అన్నారు. 13 వేల 396 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే రామగుండం ఎత్తిపోతల పథకం పెండింగ్ పండ్లు యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేసే నీటి పారుదల శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని తెలిపారు.గోదావరిఖని జనరల్ ఆసుపత్రి 160 కోట్లతో నిర్మాణం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లు ఖర్చు చేస్తూ సిసి రోడ్లు, సిసి డ్రైయిన్లు, బీ.టి రోడ్లు, స్మశాన వాటికలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పురపాలక భవనం, డంప్ యార్డ్ వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని , 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నందు 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్, 26 కోట్లతో, 51 కోట్లతో పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథని లో 50 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ. అన్నయ్య గౌడ్, అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ, డి.వేణు, డి.సి.పి. కరుణాకర్, ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణా విమోచన దినోత్సవ వేడుకలు.

సుల్తానాబాద్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి
తెలంగాణా విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సుల్తానాబాద్ మండల కేంద్రలోని పూసాల చౌరస్తాలో మండల బీజేపీ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, నిజాం రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు అర్పించిన అమరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది,
ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారత దేశానికి 1947 ఆగస్టు15 న స్వాతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణా ప్రాంతం మాత్రం రజాకార్ల మరియు నిజాం రాజుల కబంధహస్తాల్లో చిక్కుకుని ప్రజల మాన ప్రాణాలకు రక్షణ లేకుండా తెలంగాణ ప్రాంత ప్రజలను చిత్రహింసలకు గురిచేశారని, ఉక్కుమనిషి సర్దార్ వల్లబాబాయ్ పటేల్ గారు ఆపరేషన్ పోలో పేరుతో నిజాం రాజు మెడలు వంచి తెలంగాణ ప్రాంతాన్ని



1948 సెప్టెంబర్17 న భారత దేశంలో విలీన చేయడం జరిగిందన్నారు, అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణాను పాలించిన పాలకులు విమోచన దినాన్ని అధికారికంగా జరపలేదని, భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గత మూడు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సౌదరి మహేందర్ యాదవ్, సీనియర్ నాయకులు కొమ్ము తిరుపతి యాదవ్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కామని రాజేంద్రప్రసాద్, ఎల్లెంకి రాజు,చాతరాజు రమేష్, యెగోళపు సదయ్య, యెగోళపు శ్రీనివాస్, కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్, కందునూరి కుమార్, గుడ్ల వెంకటేష్,ఉషన అన్వేష్ యాదవ్, భూసరపు సంపత్, ఎర్రం సంతోష్ రెడ్డి,చిట్టవేని సదయ్య, వడ్లకొండ శశి వర్ధన్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మల్కా భాగ్యలక్ష్మి,ప్రశాంత్, హరీష్ తదితరులు పాల్గొన్నారు...

## శుభ్రత లోపించిన కొత్త బస్ స్టాండ్

జగిత్యాల టౌన్, సెప్టెంబర్17, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని క్రొత్త బస్టాండ్ లో చెత్త డబ్బా ఉన్న కానీ చెత్తని డబ్బాలో వేయకుండా డబ్బా ముందు వేసిన



కానీ పట్టించుకోని బస్ స్టాండ్ అధికారులు చుట్టూ ప్రక్కల ప్రజలు , పండ్ల దుకాణదారులు వారి వారి చెత్తను బస్ స్టాండ్ ఆవరణలో వేసి వెళ్లుతున్నారు. దీనికి తోడు పందులు స్వైరవిహారం చేస్తున్నాయి పరిశుభ్రత లోపించి దూరంగంధం వేదజల్లుతున్న కానీ పట్టించుకోని అదికారులు అని ప్రయాణికులు వాపోతున్నారు.

## పోలీస్ స్టేషన్లో జెండావిష్కరణ



చొప్పదండి, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):
చొప్పదండి పోలీస్ స్టేషన్లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ను పురష్కరించుకోని జాతియ జెండాను బుధవారం చొప్పదండి సిఐ ప్రదీప్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ సమ్మయ్య, హెడ్ కానిస్టేబుళ్ళు వేణు, ముస్తఫా అలీ, బలరాం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పులు తీరలేక ఉరి వేసుకొని ఆత్మహత్య

ప్రజా జ్యోతి 17 సెప్టెంబర్ ముస్తాబాద్ మండల్
భూక్య శంకర్ నాయక్ %ం%/ వెంకట్ నాయక్ 55 సేవాలాల్ తండకు చెందినవారు గతంలో తన ఇల్లు కట్టినప్పుడు అయినా అప్పులు ఐదు లక్షలు కాగా అప్పటినుండి అప్పుల గురించి బాధపడుతూ మానసిక పరిస్థితి సరిగా ఉండటం లేక 15 సెప్టెంబర్ రోజున రాత్రి శంకర్ నాయక్ తన పొలం వద్దకు మోటారు పెట్టడానికి వెళ్లి అక్కడనే చెట్టుకు ఉరి వేసుకుని చనిపోయాడు అని



మృతుడి కుమారుడు తెలిపారు అప్పుల వల్ల బాధపడుతూ మానసిక పరిస్థితి సరిగా లేక ఉరి వేసుకొని చనిపోయాడని మృతుని కొడుకు భూక్య గంగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని ముస్తాబాద్ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు

## రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమం

చొప్పదండి, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకుని చొప్పదండి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం జాతీయ జెండాను ఎమ్మెల్యే



మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని పరుగులు పెట్టించడంతో పండగ వాతావరణం నెలకొందన్నారు. మండలంలోని ఆర్నకొండ గ్రామం నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు 50 కోట్ల రూపాయలతో డబల్ రోడ్డు మంజూరు చేయబడిందని ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రోడ్లు భవనాల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలిపారు. తదుపరి చేతి రాతలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొందిన చొప్పదండి బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని చెట్టుపెల్లి సింధును ప్రత్యేకంగా అభినందించి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బెటాలియన్ లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

సత్తుపల్లి సెప్టెంబర్17(ప్రజా జ్యోతి)
మండల పరిధిలోని గంగారం 15వ ప్రత్యేక పోలీసు పటాలము, నందు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమమును బుధవారం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా



పటాలపు కమాండెంట్ పెదబాబు పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాతీయ జెండాకి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ముఖ్య అతిధి అయిన కమాండెంట్ మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17 నాడు నిజం పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్తనం భారతదేశంలో విలీనం అయిన రోజని, అందుకు గాను భారత కేంద్ర ప్రభుత్వ సైనిక చర్య మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి వల్ల ఏర్పడినదని వివరించారు. వారి త్యాగాలను గుర్తించి మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము సెప్టెంబర్-17 నాడు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు.
ఈ కార్యక్రమానికి అదనపు దళాధిపతి శ్రీ ఏ. అంజయ్య, సహాయ దళాధిపతి రంగారెడ్డి ఆర్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు,పటాలపు ఇతర అధికారులు మరియు సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయాలన్నిటిని అభివృద్ధి చేయాలి.

### తేజావత్ రాముల నాయక్.

కారేపల్లి, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి:
తెలంగాణ రాష్ట్రంలో గల పూర్వపు దేవాలయాల అన్నిటిని అభివృద్ధి చేయాలని తేజావత్ రాములు నాయక్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామంలో బుధవారం జగదాంబ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మాలోత్ రమేష్ నాయక్



ఆధ్వర్యంలో జగదాంబ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు తేజవత్ రాములు నాయక్ మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడే హిందువులకు తెలంగాణ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ పూర్వ దేవాలయాలని అన్నిటిని అభివృద్ధి చేయాలని, హిందువుల మనోభావాలను కాపాడాలని, తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జగదాంబ సేన జిల్లా నాయకులు బాలాజీ సాదు, సంపత్ సాదు, శంకర్ సాదు,దేశియా సాదు, రాంపల సాద్, గురు సాదు, శారద శివశక్తి, సరస్వతి శివశక్తి, మహిళలు, సాధువులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బోయిన వేణు..

నేలకొండపల్లి సెప్టెంబర్.17.( ప్రజా జ్యోతి )
నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు గ్రామ సెక్రటరీ ఆధ్వర్యంలో ఘనంగా




నిర్వహించారు.జాతీయ జెండాను ఆవిష్కరణ కార్యక్రమంలో ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ ఉపాధ్యక్షులు బోయిన వేణు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో లక్క రాముడు తీగ శ్రీను కోసూరు రాజబాబు లింగన్న బోయిన సురేష్ ఎన్నబోయిన కమలాకర్ జిడుగు రామకృష్ణ తీగ వెంకటేశ్వర్లు జిడుగు కొండలు బోయిన కిట్టయ్య బోయిన బ్రహ్మం నక్క ఏబు నక్క గురవయ్య తదితరులు పాల్గొన్నారు

## క్రీడలలో రాహుల్ విద్యార్థుల ప్రతిభ

చర్ల, సెప్టెంబర్ 17:(ప్రజా జ్యోతి ):
చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయ విద్యార్థులు బుధవారం భద్రాచలంలో జరిగిన జోనల్ స్థాయి పాఠశాలల క్రీడల పోటీలలో గెలిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైయ్యారు .ఎంపికైన రాహుల్ విజ్ఞాన్ విద్యాలయ విద్యార్థులు జె ,జస్వంత్ ఏడవ తరగతి , కె రామ్ చరణ్ ఎనిమిదవ తరగతి (కబడ్డీ), ఎస్ ఆర్య వర్ధన్ బాబు ఎనిమిదవ తరగతి , ఆర్ . వరుణ్ తొమ్మిదవ తరగతి (వాలీబాల్). ఈ విద్యార్థులను రాహుల్ విజ్ఞాన్ స్కూల్ వ్యవస్థాపకులు డాక్టర్ డి ఎన్ కుమార్ , ప్రతిభ ,ఈ. డి. శాస్త్రి , ప్రిన్సిపాల్ , పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.




## జనసురక్షా కార్యక్రమం విజయవంతం

పెనుబల్లి, సెప్టెంబర్ 17, ( ప్రజా జ్యోతి )
మండల పరిధిలోని ముత్తగూడెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జనసురక్షా కార్యక్రమం విజయవంతంగా బుధవారం నిర్వహించారు. రైతులు, స్వయం సహాయక సంఘం (%వాం+%) సభ్యులు, వృద్ధులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్‌బీఐ ఖమ్మం రీజనల్ మేనేజర్ రాజశేఖర్, సత్తుపల్లి రూరల్ సీఐ ఎం.ఎల్.ఎం లింగయ్య , ఎల్‌డీఎం రవి ప్రసాద్ , వి.ఎమ్. బంజర ఎస్ఐ వెంకటేష్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్.ఎం. మొహన్‌రావు, ఎస్‌బీఐ వి.ఎమ్. బంజర బ్రాంచ్ మేనేజర్ ఆర్. వెంకటేష్ , ఎఫ్ వసంత్ , డిప్యూటీ మేనేజర్ డి. సురేష్ , గ్రామ నాయకులు జి. మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కస్టమర్ సర్వీస్ పాయింట్లు (%జ్యూా%లు) సహకారంతో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో అక్కడికే వచ్చి %=వ-ఖ్జ% ప్రక్రియను సులభంగా పూర్తి చేసుకున్నారు. బ్యాంకుకు వెళ్లకుండా, స్థానికంగా సేవలు అందడం అందరినీ సంతృప్తిపరిచింది. ఈ కార్యక్రమంలో అధికారులు %=వ-ఖ్జ% యొక్క ప్రాముఖ్యత, సామాజిక భద్రత పథకాలు, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (%ణదీ%), బ్యాంకు ఖాతాలు మరియు బీమా పాలసీల కోసం నామినేషన్ సౌకర్యం గురించి వివరించారు. అలాగే, సైబర్ మోసాలు



ఎలా జరుగుతాయో, వాటిని ఎలా నివారించాలో పోలీస్ శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో ముఖ్యమైన భాగంగా ఎస్‌బీఐ ఖమ్మం రీజనల్ మేనేజర్ రాజశేఖర్ బీమా క్లెయిమ్‌లను లబ్ధిదారులకు అందజేశారు. రూ 20 లక్షల పిఏఐ క్లెయిమ్‌ను బి. హిమావతికి అందజేశారు. అలాగే రూ 2 లక్షల %ూవీజీజీద్% బీమా క్లెయిమ్ చెక్కును సుజాతకు అందజేశారు.
ముత్తగూడెం ప్రజలు ఈ కార్యక్రమం తమ గ్రామంలో జరగడం ఎంతో సంతోషంగా ఉందని, బ్యాంకుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా %=వ-ఖ్జ% ప్రక్రియను సులభంగా పూర్తి చేయడంలో సహాయపడిందని కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమం ద్వారా ఆర్థిక భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు, లబ్ధిదారులకు నేరుగా సహాయం అందించడం జరిగింది.

## పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### అర్హు లందరికీ అభయహస్తం గ్యారెంటీ పథకాలు అమలు

### అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాలయాల నిర్మాణం

### తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ సీఎం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జాతి
స్థానిక పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో బుధవారం ఉదయం నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రజలను ఉ ద్దేశించి తన సందేశాన్ని తెలియజేసారు.రైతాంగం, కూలీలు భూమి కొరకు, భుక్తి కొరకు భూ పోరాటాలు చేసి,నిజాంప్రభుత్వ సాయుధ రజాకార్లను ఎదురించారని, నిజాం సంస్థానాన్ని సమాఖ్య భారతదేశం ప్రజా పాలనలో భాగంగా చేయుటకు ఎన్నో పోరాటాలు జరిగాయనీ, ఖమ్మం జిల్లాకు కూడా ఇట్టి పోరాటాలలో ప్రముఖమైన పాత్ర ఉందని తెలిపారు. ఆనాడు స్వామి రామానంద తీర్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సర్దార్ జమలాపురం కేశవ రావు మహనీయులు, కొమరం భీమ్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ లాంటి అనేక మంది పోరాటంలో భాగస్వామ్యం అయ్యారని,రజాకార్లకు వ్యతిరేకంగా వీరొచితంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి ఈ ప్రాంతాన్ని ప్రజాస్వామ్య పాలనలో భాగస్వామ్యం చేశారని,ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు.మాహాకవి దాశరథి ఖమ్మం జిల్లా నుంచి ప్రయాణం సాగించారని, ఆనాడు సంఘాల ఏర్పాటులో, గ్రంథాలయ ఉ ద్యమాలలో,రజాకార్లకు వ్యతిరేకంగా,వీరొచితంగా జరిగిన పోరాటంలో ఖమ్మంకు ప్రముఖ పాత్ర ఉ ందని, బొమ్మ కంటి సత్యనారాయణ రావు, రామ్ చందర్ రావు, శీలం సిద్ధారెడ్డి, నల్లమల్ల గిరిప్రసాద్, మహ్మద్ రజబ్ అలీ, వెంగళరావు లాంటి అనేక ప్రముఖులు మన జిల్లా నుంచి ప్రముఖ పాత్ర పోషించారని, ఖమ్మం ప్రాంతం నుండి ఇమ్రోజ్ ఉర్దూ పత్రికా ఎడిటర్ అయిన షోయబ్ ఉల్లా ఖాన్ నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా కలమెత్తి రజాకార్ల చేతిలో మరణించారని అన్నారు.ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించడం జరిగిందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయి నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభయహస్తం గ్యారెంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయలకె గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.తెలంగాణ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ను ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. 2030 నాటికి లక్షా 98 వేల కోట్ల పెట్టుబడి తో 20 వేల మెగా వాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసి లక్షా





14 వేల మంది నిరుద్యోగ యువతకు ఉ పాధి అవకాశాలు కల్పించా లని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఇందిరా మహిళ శక్తి పథకం క్రింద మహిళా సంఘాల ద్వారా రెండు మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని, ఇందిరా సౌర గిరి జల వికాసం క్రింద మన జిల్లాలో మొదటి విడత క్రింద 550 లబ్ధిదారులను ఎంపిక చేసి సోలార్ పంపు సెట్ల ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఎస్సీ, ఎస్టి, బీసి,మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా 128 రెసిడెన్షియల్ పాఠశాలలో 20 వేల 502 మంది విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనం వసతి కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో 5 అసెంబ్లీ నియోజకవర్గాలలో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో, ఇంగ్లీష్ మీడియం బోధనతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు.రేషన్ కార్డులను అర్హులైన పేద కుటుంబాల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లను జారీ చేశామని అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని, మధిర, సత్తుపల్లి పట్టణాలలో 34 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ 100 పడకల ఆసుపత్రి, కల్లూరులో 10 కోట్ల 50 లక్షలతో 50 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్, పెనుబల్లి నందు 7 కోట్ల 50 లక్షలతో 30 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. పాలేరు, సత్తుపల్లి పట్టణాల్లో 25 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ చేపట్టిన నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, వైరా పట్టణంలో 37 కోట్ల 50 లక్షలు ఖర్చు చేస్తూ చేపట్టిన 100 పడకల ఆసుపత్రి భవనం, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు 23 కోట్ల 50 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఖమ్మం జిల్లాలో ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 180 కోట్లతో మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణ పనులు,130 కోట్లతో వైద్యకళాశాల భవన నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయనీ, 139 కోట్లతో 10 రెండు వరుసల రహదారిని 4 వరుసల రహదారులుగా విస్తరించడం జరిగిందనీ, సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలో లక్షా 38 వేల 790 ఎకరాలలో కొత్త ఆయకట్టుకు సాగునీటి వసతి కల్పన చేస్తున్నామని, దీని ద్వారా నాగార్జున సాగర్ ఎడమ కాలువ, వైరా, లంక సాగర్ ప్రాజెక్టులు, చిన్న నీటి వనరుల సాగునీటి సప్లిమెంట్ చేసేందుకు పాలేరు లింక్ కాలువ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.పర్యావరణ సమతుల్యత పాటించడానికి, భూతాపాన్ని తగ్గించడానికి ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి 2025-26 సంవత్సరంలో జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద 35 లక్షల 32 వేల మొక్కలు నాటడం లక్ష్యంగా చర్యలు చేపట్టి, ఇప్పటి వరకు 29 లక్షల 68 వేల ఒక వంద మొక్కలు నాటడం జరిగిందనీ తెలిపారు.అంతకుముందు దేశ భక్తి గేయాలపై న్యూ విజన్ కాన్సెప్ట్ స్కూల్,టేకులపల్లికి చెందిన టీజీఎస్.డబ్ల్యూఆర్ ఎస్ గురుకుల బాలికల విద్యార్థినిలు చేసిన ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.అనంతరం గిరిజన సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమం, గురుకుల శాఖలు, మహాత్మా జ్యోతి బా పూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ, చేనేత జౌళి శాఖ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, జిల్లా పౌర సరఫరాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య,వ్యవసాయ,విద్యుత్,తదితర శాఖలు అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్ లను డిప్యూటీ సి.ఎం. సందర్శించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్‌ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా,ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు....

### విశ్వకర్మ చిత్రపటానికి ప్రత్యేక పూజలు...

టేకులపల్లి,సెప్టెంబర్17,ప్రజాజ్యోతి :
ముక్కోటి దేవతలకు ఆదిగురువు,సకల సృష్టికి ఆది పురుషుడు, ప్రపంచపు తొలి వాస్తు శిల్పి సృష్టికర్తగా పేరొందిన భగవాన్ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ భగవాన్ జయంతిని విశ్వబ్రాహ్మణులు భక్తిశ్రద్ధలతో నిర్వహించి,విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాలవేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సృష్టికి ముందే గురువు విరాట్ విశ్వకర్మ జన్మించారని, సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను ఆయన సృష్టించారని, కమ్మరి, వడ్ల, స్వర్ణకార, శిల్ప, కంచరి వంటి వివిధ వృత్తులను సృష్టించి సమాజానికి అవసరమైన వస్తువులను తయారు చేసుకునేందుకు ఆయన చేసిన సేవల పట్ల విశ్వకర్మ జయంతిని నిర్వహించనున్నట్లు విశ్వబ్రాహ్మణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి విశ్వబ్రాహ్మణులు తౌడోజు బిక్షమయ్య,ధర్మపురి శ్రీనివాసచారి,పర్వతపు ఉపేంద్రచారి,బొడ్డుపల్లి బ్రహ్మచారి,కట్టుకోజ్వాల సురేష్ ,ఉరిమెళ్ళయాదచారి, వజ్రాల పరిపూర్ణ చారి, చంద్రగిరి రాధాకృష్ణ పాల్గొన్నారు.



## సెప్టెంబరు 17 తెలంగాణకు విద్రోహమే - సిపిఐ ఎంఎల్

టేకులపల్లి,సెప్టెంబర్17,ప్రజాజ్యోతి:
సెప్టెంబరు 17 తెలంగాణకు విద్రోహ దినమే అని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ అన్నారు.బుధవారం టేకులపల్లి సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబరు17ను తెలంగాణకు విద్రోహదినంగా పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు నిరసన



వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1948 సెప్టెంబరు17నా తెలంగాణ ప్రజలకు విద్రోహం అని వారు అన్నారు. అనేక సంవత్సరాలుగా తెలంగాణ ప్రజలు,రైతులు కుల మతాలకు అతీతంగా భూమి,భుక్తి,వెట్టిచాకిరీకి భూస్వాములు,రజాకర్లు,నిజాం పోలీసుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు అనేక పోరాటాలు చేశారన్నారు. పది లక్షల ఎకరాల భూమిని కుల మతాలకు అతీతంగా రైతులకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదే అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4వేల మంది అమరత్వం పొందారని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి పెట్టారని మూడు వేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యం ఏర్పడినదని నైజాం నవాబు కాసిం రజ్వి సైన్యం కి వ్యతిరేకంగా పేద ప్రజలు తిరుగుబాటు చేసి తెలంగాణ సాయుధ పోరాట విముక్తి అవుతున్న సమయాన భారత నెహ్రు సైన్యంతో కాసిం,రజ్వి సైన్యం ఒప్పందం చేసుకొనీ తెలంగాణ సాయుధ పోరాటాన్ని అన్నివేసిందని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు హార్జ్య భూక్య నర్సింగ్,ఏరియా అమర్ సింగ్ జబ్బర్,లాల్ చంద్ర,చారి,రామకోటి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

టేకులపల్లి,సెప్టెంబర్17,ప్రజాజ్యోతి:
తెలంగాణ గర్వించ దగిన దినోత్సవమని తెలంగాణ బీజేపీ మండల అధ్యక్షులు శంభునాయక్, బిజెపి టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ హత్తిరం నాయక్ అన్నారు. టేకులపల్లి క్రాస్ రోడ్ సెంటర్లో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు శంభు నాయక్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగాబీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి. హాథీరామ్ నాయక్ మాట్లాడుతూ భారతదేశానికి 15-08-1947 న స్వతంత్రం వస్తె తెలంగాణ ప్రాంతానికి 17-09-1948 న నైజాం నవాబులనుండి విముక్తి పొందిన ఆనాటి కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఫలితంగా 500 సంస్థానాలు ఉన్న రాజ్యాలను భారత సైన్యంతో పోరాటం చేసి



రాజ్యాలనుండి భారత దేశంలో విలీనం చేసిన రోజు అని గుర్తు చేసుకున్నారు. గత తెలంగాణ పాలకులు ఏ రోజు అధికారికంగా జరపలేదని తెలిపారు.ప్రస్తుతం ప్రజాపాలన పేరుతో అక్కడక్కడ ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండా ఎగురవేస్తున్నారని వారు అన్నారు.దేశంలోని బీజేపీ కేంద్ర ప్రభుత్వం ద్వారా తెలంగాణలో కేంద్ర డిఫెన్స్ మినిస్టర్ రాజనాథ్ సింగ్ హైదరాబాద్ లో అధికారికంగా విమోచన దినోత్సవం జరుపుకున్నారు వారు అన్నారు.బుధవారం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్భంగా సులానగర్ వైద్య శాలలో రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా నాయకులు బోడా పుణ్య నాయక్, ద్రవ సింగ్ , చిక్కా వెంకటేశ్వర్లు ,గిరిజన మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ ,సేవా పక్షం జిల్లా నాయకురాలు గంగా ,మండల కన్వీనర్ రవి రాథోడ్, మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ,సురేష్ నాయక్, నెల్లూరి సత్యం, వెంకటేశ్వర్లు, రాజు ,నవీన్ , అప్పారావు, రాందాస్,వినోద్, జబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

## 22న లలితా పరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి):
భద్రాచలం శాంతినగర్‌లోని శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి, చంద్రమౌళీశ్వర స్వామి ఆలయం లో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు వైభవంగానిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఓ ప్రకటనలో బుధవారం తెలిపింది. ప్రతి రోజూ అమ్మవారికి విశేష అలంకారాలు, పూజలు, వేదపారాయణాలు, హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.
సెప్టెంబర్ 22న ఉదయం 8 గంటలకు విశేష శివపూజ, పుణ్యాహవాచనం, ధ్వజారోహణం, కళశస్థాపనతో ఉత్సవాలు ప్రారంభ మవుతాయి. ప్రతిరోజు అమ్మవారు భక్తులకు విభిన్న రూపాలలో దర్శనమిస్తారు. సెప్టెంబర్ 22న బాలత్రిపురసుందరి, 23న గాయత్రి, 24న అన్నపూర్ణ, 25న రాజరాజేశ్వరి, 26న మహేశ్వరి, 27న కామాక్షి, 28న సుబ్రహ్మణ్య, 29న దుర్గాదేవి, అక్టోబర్ 1న లలితా మహాత్రిపురసుందరి దేవి అలంకారంతో భక్తులను కటాక్షిస్తారు. అక్టోబర్ 2న విజయదశమి సందర్భంగా మహోరచన వైభవంగా జరగనుంది. ఉత్సవాల్లో భాగంగా నిత్యపూజా కార్యక్రమాలను నిర్వాహకులు సిద్ధం చేశారు. రూ.3000/- చెల్లించిన దాతలకు 10 రోజులపాటు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు, ఒక్క రోజు పూజ కోసం రూ.1116/-లు చెల్లించవచ్చని తెలిపారు. సహస్రనామార్చన, పుష్పార్చన, నవహోమ పూజల్లో కూడా భక్తులు పాల్గొనే అవకాశం కల్పించారు. అక్టోబర్ 3న శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం, సాయంత్రం 4 గంటలకు గ్రామోత్సవం (ఉరేగింపు) ఘనంగా నిర్వహించనున్నారు. అంతకుముందు సెప్టెంబర్ 21 నుంచి 29 వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు బతకమ్మ ఉత్సవాలు ప్రత్యేకంగా జరుగుతాయి. భక్తులంతా పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి దివ్య కృపకు పాత్రులైందుకు ఈ శరణ్‌నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని శ్రీ లలితా పరమేశ్వరి సేవా సమితి, లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల నిర్వాహకులు కోరుతున్నారు.

# నగరంలో మరోమారు భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి..

భారీ వర్షం కురిసింది. వరద నీరు రోడ్లపైకి చేరడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడ్డారు. మరోవైపు గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవడంతో వాహనాలు బారులుతీరాయి. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడడంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో మరో మూడు, నాలుగు రోజులపాటు- వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే పలు జిల్లాల్లో బుధ, గురువారాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. అదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ , జగిత్యాల, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. అలాగే మిగిలిన జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్ గిరి, రంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉ ందని వాతావరణ శాఖ తెలిపింది. నగరంలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, గచ్చిబౌలి, మాదాపూర్, మియాపూర్, కూకట్‌పల్లి,



శేరిలింగంపల్లి, కొండాపూర్ వంటి ఐటీ కారిడార్ ప్రాంతాల్లో పాటు సరూర్ నగర్, కార్వాన్, చాంద్రాయణగుట్ట, సైదాబాద్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రోడ్లపై పెద్ద ఎత్తున నీరు నిలిచిపోవడంతో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. అనేక చోట్ల వాహనాలు నీటిలో చిక్కుకుపోయాయి. దీంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వాతావరణ శాఖ లెక్కల ప్రకారం, నగరంలో అత్యధికంగా మియాపూర్‌లో 9.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత లింగంపల్లిలో 8.2 సెం.మీ., హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)లో 8.1 సెం.మీ., గచ్చిబౌలిలో 6.6 సెం.మీ., చందానగర్‌లో 6.4 సెం.మీ. వర్షపాతం కురిసినట్లు అధికారులు తెలిపారు. పశ్చిమ మధ్య బంగాళాఖాతం నుంచి తెలంగాణ మీదుగా ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతోనే ఈ భారీ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ అధికారులు వివరించారు. మరోవైపు, జీహెచ్‌ఎంసీ యంత్రాంగం అప్రమత్తమైంది. అత్యవసర సహాయక బృందాలు రంగంలోకి దిగి, రోడ్లపై నిలిచిన నీటిని తొలగించే పనులను చేపట్టాయి. ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని, మ్యాన్‌హోల్స్ వద్ద జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

## నేపాల్ తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యువత కూల్చేస్తారు

**యువతను ప్రభుత్వం ఉద్యోగాల పేరుతో మోసం చేసిందని సొంత ప్రభుత్వంపై కోమటిరెడ్డి రాజగోపాల్ విమర్శలు**

హైదరాబాద్,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ను మరోసారి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి టార్గెట్ చేశారు. యువతను ఉద్యోగాల పేరుతో మోసం చేసిందన్నారాయన. తెలంగాణ లిబరేషన్ డే సందర్భంగా హైదరాబాద్‌లోని గన్ పార్క్ అమరవీరుల స్తూపానికి నిరుద్యోగ యువతతో కలిసి నివాళులు అర్పించిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 2 లక్షల ఉద్యోగాల హామీని నిలబెట్టుకోలేదని, యువతను మోసం చేసిందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు సంచలనాత్మకంగా మారాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, గ్రూప్-1, గ్రూప్-2 తదితర పోటీ పరీక్షల ద్వారా యువతకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ, మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి, కేవలం 50 వేల నియామకాలు మాత్రమే చేపట్టారని అన్నారు. "కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2 లక్షల ఉద్యోగాలు వచ్చి మాకు న్యాయం జరుగుతుందని నిరుద్యోగులు భావించారు. కానీ అనుకున్న స్థాయిలో 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదని" అని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు తెలంగాణలో 30 లక్షల మంది ఉద్యోగాల కోసం కొట్లాడుతున్నారని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. నిరుద్యోగ యువతకు "నేను మీతో ఉంటాను, మీ కలలు, ఆశల కోసం మద్దతుగా నిలుస్తాను. మీరు నిరాశ పడకండి" అని హామీ ఇచ్చారు. "నిరుద్యోగులకు ఓ అన్నలాగా అండగా ఉంటాను" అని భరోసా ఇచ్చారు. టీజీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు జరిగాయని.. వర్షం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అవకతవకలు సరి చేయకపోతే యువత తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హెచ్చరిక జారీ చేశారు. "యువత తలుచుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదు. నేపాల్‌లో యువత తిరుగుబాటు చేసి ప్రభుత్వాన్ని కూల్చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. యువతతో పెట్టుకున్న ప్రభుత్వాలేవీ మనుగడ సాధించలేదు. నేపాల్ తరహాలో యువత తిరగబడి మన ప్రభుత్వాన్ని కూల్చేయడం ఖాయం" అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం జాగ్రత్తగా ఉండాలని, ఉద్యోగాల భర్తీలో హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవి ఇవ్వలేదని రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ప్రభుత్వానికి, రేవంత్ కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. ఇప్పుడు నేరుగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమయింది. కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ఈ ఆరోపణలపై ఇప్పటివరకు అధికారిక స్పందన రాలేదు. రాజగోపాల్ రెడ్డిపై తనకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. క్రమశిక్షణా కమిటీ సుమోటోగా తీసుకుంటుందేమోననన్నారు.

## అమరుల ఆశయాలను కొనసాగిస్తున్నాం

**సిద్దిపేటలో జెండా ఎగురవేసిన మంత్రి పొన్నం**

సిద్దిపేట,సెప్టెంబర్17(ప్రజాజ్యోతి): తెలంగాణ ఉద్యమం అనేది నీళ్ళు, నిధులు, నియామకాలు, ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజల ఆకాంక్షలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ లో జాతీయ జెండాను పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. అనంతరం బైరాన్ పల్లి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. 1948 ఆగస్టు 27న వందలాది మంది అనుచరులు బాసిన అమరులకు నివాళు లర్పించారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు, తెలంగాణ అమరవీరులకు జోహార్లు అని అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, సిపి అనురాధ, ఇతర అధికారులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విలీనం సందర్భంగా సిద్దిపేట జిల్లా వీర బైరాన్ పల్లి అమరవీరుల స్మారం, చారిత్రాత్మక బురుజు వద్ద ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, పూజల హరికృష్ణ, ఇతర ముఖ్య నేతలతో కలిసి అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

గద్వాల సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రజా



పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి %౦% ప్రభుత్వ సలహాదారు(క్రీడా వ్యవహారాలు) ఎ.పి.జితేందర్ రెడ్డి పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. స్వాతంత్ర్య సమరయోధులు,తెలంగాణ తల్లి,తెలంగాణ అమర వీరుల చిత్ర పటానికి పూలమాలలు వేశారు.అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి %౦% క్రీడా వ్యవహారాల సలహాదారు ఎ.పి. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించి,ప్రజలకు ఇచ్చిన హామీలను నిజం చేస్తోందని ఆయన పేర్కొన్నారు.ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన రేషన్ కార్డుల పంపిణీని రాష్ట్ర వ్యాప్తంగా 2024 జూలై 14న ప్రారంభించామని తెలిపారు.పదేళ్ల తరువాత మళ్లీ ప్రజల చేతిలోకి రేషన్ కార్డులు చేరడంతో రేషన్ షాపుల వద్ద ఉత్సాహం నెలకొన్నదని అన్నారు. పేదల ఆహార భద్రతకు భరోసాగా నిలిచిన పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ స్ఫూర్తితో ఉగాది పండుగ నుంచే ప్రభుత్వం సన్నబియ్యం ఉచిత పంపిణీని ప్రారంభించిందని వివరించారు.జిల్లాలో ఈ సంవత్సరం 1,81,352 రేషన్ కార్డుదారులకు 4 వేల 58 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కేటాయించామని చెప్పారు.రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి,48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని పేర్కొన్నారు.2024-25 యాసంగి సీజనులో జిల్లాలో ఏర్పాటు చేసిన 75 కొనుగోలు కేంద్రాల ద్వారా 14,987 మంది రైతుల నుండి 95,378 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసి,221కోట్ల 27లక్షల రూపాయలు చెల్లించామని వివరించారు.సన్న రకం వరికి క్వింటాలుకు 500 బోనస్ కింద జిల్లాలో 88,698 మెట్రిక్ టన్నుల వరికి 44 కోట్ల 34 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.గృహజ్యోతి పథకం ద్వారా జిల్లాలో 9,96,562 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందించగా,ప్రభుత్వం 25 కోట్ల 93 లక్షల 41 వేల రూపాయలు సబ్సిడీ ఇచ్చిందని తెలిపారు.మహాలక్ష్మీ పథకం ద్వారా 95,434 కుటుంబాలకు 500కే గ్యాస్ సిలిండర్ అందించి 8 కోట్ల 2 లక్షల 57 వేల రూపాయలు సబ్సిడీ అందజేసినట్లు తెలిపారు.రైతు రుణమాఫీ పథకంతో 58,113 మంది రైతుల పంట రుణాలను 513 కోట్ల 99 లక్షల రూపాయలు మాఫీ చేయడం ద్వారా రాష్ట్రం కొత్త చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు.ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు 12,000 రూపాయలు సాయం అందిస్తూ, 2025-26 వానాకాలం సీజనులో జిల్లాలో 1,69,299 మంది రైతుల ఖాతాల్లో 268 కోట్ల 84 లక్షల రూపాయలు జమ చేశామని తెలిపారు.ఆడబిడ్డలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పించడంతో జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్లు 78 లక్షల 38 వేల మహిళలు ప్రయోజనం పొందారని,దీనివల్ల వారికి 82 కోట్లు 47 లక్షల 89 వేల రూపాయల లబ్ధి చేకూరిందని అన్నారు.వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందజేస్తూ జిల్లాలో 59,505 పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందించామని,దీని కోసం సంవత్సరానికి 42 కోట్ల 80 లక్షల రూపాయలు సబ్సిడీగా చెల్లిస్తున్నామని తెలిపారు.తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి,దీని కోసం 22 వేల 500 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఒక్క ఏడాదిలోనే 4.5 లక్షల ఇళ్లు పూర్తిచేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 6,768 ఇందిరమ్మ ఇళ్లు మంజూరవగా1,446 గృహాలు14 కోట్లు 46 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణ దశలో ఉన్నాయని చెప్పారు.అదనంగా 687 డబుల్ బెడ్ ఇళ్లు 42 కోట్ల వ్యయంతో నిర్మించి లబ్ధిదారులకు పంపిణీ చేశామని వివరించారు.వైద్యరంగాన్ని బలోపేతం చేయడంలో ప్రభుత్వం విస్తృతంగా కృషి చేస్తోందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరోగ్యరంగంపై 16 వేల 521 కోట్ల రూపాయల వ్యయం చేశామని చెప్పారు.జిల్లాలో 34 ఎకరాల



విస్తీర్ణంలో 101కోట్లు 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో మెడికల్ కాలేజీ,నర్సింగ్ కాలేజీ,అకడమిక్ బ్లాక్,క్రిటికల్ కేర్ యూనిట్లు మంజూరు చేయబడ్డాయని వివరించారు.వీటిలో మెడికల్ కాలేజీ మరియు సెంట్రల్ మెడిసిన్ స్టోర్ పూర్తయి వినియోగంలోకి వచ్చాయని,మిగతా పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.సాగునీటి వనరుల పెంపుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని,పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగు నీరు చేరేలా కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో 2 లక్షల 61 వేల 655 ఎకరాలకు సాగు నీరు అందజేస్తున్నామని వివరించారు.భారతదేశ భవిష్యత్తు రూపకల్పనలో తెలంగాణకు కీలక పాత్ర ఉందని,అందుకు"తెలంగాణ రైజింగ్%-%2047" అనే దార్శనిక పత్రాన్ని రూపొందించామని అన్నారు.2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా,2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతూ,ప్రపంచ వేదికపై గర్వంగా నిలబెట్టడం మా ప్రభుత్వ సంకల్పం"అని అన్నారు.ఈ సందర్భంగా బాల భవన్,నాట్య మయూరి నృత్య శిక్షణ కేంద్రం,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.అనంతరం ముఖ్య అతిథి చేతుల మీదుగా విద్యార్థులకు,ఉపాధ్యాయులకు మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ,గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ,నర్సింగ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు,గద్వాల్ మార్కెట్ యార్డు చైర్మన్ నల్ల హనుమంతు,అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడ్డప్ప,ఆర్.డి.ఓ.అలివేలు,ఏ.ఓ.భూపాల్ రెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యనందించాలి

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులే కీలకం

నిర్మల్ జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 17 ,( ప్రజాజ్యోతి ). ప్రస్తుత సమాజంలో ఉపాధ్యాయులు నైతిక





విలువలను పెంపొందించే దిశగా విద్యను అందించాల్సిన అవసరం ఉందని శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు .నిర్మల్ జిల్లా కేంద్రంలోని సిటీ కన్వెన్షన్ హాల్ లో బుధవారం జిల్లా స్థాయిలో ఎంపిక చేయబడిన ఉత్తమ ఉపాధ్యాయులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ఉత్తమ పౌరులను అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉత్తమ ఫలితాలతో కూడిన విద్యతో పాటు సంస్కారవంతమైన జీవనశైలి అలవర్చుకునేలా తరగతి బోధన కొనసాగాలన్నారు. ఉ పాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని , చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న పిఆర్సీ తదితర బకాయిలను అందించడానికి అసెంబ్లీలో



ప్రస్తావిస్తానన్నారు. ఉత్తమ ఉ పాధ్యాయులుగాఎంపికైన వారిని అభినందించారు. ప్రణాళిక ప్రకారం పునఃశ్చరణ తరగతులు నిర్వహిస్తూ ఉత్తమ ఫలితాలను సాధించే దిశగా ఉపాధ్యాయులు శ్రమించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తూ పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మంచి స్థానంలో నిలవడానికి సమిష్టి కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న , సమగ్రమైన అధికారులు నర్సయ్య ,రాజేశ్వర్ ,లింబాద్రి, ప్రవీణ్ ఆయా మండల విద్యాధికారులు ,ఇంటర్మీడియట్ బోర్డు అధికారి , ఉపాధ్యాయ సంఘనేతలు నరేంద్రబాబు, హరిప్రసాద్,అశోక్ , రవిచంద్ర,మహేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1పై టీజీపీఎస్సీ పిటీషన్!

మొదటిపేజీ తరువాయి..

2024 అక్టోబరు 21 నుంచి 27 మధ్య జరిగిన మెయిన్స్ పరీక్షలను రద్దు చేసి, ఆ పరీక్షలను తిరిగి నిర్వహించాలి. ఈ ప్రక్రియను 8 నెలల్లో పూర్తి చేయాలని హైకోర్టు స్పష్టంచేసింది. ఈక్రమంలో సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. కాగా గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష నిర్వహణ, ఫలితాల వెల్లడిలో అక్రమాలు చోటు చేసుకున్నట్లు దాఖలైన పిటిషన్లపై హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేయాలని, చేయవద్దని కోరుతూ దాఖలైన మొత్తం 12 పిటిషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ధర్మాసనం విచారణ జరిపింది. ఇరుపక్షాల వాదప్రతివాదనలు విన్న ధర్మాసనం 222 పేజీల తీర్పును వెలువరించింది. టీజీపీఎస్సీ పక్షపాతంతో వ్యవహరించి ఉద్యోగ నియామక నియమాలను టీజీపీఎస్సీ ఉల్లంఘించినట్లు కోర్టు తేల్చింది. ఈ కారణాల వల్ల గ్రూప్ 1 జనరల్ ర్యాంకింగ్ జాబితాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సంజయ్ సింగ్ వర్సెస్ యూపీపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు మేరకు మాడరేషన్ పద్ధతిని వర్తింపజేయడం ద్వారా గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష సమాధాన పత్రాలను మాన్యువల్‌గా తిరిగి మూల్యాంకనం చేయాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. పునఃమూల్యాంకనం చేయలేని పక్షంలో 8 నెలల్లోపు గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షను తిరిగి నిర్వహించాలని పేర్కొంది.నిజానికి.. నిబంధనల ప్రకారం మూల్యాంకనానికి రెగ్యులర్ సిబ్బందినే వినియోగించాల్సి ఉండగా, రిటైర్డ్ అయిన వాళ్లతో చేయించారని హైకోర్టు నిలదీసింది. నిబంధనల ప్రకారం 2 సార్లు పేపర్లు మూల్యాంకనం చేయాలి. కానీ అలా చేయకుండా మెయిన్స్ పరీక్షలకు కీ, ఆధారాలు చూపలేదని కమిషన్ విద్యార్థులకు సమాధానం చెప్పింది. పైగా రెండు కేంద్రాల్లో పరీక్షలు రాసిన పలువురికి ఒకేరకమైన మార్కులు రావడంపై కూడా కోర్టు తప్పుబట్టింది. మహిళా అభ్యర్థులను 28 కేంద్రాలు కేటాయించగా.. ఒక్క కోఠి ఉమెన్స్ కాలేజీలో 2 సెంటర్లలో మాత్రమే 71 మంది ఎంపికవడం కొసమెరుపు. మిగిలిన 26 పరీక్ష కేంద్రాలో కేవలం 139 మంది మాత్రమే ఎంపికయ్యారు. ఇక ఇంగ్లిష్ మీడియంలో 12,381 మంది పరీక్ష రాయగా వారిలో 506 మంది ఎంపికయ్యారు. తెలుగు మీడియంలో 8,694 మంది రాస్తే.. కేవలం 56 మందే ఎంపికవడం. ఉర్దూలో 10 మందికి ఒకరు ఎంపికవడంపై కూడా ధర్మాసనం సందేహం వ్యక్తం చేసింది. ఈ కారణాల వల్ల గ్రూప్ 1 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ చేపట్టిన ప్రక్రియలో అవకతవకలు జరిగినట్లు కోర్టు తేల్చింది. అయితే కమిషన్ మాత్రం తన చర్యను సమర్థించుకుంటూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేయడం గమనార్హం.

## ఈవీఎంలపై ఇక అభ్యర్థుల ఫోటోలు

మొదటిపేజీ తరువాయి..

ఈవీఎం మెషిన్లను తయారు చేస్తున్నట్లు- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఓటర్ ఫ్రెండ్లీగా ఉండేలా ఈవీఎంలను తయారు చేస్తున్నట్లు- ఈసీ బుధవారం ప్రకటించింది. బ్యాలెట్ పేపర్ మరింత పెద్దగా ఫ్రింట్ చేయడంతో పాటు- అభ్యర్థుల కలర్ ఫోటోను కూడా ముద్రించనున్నట్లు- పేర్కొంది. ఈ మార్పులను బీహార్ ఎన్నికల నుంచి ప్రారంభిస్తున్నట్లు- చెప్పింది. ఎన్నికల నియమావళి, 1961 లోని రూల్ 49a నిబంధనలను మారుస్తూ.. అభ్యర్థుల ఫోటోలను పెద్దసైజులో.. కలర్ లో ఫ్రింట్ చేయనున్నట్లు- ప్రకటించింది. ఇంతకు ముందు లేఅవుట్ బ్లాక్ అండ్ వైట్ లో ఉండేది. ఫోటోలు చిన్నవిగా అస్పష్టంగా ఉండేవి. ఇప్పుడు ఓటర్లకు ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు- పేర్కొంది. అదే విధంగా సీరియల్ నెంబర్ కూడా చాలా స్పష్టంగా ఇవ్వనున్నట్లు- పేర్కొంది. గతంలో ఉన్న నిబంధనల ప్రకారం.. ఈవీఎం బ్యాలెట్ పేపర్లపై కేవలం క్యాండిడేట్స్ డీటెయిల్స్ ఉంటే సరిపోయేవి. అంటే అభ్యర్థి పేరు, పార్టీ గుర్తు , సీరియల్ నెంబర్, చిన్న ఫోటో (బ్లాక్ అండ్ వైట్ లో) ఉండేది. మార్పిన నిబంధనల ప్రకారం.. బ్యాలెట్ కు సంబంధించి డిజైన్, లేఅవుట్ పూర్తిగా ఓటర్ ఫ్రెండ్లీగా తయారు చేస్తున్నట్లు- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. పోలింగ్ బూత్ లలో ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఇప్పటికే గత ఆరు నెలల్లో ఎన్నికలకు సంబంధించి 28 మార్పులు తీసుకొచ్చినట్లు- చెప్పిన ఈసీ.. ఎన్నికల సరళిని సులభతరం చేసేందుకు నిబంధనలు మార్చుతున్నట్లు- పేర్కొంది. అభ్యర్థుల పేర్లతో పాటు- నోటా కూడా ఒకే ఫాంట్ లో.. లార్జ్ సైజ్ లో ఫ్రింట్ అవుతుందని తెలిపింది.

## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

మొదటిపేజీ తరువాయి..

పార్టీని పెట్టారు. తన పార్టీకి తెలంగాణ రాజ్యాధికార పార్టీగానామకరణం చేశారు. ఈ మేరకు బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో కొత్త రాజకీయ పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించారు. తీన్మార్ మల్లన్న పార్టీ జెండాను రెండు రంగులతో ప్రత్యేకంగా రూపొందించారు. కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్సీ అయిన తీన్మార్ మల్లన్న ఆ తర్వాత పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు- పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. బీసీ కులగణన సర్వేపై అనుచిత వ్యాఖ్యలు, పార్టీ విధానాలు ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడినట్లు- కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్ అయ్యింది. దీంతో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ- ఈ ఏడాది ఫిబ్రవరి 5న ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. అయితే మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాకపోవడంతో మే 1న కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయన్ని సస్పెండ్ చేశారు. ఈ మేరకు బీసీ భావజాలాన్ని ప్రజల్లోకి మల్లన్న బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా తెలంగాణ రాజ్యాధికార పార్టీని ప్రకటించారు. అయితే ఈ పార్టీ తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి పాత్ర పోషిస్తుందో వేచి చూడాల్సిందే.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967

## కష్టపడి నిజాయితీతో పనిచేయడమే సార్థకమైన జీవితం

### -ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు
### -పాల్గొన్న మంత్రి ప్రభాకర్

సిద్ధిపేట, సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి) :
కష్టపడి నిజాయితీతో పనిచేయడమే సార్థకమైన జీవితమని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లో విశ్వకర్మ జయంతి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్, సీపీ డా. అనురాధ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొని విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి పూలమాలలు



సమర్పించి నివాళులు అర్పించారు .
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విశ్వకర్మ మహర్షి శిల్పకళ, నిర్మాణశాస్త్రం, యాంత్రిక విజ్ఞానానికి ఆదిపితామహుడని అన్నారు. ద్వారకానగరం, ఇంద్రప్రస్థం, లంకానగరం, పుష్పకవిమానం వంటి అద్భుతాలు ఆయన ప్రతిభకు నిదర్శనమని గుర్తు చేశారు. శిల్పులు, ఇంజనీర్లు, కార్మికులు, కూలీలు తమ పనిముట్లు, యంత్రాలను పూజించటం సమాజ అభివృద్ధికి శ్రమకు ఇచ్చే గౌరవమని వివరించారు. పనిలో చిన్నది, పెద్దది అనే తేడా ఉ oడదన్నారు.
విశ్వకర్మ జయంతి సందర్భంగా అందరం శ్రమకు గౌరవం ఇవ్వాలని, నైపుణ్యాన్నిపెంపొందించుకోవాలని, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సంకల్పించుకోవాలని కోరారు.
విశ్వకర్మ మహర్షి చరిత్రను భవిష్యత్ తరాలకి అందించడం మనందరి బాధ్యత అని మంత్రి అన్నారు.

## స్వేచ్ఛా భావాలకు చిహ్నాము విమోచనం

సిద్ధిపేట రూరల్ , సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి) :
తెలంగాణ ప్రజాస్వామ్యానికి, స్వేచ్ఛా భావాలకు చిహ్నమని ప్రజల త్యాగాలు, పోరాటాలు, ధైర్యసాహసాలను గుర్తు చేసే సందర్భమని బిజెపి రూరల్ మండల అధ్యక్షుడు అన్నసరం సురేష్ గౌడ్



అన్నారు. బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు స్టేజ్ వద్ద తెలంగాణ విమోచన దినోత్సవంను రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ నిరంకుశ విశృంఖలత్వానికి విమోచనమని ,ఈ రోజు ప్రజల త్యాగాలు, పోరాటాలు, ధైర్యసాహసాలను గుర్తు చేసే సందర్భమని అన్నారు. కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, అమరులకు నివాళులు అర్పించారు. తెలంగాణ స్వాతంత్ర పోరాటంలో బలిదానమైన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ జై తెలంగాణ నినాదాలు మార్మోగాయి.
ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజు, పాపన్నగారి సురేష్ గౌడ్, తాడెపు శ్రీనివాస్, పి. స్వామి, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర పర్యటనతో మరింత అనుభవం

సిద్ధిపేట , సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి) :
తరగతి గదిలో పాఠంతో పాటు క్షేత్రస్థాయిలో చరిత్రను అనుభవించడం విద్యార్థులకు మరిచిపోలేని అనుభవం అవుతుందని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ప్రిన్సిపాల్ డా. జి. సునీత అన్నారు. చరిత్ర విభాగం ఆధ్వర్యంలో విద్యా విహార యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్‌లోని





నందికొండ మ్యూజియం, బుద్ధవనాలను విద్యార్థులు సందర్శించారు. ప్రపంచంలో రెండవ ఐలాండ్ మ్యూజియంగా పేరుపొందిన నందికొండలో క్రీస్తు శకం మూడవ శతాబ్దంలో ఇక్ష్వాకుల పరిపాలనలో బౌద్ధ మతం స్వర్ణయుగాన్ని పొందిన చారిత్రక అంశాలను విద్యార్థులు ప్రత్యక్షంగా అధ్యయనం చేశారు.
వీర పురుష దత్తుడు బౌద్ధమతాన్ని దక్షిణ భారతదేశానికి విస్తరించిన విషయాన్ని అధ్యాపకులు వివరించారు. విద్యార్థులు బౌద్ధ అవశేషాలు, శాసనాలను ప్రత్యక్షంగా పరిశీలించి చారిత్రక అవగాహన పొందారు.
చరిత్ర విభాగాధిపతి డా. ఎం. శ్రద్ధానందం మాట్లాడుతూ, ఇలాంటి యాత్రలు విద్యార్థులలో చారిత్రక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పై మంది చరిత్ర విద్యార్థులు, విభాగాధిపతి ,పర్యటన సమన్వయకర్త డా. ఎం. శ్రద్ధానందం, అధ్యాపకులు డా. జి. లీలావతి, డా. ఎం. కొండల్ రెడ్డి, ఆర్. నాగేశ్వరరావు, బి. భిక్షపతి పాల్గొన్నారు

## నైజాం పాలన నుండి తెలంగాణ రాష్ట్రానికి విముక్తి

### - సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి
### - కాంగ్రెస్ పార్టీ అధికారికంగా నిర్వహించక పోవడం బాధాకరం
### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్

దుబ్బాక ప్రతినిధి , సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)

నైజాం పాలన నుండి విముక్తి పొంది నేడు తెలంగాణ ప్రజలు సస్య శ్యామలంగా ఉన్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ అన్నారు. బుధవారం రోజున సెప్టెంబర్ 17 తెలంగాణ విమోత్సవ దినాన్ని పురస్కరించుకొని దుబ్బాక పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజలు ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన పలు పథకాల గురించి వివరించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ భవిష్యత్తులో కూడా పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. సెప్టెంబర్ 17వ తేదీకి తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. 1948 సెప్టెంబర్ 17న నైజాం పాలన నుంచి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని తెలిపారు. ఈ విలీనం కోసం తెలంగాణ ప్రజలు నిజాం నిరంకుశ పాలనకు





వ్యతిరేకంగా పోరాటాలు చేశారని, ఆ పోరాటంలో అనేక మంది ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం , నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం గా ప్రకటించకపోవడం చాలా బాధాకరమన్నారు. నైజాం పాలన నుండి విముక్తి పొంది నేడు భారతదేశ ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, బిజెపి నాయకులు గట్టు ప్రసాద్ , మల్లు గారి రమణారెడ్డి, ఆకుల నరేష్, గవ్వల రమేష్ ,బోయ రాజశేఖర్, మెరుపుల సాయి గౌడ్, కారంకంటి రాజు , మహిళా నాయకురాలు నవ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు మరువలేనివి

**-ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి**
**-అమరవీరులకు నివాళులు**
**-ఘనంగా ప్రజా పాలన దినోత్సవం**

సిద్ధిపేట, సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి):

తెలంగాణ సాధన కోసం సకల జనులు పోరాడారని వారి త్యాగాలను మరవకూడదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట కలెక్టరేట్ ఆవరణలో ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై, పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.
తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు, బైరాన్‌పల్లి వీరులకు మంత్రి శ్రద్ధాంజలి ఘటించారు.
సెప్టెంబర్ పదిహేడును తెలంగాణ విమోచన దినోత్సవంగా కాకుండా ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తుచేశారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం ,ఇప్పటివరకు రెండు వందల కోట్లకు పైగా ప్రయాణాలు జరిగాయని తెలిపారు.
ఆరోగ్యశ్రీ సాయం ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంపు జరిగిందని తెలిపారు.
రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నట్లు తెలిపారు.
పది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వారికి రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.
మహిళా సంఘాల ద్వారా సున్నా వడ్డీ రుణాలు,కోటి మహిళలను కోటీశ్వరులను చేయడం లక్ష్యమన్నారు.
రైతు భరోసా కింద తొమ్మిది వేల కోట్లు, రైతు రుణమాఫీ కింద ఇరవై మూడు వేల కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు
సన్న వడ్లకు క్వింటాల్‌కు ఐదు వందల రూపాయల బోనస్,
నియోజకవర్గానికి ముప్పయి ఐదు వందల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు ఇచ్చినా ఇప్పుడు ప్రభుత్వం ఇవ్వగలిగేది సంపూర్ణ విద్య అన్నారు.
వంద శాతం అక్షరాస్యత లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు .
గొప్ప పదవుల్లో ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి వచ్చాం అని మంత్రి





గుర్తు చేశారు.
గతంలో పేదలకు భూములు, నిధులు ... చేయడం జరిగిందన్నారు.
రెవెన్యూ ప్రక్షాళనలో భాగంగా భూ భారతి ప్రారంభం చేసినట్లు,
భూగ్రామ పరిపాలన అధికారుల నియామకం చేసినట్లు తెలిపారు.
తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా పాడుకోవడం ఒక గొప్ప పరిణామమన్నారు.
అమరవీరుల స్థూపాన్ని త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.
చాకలి ఐలమ్మ వంటి తొలి తరం, మలి తరం ఉద్యమకారుల జ్ఞాపకమని గుర్తు చేశారు.
గతంలో పేదలకు భూములు, నిధులు
ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఒక మొక్క నాటాలి అన్న సీఎం పిలుపులో భాగంగా, సిద్దిపేట జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని మంత్రి అభినందించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ డా. అనురాధ, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.


## క్షేత్ర పర్యటనతో మరింత అనుభవం

సిద్ధిపేట , సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి) :
తరగతి గదిలో పాఠంతో పాటు క్షేత్రస్థాయిలో చరిత్రను అనుభవించడం విద్యార్థులకు మరిచిపోలేని అనుభవం అవుతుందని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ప్రిన్సిపాల్ డా. జి. సునీత అన్నారు. చరిత్ర విభాగం ఆధ్వర్యంలో విద్యా విహార యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్‌లోని నందికొండ మ్యూజియం, బుద్ధవనాలను విద్యార్థులు సందర్శించారు. ప్రపంచంలో రెండవ ఐలాండ్ మ్యూజియంగా పేరుపొందిన నందికొండలో క్రీస్తు శకం మూడవ శతాబ్దంలో ఇక్ష్వాకుల పరిపాలనలో బౌద్ధ మతం స్వర్ణయుగాన్ని పొందిన చారిత్రక అంశాలను విద్యార్థులు ప్రత్యక్షంగా అధ్యయనం చేశారు.
వీర పురుష దత్తుడు బౌద్ధమతాన్ని దక్షిణ భారతదేశానికి విస్తరించిన విషయాన్ని అధ్యాపకులు వివరించారు. విద్యార్థులు బౌద్ధ అవశేషాలు, శాసనాలను ప్రత్యక్షంగా పరిశీలించి చారిత్రక అవగాహన పొందారు.
చరిత్ర విభాగాధిపతి డా. ఎం. శ్రద్ధానందం మాట్లాడుతూ, ఇలాంటి యాత్రలు విద్యార్థులలో చారిత్రక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పై మంది చరిత్ర విద్యార్థులు, విభాగాధిపతి ,పర్యటన సమన్వయకర్త డా. ఎం. శ్రద్ధానందం, అధ్యాపకులు డా. జి. లీలావతి, డా. ఎం. కొండల్ రెడ్డి, ఆర్. నాగేశ్వరరావు, బి. భిక్షపతి పాల్గొన్నారు



## దేశానికి విశ్వగరు నరేంద్ర మోడీ

సిద్ధిపేట రూరల్, సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి):
దేశాన్ని విశ్వగురు దిశగా తీసుకెళ్తున్న మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ
సిద్దిపేట రూరల్ మండలంలో భారత ప్రధాని నరేంద్రమోదీ డెబ్బై ఐదవ జన్మదినాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర,



జిల్లా పార్టీ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు అన్నసరం సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో పుల్లూరు బండ స్వయంభూ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పుల్లూరు గ్రామంలోని ప్రాథమిక ఆసుపత్రి లో సేవలందిస్తున్న వైద్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ముతినేని రాజు, పాపన్నగారి సురేష్ గౌడ్, తాడెపు శ్రీనివాస్, పి. స్వామి, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ సేవలు వెంటనే పునరుద్ధరించాలి

### -మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్ధిపేట , సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి) :
ప్రైవేట్ హాస్పిటల్‌లు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేతపై వెనక్కి తగ్గాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రైవేట్ హాస్పిటల్ యాజన్యాలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం రోజున సిద్దిపేట కలెక్టరేట్ లో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్‌లు ఆరోగ్యశ్రీ



సేవలు నిలిపివేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మానవీయ కోణంలో వెంటనే ఆరోగ్యశ్రీ పునరుద్ధరించాలని కోరారు . ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పదమూడు వేల డెబ్బై ఐదు వైద్య చికిత్సల చార్జీలను సగటున ఇరవై రెండు శాతం పెంచినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం కొత్తగా నూట అరవై మూడు రకాల ఖరీదైన వైద్య సేవలను ఆరోగ్యశ్రీలో చేర్చిందన్నారు. ఇప్పటికే రెండు రోజుల్లోనే వంద కోట్లు విడుదల చేసి హాస్పిటల్ ఖాతాల్లో జమ చేశారన్నారు. పెండింగ్ బకాయిలు విడతల వారీగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని హాస్పిటల్ యాజమాన్యాలు అర్థం చేసుకోవాలన్నారు.

## నిజాయితీగా పనిచేయాలి

**-సిద్దిపేట కమిషనరేట్‌లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు**
**-అడిషనల్ డీసీపీ అడ్మిన్ సిహెచ్. కుశాల్కర్**


సిద్ధిపేట , సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి) :
ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందించాలని, పోలీసులు మరింత సమన్వయంతో, నిజాయితీగా పనిచేసి కమిషనరేట్‌కు మంచి పేరు తీసుకురావాలని అడిషనల్ డీసీపీ అడ్మిన్ సిహెచ్. కుశాల్కర్



ఆకాంక్షించారు. బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్ సిహెచ్. కుశాల్కర్ మాట్లాడుతూ తెలంగాణకు అనాదికాలం నుండి వైభవమైన చరిత్ర, అఖండ వారసత్వం ఉన్నదన్నారు. దేశంలోనే పేరుపొందిన శాతవాహన చక్రవర్తుల పాలనకు తొలి మూలాలు తెలంగాణలోనే ఉన్నాయని గుర్తుచేశారు. తెలుగు తత్వానికి, తెలంగాణ అస్తిత్వానికి ఆకృతి ఇచ్చిన కాకతీయుల నిర్మాణాత్మక ప్రజారంజక పాలన ప్రత్యేకతలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, మొగిలి, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ అంజయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రాజేష్, కార్తీక్, ఎస్బి ఏఎస్ఐ పద్మారావు, సీసీ నితిన్ రెడ్డి, కార్యాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్బుబిళ్ళ మీద మోదీ చిత్రం వేసిన రామకోటి రామరాజు

రాయపోల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి
భారత ప్రధాని 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సబ్బుబిళ్ళ మీద మోదీ చిత్రాన్ని చిత్రించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన భారతీయ హిందూ ధర్మాన్ని నలుదిశల విశ్వవ్యాప్తం చేసిన మహానుభావుడన్నాడు. భారతదేశ గౌరవాన్ని అన్ని దేశాల్లో విస్తరింపజేసిన ఒకే ఒక ప్రధాని మోదీ గారే అన్నారు. ఇన్ని రోజులు ప్రధానిగా ఉండి ఒక్కరోజు కూడా సెలవు తీసికొని ప్రధాని మన నరేంద్రమోదీనే అన్నారు. ప్రతిరోజు ప్రతి గంట ప్రజల కోసం పనిచేసి కారణజన్ముడు గా నిలిచారన్నారు.





## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ%శీ

% సిద్దిపేట అర్బన్ సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)
సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని బిజెపి సిద్దిపేట జిల్లా కార్యాలయంలో అధ్యక్షుడు బైరి శంకర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఆపరేషన్ పోలో' పేరిట పోలీస్ యాక్షన్ చేపట్టిన సర్దార్ వల్లభబాయ్ పటేల్ ధీరత్వంతో భారత సైన్యం చేతిలో ఓడిన నిజాం 1948 సెప్టెంబర్ 17న లొంగిపోవడంతో తెలంగాణకు స్వాతంత్రం వచ్చిందన్నారు.విమోచన దినోత్సవం పైన %దీ=ా%,కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నాయ ని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో వంగ రామచంద్ర రెడ్డి,బాసంగారి వెంకట్,కాసని గొట్టు సంతోష్,తుంగ కనకయ్య, శివకుమార్,కెమ్మసారం సంతోష్ భోగి శ్రీనివాస్,సత్యనారాయణ,ఉమా రెడ్డి,పద్మ, జ్యోతి,లక్ష్మి,వినోద తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన అధికారులు**

దుబ్బాక ప్రతినిధి ,సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం దుబ్బాక మున్సిపల్, మండల పరిషత్, మండల విద్యాధికారి కార్యాలయంలో ప్రజా పాలన




దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ ఎంపీడీవో భాస్కర శర్మ, మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఎంపీఓ నరేందర్ రెడ్డి, వార్డు అధికారులు, మున్సిపల్ , మండల పరిషత్ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపే ముందు హెల్మెట్ ధరించాలి.

**సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.**

దౌల్తాబాద్ సెప్టెంబర్ 17:
ప్రజా జ్యోతి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు దౌల్తాబాద్ మండల పరిధిలోని ముత్యంపేట గ్రామంలో సాంస్కృత సారధి ఆటపాటలతో ప్రదర్శన ఇచ్చారు. జిల్లా కలెక్టర్ హేమావతి ఆదేశాల మేరకు సంస్కృత క కళాబృందం చే, ప్రజలకు



అవగాహన కల్పిస్తున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్ నియంత్రణ, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా, గ్రామాలలో ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాహనదారులు బైకు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని పేర్కొన్నారు. గ్రామాలలో ప్లాస్టిక్ నివారించేందుకు ప్రజలు కు సాంస్కృత ప్రదర్శన లాతో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస రామారావు, బిట్ల ఎల్లయ్య, కమ్మరి నర్సయ్య , తుమ్మల ఎల్లయ్య, సందుర్ల శేఖర్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా "ప్రజాపాలన దినోత్సవం"

బెజ్జంకి సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరిగింది. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ చంద్రశేఖర్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ కె.ప్రవీణ్, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ బి.సౌజన్య, అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, వివిధ పార్టీల కార్యాలయాల వద్ద, గ్రామ పంచాయితీల వద్ద, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించడం జరిగింది. ఈ



వేడుకల్లో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి

**- ప్రజారోగ్యాన్ని మెరుగు పరుచుకోవడమే లక్ష్యం**
**- స్వచ్ఛ దుబ్బాక లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి**
**- దుబ్బాక మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్**

దుబ్బాక సెప్టెంబర్ 17,( ప్రజా జ్యోతి)

ప్లాస్టిక్ రహిత పరిశుభ్రతతో కూడిన స్వచ్ఛ దుబ్బాక సాధనే లక్ష్యంగా మున్సిపాలిటీని తీర్చిదిద్దుతామని, దానిలో భాగంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని దుబ్బాక మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ తెలిపారు. స్వచ్ఛోత్సవ్ లో భాగంగా నేటి నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు నిర్వహించనున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి పురవీధుల గుండా స్వచ్ఛతా హి సేవా ర్యాలీ నిర్వహించి, తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద




మానవహారం, ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచుకోవడం, స్వచ్ఛత సంస్కృతిని పెంపొందించుకోవడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. దానిలో భాగంగా బహిరంగ ప్రదేశాల పరిశుభ్రత, పారిశుద్ధ్య సిబ్బందికి ఆరోగ్య శిబిరాల నిర్వహణతోపాటు ఈ నెల 25వ తేదీన ఒకరోజు, ఒక గంట, కలిసి స్వచ్ఛత (ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్) అనే స్వచ్ఛత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి, వార్డు అధికారులు, మెప్మా, పుర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధికి శ్రమకు ఇచ్చే గౌరవం విశ్వకర్మ జయంతి


**- పనిముట్లు యంత్రాలను పూజించడం విశ్వకర్మకు గౌరవం**

**- శిల్పకళ నిర్మాణ శాస్త్రం యాంత్రిక విజ్ఞానానికి ఆది పితామహుడు విశ్వకర్మ**

దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి)

ప్రపంచమే లేనప్పుడు సృష్టి శూన్యంగా ఉన్నప్పుడు విశ్వకర్మ తనంతట తానై ఉద్భవించి సమస్త మానవాళికి దారి చూపిన మహానుభావుడని , ప్రముఖ పురోహితుడు రాజు పంతులు అన్నారు .విశ్వకర్మ జయంతి సందర్భంగా దుబ్బాకలోనీ విశ్వకర్మ సంఘం లో భగవాన్ గాయత్రి విశ్వకర్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టి పుట్టకముందు విశ్వకర్మ తనంతట తానే సృష్టిలోకి వచ్చి మానవాళికి కావలసిన పనిముట్లను తయారుచేసి మానవుడు పని చేసుకుని జీవించడానికి దారి చూపించాడు అన్నారు. తద్వారా ఆ పనిముట్లతో మానవాళి భూమిపై పనులు చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న నిర్వహించే విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ఈ ఏడు కూడా దుబ్బాకల ఘనంగా నిర్వహించుకొని ప్రత్యేక పూజలు చేశామన్నారు .విశ్వకర్మ జయంతి లాంటి మహోత్సవమైన పండగ రోజున ప్రభుత్వం అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలని వారు కోరారు. విశ్వకర్మ మహర్షి శిల్పకళ, నిర్మాణశాస్త్రం, యాంత్రిక విజ్ఞానానికి ఆదిపితామహుడని అన్నారు.ద్వారకానగరం, ఇంద్రప్రస్థం, లంకానగరం, పుష్పకవిమానం వంటి అద్భుతాలు ఆయన ప్రతిభకు నిదర్శనమని గుర్తు చేశారు.శిల్పులు, ఇంజనీర్లు, కార్మికులు, కూలీలు తమ పనిముట్లు, యంత్రాలను పూజించటం సమాజ అభివృద్ధికి శ్రమకు ఇచ్చే గౌరవమని వివరించారు.పనిలో చిన్నది, పెద్దది అనే





తేడా ఉండదన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా అందరం శ్రమకు గౌరవం ఇవ్వాలని, నైపుణ్యాన్నిపెంపొందించుకోవాలని, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సంకల్పించుకోవాలని కోరారు. విశ్వకర్మ మహర్షి చరిత్రను భవిష్యత్ తరాలకి అందించడం మనందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సుంకు ప్రవీణ్ కరుణాకర్,వెంకట రాజాం పుల్లరి రాజు , నరసింహ చారి , బెజ్జంకి సప్తగిరి ,వంశీకృష్ణ, బెజ్జంకి రాజు ,నాగభూషణం, లతో పాటు విశ్వకర్మ సంఘం సభ్యులు సభ్యురాలు పాల్గొన్నారు

## నా తెలంగాణ కోటి రతనాల వీణ: రామకోటి రామరాజు

**అవాలతో తెలంగాణ విమోచన దినోత్సవ చిత్రం**

**తెలంగాణ సాధనలో అమరులైన వీరులకు ఈ చిత్రం అంకితం**

రాయపోల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి

భారతదేశంలో విలీనమై నేటికి 78వ వసంతంలోకి అడుగిడుతున్న శుభ సంధర్భంగా అవాలను ఉపయోగించి అత్య అద్భుతంగా తెలంగాణ చిత్రాన్ని చిత్రించి బుధవారం నాడు ఆవిష్కరించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నా తెలంగాణ కోటి రాతనాల వీణ అని తెలంగాణ చిత్రం పటం అందులో పావురం స్వేచ్ఛకు చిహ్నం అని. పోరాట పటిమ తెలంగాణ సమాజానికి ఉందన్నారు. స్వాతంత్ర భారతదేశంలో అందరం స్వేచ్ఛా వాయువులు పీల్చుతున్నామని ఐక్యతను మరియు పోరాట తత్వాన్ని చూచించే పిడికిలి గల చెయ్యి అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయని అన్నారు. భిన్నత్వంలో







ఏకత్వం భారతీయతను ప్రపంచానికి చాటి చెప్పిన మన భారతదేశం అని కొనియాడారు. నిజాన్ని నిరంకుశాన్ని ప్రశ్నించి రజాకార్లను ఎదురించి తమ ప్రాణాలను అర్పించి తెలంగాణ స్వాతంత్ర సాధనలో అమరులైన వీరులకు జోహార్లు తెలుపుతూ ఈ చిత్రం అంకితం ఇస్తున్ననన్నారు.

## బీజేపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం-ప్రధాని మోడీ జన్మ దినోత్సవం

బెజ్జంకి సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):
భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కొలిపాక రాజు



ఆధ్వర్యంలో, బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినంను పురస్కరించుకొని, మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి, రక్తదాన శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డితో పాటు బిజెపి మండల అధ్యక్షులు కొలిపాక రాజు, వివిధ గ్రామాలకు చెందిన సుమారు 30 మంది బీజేపి నాయకులు రక్తదానం చేశారు. అనంతరం బస్టాండ్ చౌరస్తాలోని అంబేద్కర్ కూడలి వద్ద ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా నినాదాల ద్వారా శుభాకాంక్షలు తెలిపి, కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, జిల్లా కౌన్సిల్ సభ్యులు బుర్ర మల్లేశం గౌడ్, కొత్తపేట రామచంద్రం, దొమ్మాటి రాములు, సంఘ రవి, శీలం వెంకటేష్, బండిపెల్లి సునీత, వద్దూరి శ్రీనివాస్, గంప లవణ్, సాన వేణు, దారం సతీష్ రెడ్డి, లెంకల కిషన్ రెడ్డి, జంగిడి కమలాకర్ రెడ్డి, రావుల బాల్ రెడ్డి, బొప్పెన అజాయ్, లింగాల లావణ్య, బీర మహేందర్ రెడ్డి, బుర్ర కిషన్, బండిపెల్లి శ్రీనివాస్, బుర్ర క్రాంతి గౌడ్, నేతి మహేష్, కొర్వి అమర్, అడుకని వీరేషం, రాజిరెడ్డి, శ్రీను, కొడిముంజ రాజు, గుంటి సాయిచందు, బొడిగే ప్రేమ్ కుమార్, బొనగం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

**- బాలాజీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు**
**- నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ**
**- మోడీ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన తాజా మాజీ కౌన్సిలర్ మల్లారెడ్డి**

దుబ్బాక సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)
నరేంద్ర మోడీ సుపరి పాలనలో దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని వారు 100 సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ఉండాలని తాజా మాజీ కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి ఆకాంక్షించారు. దుబ్బాకలో



నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా ఆయన పేరున స్థానిక బాలాజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి మాట్లాడుతూ... భారతదేశంలో ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో కొత్త సంస్కరణలు తెచ్చి ప్రపంచంలోనే భారతదేశానికి గొప్ప గుర్తింపు తెచ్చారన్నారు వారి సుపరిపాలనలో దేశంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు వారు జీవితాంతం ఆయురారోగ్యాలతో ఉండి భారతదేశ ప్రజలకు పెద్దదిక్కుగా నిలవాలని వారు కోరారు కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు గట్టు ప్రసాద్ , ఆకుల నరేష్ , రమణారెడ్డి , నవ్య రెడ్డి , లక్ష్మీనారాయణ , కవితలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామపాలన మరింత సులభం

సిద్దిపేట రూరల్ , సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి) :
తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో రెవెన్యూ తదితర పనుల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన జి.పి.ఓ. వ్యవస్థతో గ్రామపాలన మరింత సులభమవుతుందని డిసిసి ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్ అన్నారు. బుధవారం నారాయణరావుపేట మండలం జక్కాపూర్ గ్రామానికి నూతనంగా నియమితులైన ఆవునూరి హేమ కి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ప్రైమరీ పాటశాలలో మండల ఉత్తమ ఉపాధ్యాయులగా అవార్డు అందుకున్న ఎండీ అన్వార్, శ్రీనివాస్, ఉమాదేవి ఉపాధ్యాయులకు మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు దాసరి ఉమదేవి గారు చిరు సత్కారాన్ని అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రాథమిక



పాఠశాలల కంటే జక్కాపూర్ పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులు చదవడం గర్వకారణమని అన్నారు. విద్యార్థులకు ఉత్తమ ఉపాధ్యాయులు మంచి విద్య అందించడం సంతోషకరం అన్నారు. రాబోయే రోజుల్లో జక్కాపూర్ పాఠశాల ఆదర్శవంతంగా మారుతుందని నమ్మకం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరసింహ చారీ, డిసిసి ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాట్ల రాజు, ఉపాధ్యక్షుడు పల్లె ప్రశాంత్, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు దాసరి ఉమ, సీనియర్ నాయకులు పల్లె పర్శరాములు, ఏసీ సెల్ అధ్యక్షుడు చుంచు కనకయ్య, గ్రామ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నిరుగొండ స్రవంతి, ఉపాధ్యక్షురాలు బొడ్డు శంకరవ్వ, యూత్ కాంగ్రెస్ నాయకులు గుండెల్లి వేణు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**- విద్యార్థులకు పెన్నులు పెన్సిల్స్ అందజేత**

దుబ్బాక సెప్టెంబర్ 17,( ప్రజా జ్యోతి)
దేశ ప్రజలు మెచ్చిన గొప్ప నాయకుడు భారత ప్రధాని నరేంద్ర మోడీ అని బిజెపి సీనియర్ నాయకులు మద్ది సంతోష్ కుమార్ అన్నారు.



బుధవారం రోజున దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని దుంపలపల్లి వార్డులో ప్రైమరీ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు పెన్సిల్స్ బిస్కెట్ ప్యాకెట్లు, నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 జన్మదిన సందర్భంగా విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్స్ అందజేయడం జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాక్షించారు. జిడిపిలో 11వ స్థానం నుండి మూడో స్థానానికి వెళ్లిందంటే అది కేవలం నరేంద్ర మోడీ వల్లే సాధ్యమైంది అన్నారు. నేడు దేశ ప్రజలు మొత్తం నరేంద్ర మోడీ వైపు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట